కవర్‌పేట వద్ద ఈ బస్సులో ప్రయాణించడానికి ఎక్కిన తమిళనాడు ఆర్టీసీ డ్రైవర్ జానకిరామ్ (40) తీవ్రంగా గాయపడి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందాడు. ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సహకారంతో మృతదే హాలను వెలికితీసి సకాలంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించారు. తీవ్రంగా గాయపడిన కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది.

# కెఆర్ఎంబి ఆర్ఎంసి భేటీ, తెలంగాణ గైర్హాజరు

## నివేదికపై సంతకం చేశాం: ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్5:** కృష్ణానదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ సమావేశం సోమవారంనాడు జలసౌధలో ముగిసింది. కన్వీనర్ ఆర్కె పిళ్లై నేతృత్వంలో కమిటీ భేటీ నిర్వహించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. కానీ తెలంగాణ నుంచి ఎవరూ హాజరు కాలేదు. భేటీకి గైర్హాజరీ విషయమై ఆర్ఎంసీకి తెలంగాణ లేఖ రాసింది. శ్రీశైలం,సాగర్ రూల్‌కర్వ్స్,జల విద్యుత్ ఉత్పత్తి అంశాలపై చర్చించారు. నివేదికపై ఏపీ సభ్యుల సంతకాలను ఆర్ఎంసీ తీసుకుంది. ఆర్ఎంసీ... కెఆర్ఎంబీకి నివేదిక సమర్పించనుంది. కాగా. నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎంసీ భేటీలో నివేదికపై సంతకం చేశామని, తెలంగాణ సభ్యులు హాజరైతే కొన్ని కొలిక్కి వచ్చేవని పేర్కొన్నారు. శ్రీశైలం,నాగార్జునసాగర్ నిర్వహణపై విధానాలు కొలిక్కి వచ్చేవని పేర్కొన్నారు. శ్రీశైలం జలవి ద్యుత్ ఉత్పత్తిలోనూ ఇరు రాష్ట్రాల మధ్య స్పష్టత వచ్చేదని తెలి పారు. శాశ్వత ఆర్ఎంసీ కూడా ఏర్పాటు అయ్యే దని తెలిపారు. ప్రస్తుతం ఆర్ఎంసీ కొనసాగు తోందా లేదా అనే దానిపై ప్రస్తుతం స్పష్టత లేదన్నారు.

**MUNICIPAL CORPORATION - TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the work | No of Works | ECV Amount in Rupees in Lakhs |
|---|---|---|---|
| IFB No.230 to 238/GEN/22-23/To, Date : -12-2022 | Repairs to Municipal Corporation Office at Maternity Hospital | 9 Works | 74.48 |
| TOTAL | | 9 Works | 74.48 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market. Place : https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Tirupati

# రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దు

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



సభలో ప్రసంగిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబరు 5, ప్రభాతవార్త :** రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను విజ్ఞప్తిచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలోగల రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె)లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేడు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు. కాగా కార్యక్రమంలో యార్డుచైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, గ్రామ సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివేణి, గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు కోలపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ ఏడి సౌజన్య, ఆర్‌బికె చైర్మన్ రవి తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే నేత జగన్మోహనరెడ్డి**

ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకోవటంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి సాటి మరొకరు లేరని, పాదయాత్రంలో ఇచ్చిన హామీలేకాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చగలిగిన సత్తా కలిగిన సిఎంగా జగన్మోహనరెడ్డి కీర్తిగడిస్తున్నారని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని 1వ వార్డు కాకాని నగర్‌లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సాదక బాధలు తెలుసుకుంటూ వీలైన వాటిని అప్పటికప్పుడే అధికారుల ద్వారా పరిష్కరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు తోపాటు కౌన్సిలర్ కొలగాని రాము తదతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**జగనన్నకాలనీలో విద్యుత్ ఏర్పాటుకు శంకు స్థాపన**

జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల ఎల్‌పి-2 లేఅవుట్ జగనన్న కాలనీలో 912ప్లాట్లకు విద్యుత్అందించేందుకు విద్యుత్ నిర్మాణ పనులకు సోమవారం ఉదయ భాను శంకుస్థాపనచేశారు. ప్రతి గృహానికి విద్యుత్తు అందించేవిధంగా 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను, కరెంటు స్తంబాలు, వాటికి వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, ఎలక్ట్రికల్ డిఇ శ్రీనివాసరావు, ఏఇ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వార్త

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.

-రమణ మహర్షి

# ఈ చావులను ఆపలేమా?

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లు కదనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగిరావడమో, లేక ఆ పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసిన దానికి ఒక లక్ష్యం, అర్థంపరమార్థం ఉంటుంది. వీటన్నింటికంటే మించి దేశంకోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని సంతృప్తి ఉంటుంది. మన దేశం కోసం ఉద్యమంలో అసువులు బాసిన మన వీర జవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉన్నాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం.కానీ ఏలక్ష్యం లేదు. అన్నెం పున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాల్లో బలైపోతూనే ఉన్నారు. లక్షలాదిమంది అంగవికలురుగా మారి కుటుంబాలకు భారమై జీవితాంతం నరకం అనుభవిస్తూనే ఉన్నారు. ఒకరో ఇద్దరో కాదు. ఒకరోజు, రెండు రోజులు కాదు. యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. 2021లో దేశంలో నాలుగు లక్షలకుపైగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో లక్షన్నర మంది మరణించగా మూడులక్షల డెబ్బైఒక్కవేల మంది గాయపడ్డారు. యేడాదియేడాదికి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. నిన్న ఆదివారం ఒక్కరోజే తెలంగాణలో వేర్వేరు ప్రమాదాల్లో పదిమంది మరణించారు. ఆ కుటుంబాల్లో తీరని విషాదఛాయలు నిండాయి. ఆదివారంసెలవు కావడంతో బంధువుల ఇంటికి బయలుదేరిన తండ్రీ కొడుకులు, మరొక చోట బంధువుల ఇంట పెళ్లికి వెళ్లితిరిగి వస్తున్న ఇద్దరుయువకులను మృత్యువు కబళిం చింది. ఇక రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, కడియాల కుంటకు చెందిన దంపతులు ఇద్దరూ కుమార్తెతో కలిసి తమ పెద్ద కుమార్తెను చూసేందుకు గిరిజన గురుకుల పాఠశాలకు వెళ్తున్న సమయంలో వెనుక నుండి వస్తున్న వాహనం మరొక వాహనాన్ని ఢీకొని ఆ వాహనం వీరి మోటార్ బైక్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. తల్లిదండ్రుల మృతితో మిగిలిన ముగ్గురుపిల్లలు అనాథలు అయ్యారు. ఇలా ఎన్నో కుటుంబాలకు ఈ ప్రమాదాలు తీరనివ్యధను మిగిలిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కల ప్రకారం యేటా ప్రపంచవ్యాప్తంగా పన్నెండు లక్షలమంది చనిపోతున్నారు. మరో ఐదు కోట్లమందికి పైగా క్షతగాత్రులవుతున్నారు. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షాయాభై వేలమందికి పైగా మర ణించగా దాదాపు అరవై లక్షలకుపైగా గాయపడ్డారు. పోలీసుల రికార్డుల్లోకి రానివి, అందనివి ఎన్ని ఉన్నాయో చెప్పలేం. ఈ చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిదేళ్ల నుంచి ముప్పైఐదు ఏళ్ల వయస్సు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, లేక కుమారుడో చేతికి అందివ స్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి మనసు పెట్టి పెద్దలు ఒక్కసారి ఆలోచించాలి. ఒకటి,రెండు కుటుంబాలు కాదు యేటా వేలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటే ద్రవిం చని హృదయం ఉండదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు బాస్తుంటే పట్టించుకోకపో వడం క్షంతవ్యంకాదు. ఈప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు. ప్రమాదాల్లో ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడో లేక పెద్దఎత్తున మరణాలు సంభవించినప్పుడో ప్రమాదాలను నివారిస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని భారీగా ప్రకటనలు ఇవ్వడం ఆతర్వాత మరిచిపోవడం సంప్రదాయంగా మారింది. గతంలో విజయవాడలో రోడ్డు ప్రమాదంలో అప్పటి ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శిరాఘవేంద్రరావు మరణించినప్పుడు దాదాపు రాష్ట్ర యంత్రాంగం అంతా విజయవాడకు వెళ్లింది. అప్పటికప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డు భద్రతాసంస్థను ఏర్పాటుచేశారు. ఆతర్వాత కొన్ని మార్పులతో మరింత పటిష్టంగా పర్య వేక్షించేందుకు పోలీసు డైరెక్టరేట్ జనరల్ స్థాయి అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఈ భద్రతావిభాగం కూడా రెండుగా ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు ఆ ఉన్నతాధికారులకు జీతభత్యాలు ఇస్తున్నారేతప్ప పని కల్పించ లేదు. వ్యక్తులమీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేం దుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. రాష్ట్రంలోనే కాదు రోడ్డుప్రమాదాల తీవ్రతను గుర్తించిన కేంద్రప్రభుత్వం2005లో కేబినెట్ సబ్ కమిటీ సూచన మేరకు రహదారిభద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఎస్.సుందరం నేతృత్వంలో ఒక కమిటీనినియమించింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలను సమగ్రంగా అధ్యయనంచేసిన ఆ కమిటీ 2007లో ఒకనివేదికను సమర్పించింది. ఎనభైశాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం తదితర కారణాలవల్లనే జరుగుతున్నాయని చాలాస్పష్టంగా పేర్కొంది. ఆ తర్వాత ఎన్నో అధ్యయనాలు జరిగాయి. చట్టాల్లో మార్పులు తెచ్చారు. ఎందరి మీదనో చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నారు. కానీ ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. భారత్‌లో నడిచేవాహనాల సంఖ్య మొత్తం ప్రపంచ వాహనాల్లో కేవలం ఒకశాతం మాత్రమే. కానీ దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో మొత్తం ప్రపంచ రోడ్డు ప్రమాదాల్లో పదకొండు శాతానికిపైగా ఆక్రమిస్తున్నాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా మద్యంమత్తులో వాహనాలు నడిపి ప్రాణాలుతీసే వాహన చోదకులకు కఠినమైన శిక్షలతోపాటు మళ్లీ జీవితంలో వాహనం నడపడానికి వీల్లేకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలి. ప్రమాదాల నివారణకు, నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలి. అంతే కానీ సమీక్షలు, సమావేశాలు, పత్రికా ప్రకటనలతో కాలం గడిపితే ప్రమాదాలు మరింత పెరగకమానవు.

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు గనుక అతనే అధికంగా నేర్చుకుంటాడు.



లాల్ సాంగ్‌రపా

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజీ

## ప్రజావాక్కు



### యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా

తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలనుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందల కొద్ది గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధితఅధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపోవాహనాలలో వందలసంఖ్యలో గోవులను తాళ్ల తోకట్టేసి, చోటులేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్లకోట, పిఠాపురం ప్రాంతాల్లో ఉన్నపశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ పశువులను అతికిరాతకంగా వధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకుఆలవాలమైన పిఠాపురం, సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం బాధాకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాధనం వృధా కాదా?

రాష్ట్రంలో ప్రధానమంత్రి సభల నుంచి ప్రభుత్వ అధికార సమావేశాలకు అధికారపార్టీ గర్జనలకు ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారు. ఈతరలింపులో బెదిరింపులు, ప్రలోభాలు చోటు చేసుకోవడం అవే ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతుండడంతో ప్రజల్లో పాలకులపై చులకన భావం ఏర్పడుతుంది. అధికారదుర్వినియోగం, జనాల తరలింపునకు వాహనాలఏర్పాట్లకు కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్నారు. గత ప్రభుత్వం విభజన హామీల్లో భాగంగా ప్రత్యేక హోదా సాధనకు ధర్మపోరాట సభలు నిర్వహిస్తే ప్రజాధనం వృధా చేస్తున్నారని గగ్గోలు పెట్టిన వైకాపాఇప్పుడు చేస్తున్నదేమిటి? ముఖ్యమంత్రి భద్రత పేరుతో ఆయా ప్రాంతాల్లో జనజీవనాన్ని పూర్తిగా స్తంభింపచేస్తున్నారు. పేదల పరిస్థితి దయనీయం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎవరిని నమ్మాలి?

పలువురు అధికార వైకాపానేతలు మోసం చేశారంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో వస్తున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో సొంతపార్టీ కార్యకర్తలే హత్యలకు గురవుతున్నారు. కొందరు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులే బాధితులుగా వీధులకెక్కడం తాజాగా చూస్తున్నాం. ఇక్కడి పరిస్థితులతో తలబొప్పికట్టి పలువురు నేతల కుటుంబ సభ్యులు పక్క రాష్ట్రాలకు తరలిపోతుండడం అసలు ఎవరిని నమ్మాలో తెలియని అయోమయ పరిస్థితి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఉపాధ్యాయులలో తీవ్ర నిరాశ

ఎపిలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశలో ఉన్నారు. గత వేసవి సెలవులలోనే ఉపాధ్యాయ బదలీలు చేస్తామన్నారు. ఇంతవరకు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేయలేదు. జిల్లాల పునర్విభజన తర్వాత దూరప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులుబదలీ ఉత్తర్వులకొరకు ఎదురుచూస్తున్నారు. అక్టోబర్‌లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు, 1998 డిఎస్సీ అర్హత పొందిన ఉపాధ్యాయు కూడా నియామక ఉత్తర్వుల కోసం చూస్తున్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతుండడం, పాఠశాలల విలీనంతో టీచర్ల కొరతను గుర్తించిన ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటుకు కసరత్తు ప్రారంభించింది. అలాకాక తక్షణమే బదలీలు జరిపి ఖాళీలను భర్తీ చేయాలని ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నమ్మేదెలా?

ముఖ్యమంత్రిగారు ఇటీవల కాలంలో ప్రభుత్వవేదికలపై నుంచి నన్ను నమ్మండి, నన్నేనమ్మండి అనిప్రజలను వేడుకుంటున్నారు. అయితే బాబాయి హత్య కేసులో రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని, సాక్షులను, చివరకు సి.బి.ఐ.ని కూడా బెదిరిస్తున్నారని, విచారణ ప్రక్రియను రాష్ట్రం వెలుపల జరపాలని వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అందరి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని కేసును పక్క రాష్ట్రానికి తరలించారు. ముఖ్యమంత్రిని కుటుంబ సభ్యుల నుంచి సుప్రీంకోర్టు వరకు ఎవరూ నమ్మడం లేదు. పెట్టుబడిదారులు ఎప్పుడో రాష్ట్రం వైపు చూడటం మానేశారు. కోడి కత్తి కేసు అతీగతీ లేదు. ప్రజలు ఈ వాస్తవాలని గమనిస్తున్నారు. నా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి గారు నన్నే నమ్మండి అని వేడుకోవడం విచిత్రంగా ఉంది.?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పాలకులకు బుద్ధి చెప్పాలి

అమ్మోపులి కథలోని బాలుడి పరిస్థితిని నేటి పాలకులు ఏదో ఒకనాడు ఎదుర్కోనవలసి వస్తుంది. పాలకులు చెప్పే అబద్ధాలనుప్రజలు మొదటిసారి నమ్ముతారు. రెండోసారి నమ్ముతారు. మూడోసారి నాలుగోసారి ఇలా కొంతకాలం నమ్ముతారు. ప్రతీసారీ ఇచ్చిన హామీ మళ్లీ ఇస్తుండటంతో ఓట్ల కోసం అబద్ధాలు చెబుతూ తమని మోసం చేస్తున్నారనే నిజం తెలుసుకుంటారు. చివరకు బాలుడికి అయినట్టే వీరికి అవుతుంది.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉగ్రవాద నియంత్రణకు ఆర్థిక వనరుల కట్టడి

**ఉగ్రవాద విధ్వంసం, పర్యవసానాలు పాకిస్థాన్‌కి ఇప్పుడిప్పుడే తెలిసివస్తున్నాయి. భారతదేశం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ప్రపంచ శాంతికై బుద్ధుని బోధనలు, సత్య,అహింసతో మహాత్ముడు బోధనలు, ప్రపంచశాంతి, భద్రతకు ప్రతిపౌరుడు కృషిచేయాలని రాజ్యాం గంలో పొందుపరిచిన 51అధికరణంతో ప్రపంచ పటంలో భారత దేశం తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి మనదేశం నేడు తీవ్రవాద, వేర్పాటువాద, దాడులతో అతలాకుతలమవుతోంది. మత మౌఢ్యంతో,రాజ్య భూ ఆక్రమణపై కొన్ని ఉగ్రవాద సంస్థలు ఏర్పడితే, మరికొన్ని ఉగ్రవాద సంస్థలు దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను కూల్చివేస్తున్నాయి.**

డాక్టర్ ఎ.కుమారస్వామి

నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేకమైన సవాళ్లలో ఉగ్రవాదంపెను సవాలుగా మారింది. నానాటికీ అనేక రూపాలలో రూపాంతరం చెందుతున్న ఉగ్రవాదం నేడు ప్రపంచంలోని అన్ని దేశాల ఆర్థిక, రాజకీయవ్యవస్థలను, ప్రజల జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తూ దేశ సార్వభౌమాధికారానికి సవాలుగామారింది. ఒకప్పుడు ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన ఉగ్రవాద దేశాలునేడు అదే ఉగ్రవాదం చెరలో బందీలై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు నేడు ప్రపంచం గమనిస్తోంది. దీనికి పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్లే చక్కని ఉదాహరణ. అఫ్ఘానిస్థాన్‌లోని ఉగ్రవాద తాలిబన్లకి, పాకిస్థాన్‌కి చెందిన తెహ్రీక్ ఇ పాకిస్థాన్ అనే ఉగ్రవాద సంస్థ సహకారం అందించింది. 2021 ఆగస్టులో అఫ్ఘానిస్థాన్ తాలిబన్ల వశమవడంతో అది పాకిస్థాన్ విజయంగా పాకిస్థాన్ సంబరాలు జరిపింది. ఇది ఇస్లాం విజయంగా అభివర్ణించింది. కానీ సంవత్సరం కూడా తిరగకముందే అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్‌కు సరిహద్దు ప్రాంతమైన చమన్ సరిహద్దు ప్రాంతాన్ని పాకిస్థాన్ నవంబర్ నెలలో మూసివేసింది. ఈ ప్రాంతం ఇరు దేశాల మధ్య వాణిజ్యం రవాణాకి, ప్రజల రాకపోకలకి ప్రధాన మార్గం. చమన్ ప్రాంతం మూసివేతతో పాకిస్థాన్‌లో ఆహార సరుకుల కొరతఏర్పడింది. దీంతోపాటుగా పాకిస్థాన్ ఆర్మీ జవాను గుర్తు తెలియని అఫ్ఘానిస్థాన్ పౌరుడు హత్య చేశాడు. ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తున్‌ఖ్వాలోని లాకీమర్వత్ అదే పోలీసుస్టేషన్ పరిధిలోని పోలీసు వాహనంపైనా అఫ్ఘానిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులు దాడి చేయడంతో పోలీసు సిబ్బంది మరణించారు. 2022 నవంబర్ నాటికి ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాకిస్థాన్‌లో 250 ఉగ్రదాడులు జరుగగా 433 మంది ప్రజలు,పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో పాకిస్థాన్ ప్రధాన షహబాజ్ షరీఫ్ దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటుందని గగ్గోలు పెడుతున్నారు. ఉగ్రవాద విధ్వంసం, పర్యవసానాలు పాకిస్థాన్‌కి ఇప్పుడిప్పుడే తెలిసి వస్తున్నాయి. భారతదేశం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ప్రపంచ శాంతికై బుద్ధుని బోధనలు, సత్య,అహింసతో మహాత్ముడు బోధనలు, ప్రపంచశాంతి, భద్రతకు ప్రతిపౌరుడు కృషిచేయాలని రాజ్యాంగంలో పొందుపరిచిన 51అధికరణంతో ప్రపంచ పటంలో భారత దేశం తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి మనదేశం నేడు తీవ్రవాద, వేర్పాటువాద, దాడులతో అతలాకుతలమవుతోంది. మత మౌఢ్యంతో,రాజ్య భూ ఆక్రమణపై కొన్ని ఉగ్రవాద సంస్థలు ఏర్పడితే, మరికొన్ని ఉగ్రవాద సంస్థలు దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను కూల్చివేస్తున్నాయి. దేశంలో ప్రధానంగా 1993లో ముంబై వరుస బాంబు పేలుళ్లు, 2001 భారత పార్లమెంటుపైన దాడి,2003లో ఢిల్లీలో బాంబు పేలుళ్లు, ఆ తర్వాత 2005 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ వారణాసిలో బాంబు పేలుళ్లు, 2007 హైదరాబాద్ గోకుల్ చాట్‌లో బాంబు పేలుడు, 2008లో ముంబై తాజ్‌హోటల్‌పై దాడి, 2016 పఠాన్ కోట్‌పై దాడులతోపాటు అనేక జన సమూహప్రాంతాల్లో బాంబులను అమర్చి వేలాదిమంది ప్రాణాలను బలితీసుకుంది. కొన్ని దశాబ్దాలుగా ఉగ్రవాద దాడులకు బలవుతున్న మన భారతదేశం ఉగ్రవాద చర్యలను ఎదుర్కొంటూ, నిర్విరామంగా ఉగ్రవాద నియంత్రణకు కృషి చేస్తుంది. అనేక సందర్భాల్లో అంతర్జాతీయ వేదికలపైన ఉగ్రవాద నియంత్రణకు ప్రపంచ దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చింది. ఉగ్రవాద, తీవ్రవాద నిర్మూలనకు ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, అమెరికా,ఫ్రాన్స్,ఆస్ట్రేలియా లాంటి దేశాలు నడుం బిగిస్తున్నాయి.



ఐక్యరాజ్యసమితిలోని యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ ఫర్ రిజల్యూషన్ ద్వారా 1999,2001 యూఎన్ ఆఫీస్ ఆఫ్ ది కౌంటర్ టెర్రరిజం, టెర్రరిజం ప్రివెన్షన్ బ్రాంచ్ ద్వారా తీవ్రవాద కార్యకలాపాలను నియంత్రిస్తుంది. 1989 సంవత్సరంలో పారిస్‌లో జరిగిన జి-7దేశాల సమావే శంలో ఇస్లామిక్, స్టేట్ ఆల్‌ఖైదా వంటి ఉగ్రవాద సంస్థలకు అందే నిధుల నియంత్రణకై ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ ఉగ్రవాద విజృంభణకు కారణమవుతున్న ఆర్థిక మూలాలను, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న సంస్థలను నియంత్రించినట్లయితే కొంతమేరకు ఉగ్రవాదాన్ని నియంత్రిచవచ్చు ననే అంశాలని గమనించిన ప్రపంచ దేశాలు ఉగ్రవాద చర్యల నియంత్రణకై కలిసికట్టుగా నడుం బిగించాయి. ఇందులో భాగంగా నవంబర్ 18,-19, 2022 నాడు జరిగిన 'నో మనీ ఫర్ టెర్రర్' అనే అంశంపై న్యూఢిల్లీలో తీవ్రవాదం వ్యతిరేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది. మొట్టమొదటి తీవ్రవాద నియంత్రణ సమావేశం పారిస్‌లో 2018, ఏప్రిల్ 25,26న అంతర్జాతీయ స్థాయిలో 'కం బ్యాటింగ్ ది ఫైనాన్స్ ఆఫ్ దైష్ అండ్ ఆల్‌ఖైదా' అనే పేరుతో ఫ్రాన్స్‌లో సమావేశం నిర్వహించగా 70 దేశాలు సమావేశంలో పాలుపంచుకున్నాయి. తీవ్రవాద సంబంధిత సమాచారాన్ని మార్పిడి చేసుకోవాలని, తీవ్రవాదం నియంత్రణకు అన్ని దేశాలు కృషి చేయాలని తీర్మానించుకున్నాయి.ఆ తర్వాత2019లో ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్‌లో రెండవ అంతర్జాతీయ స్థాయిలో తీవ్రవాదం నియంత్రణకు సమావేశం నిర్వహించడంజరిగింది. ఇందులో 65 దేశాలు, 15అంతర్జాతీయ సంస్థలు పాలుపంచుకున్నాయి. మూడవ అంతర్జాతీయ వ్యతిరేక సమావేశానికి సమావేశం భారత్ వేదికైంది. ఈ సమావేశం తీవ్రవాద ఆర్థిక కార్యకలాపాలను నార్కోటిక్స్, బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీ ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు కూడబెట్టి దాన్ని తీవ్రవాద కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఈ ఆర్థిక మూలాలను కట్టడి చేసినట్లయితే కొంత మేరకు తీవ్రవాదాన్ని నియంత్రించవచ్చుననే భావనకు ప్రపంచ దేశాలు వచ్చాయి. ఆధునిక సాంకేతికతను ఉగ్రవాదులు దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్ ద్వారా అనేక నేరాలకు పాల్పడుతున్నారు. ఈ నేరాల ద్వారా సంపాదించిన డబ్బును కూడబెట్టి వీటిని తీవ్రవాద కార్యకలాపాలు కొనసాగించడానికి ఆయుధాల కొనుగోలుకు, కాశ్మీర్, పంజాబ్, అసోం లాంటి కొన్ని ప్రాంతాలలో ఉగ్రవాద చర్యలను ప్రేరేపిస్తూ, పోలీసులపైన, ఆర్మీ సిబ్బందిపైనా రాళ్ల రువ్వడం, పెట్రోల్ బాంబు విసరడం, డ్రోన్ల కొనుగోలు, ప్రభుత్వ కార్యాలయాలను తగులబెట్టడం ఇలాంటి అనేక దుశ్చర్యలకు పాల్పడుతూ దేశ అంతర్గత భద్రతకు భంగం కలిగిస్తున్నారు. తీవ్రవాద ముఠాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతర్జాలంలో వివిధ దేశాలను రహస్యాలను సేకరిస్తూ చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఉగ్రవాద కార్యకలాపాల నిర్వహణకు సుమారు ఐదువేల వెబ్‌సైట్‌లను తీవ్రవాద సంస్థలు ఏర్పాటు చేశాయి. ఇందులో ముఖ్యంగా ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌ల ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను, ప్రసంగాలను మార్పిడి చేసుకుంటున్నారు. ఆధునిక,ఆర్థికవ్యవస్థకు పేరుగాంచిన డిజిటల్ చెల్లింపులద్వారా నిధులను సేకరించి, వీటి ద్వారా అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను, ఆయుధాలను కొనుగోలు చేస్తున్నారు. డ్రోన్లతో విధ్వంసం సృష్టించడం తీవ్రవాదులు కొత్తగా ఎంచుకున్న పంథా. భారత్, పాకిస్థాన్ సరిహద్దుల ఈ డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులకు సమాచారాన్ని అందించడం, ఆయుధాలు, మాదకద్రవ్యాలు, ఇతర సామాగ్రిని చేరవేస్తున్నారు. 2021 జమ్మూకాశ్మీర్‌లోని వైమానిక స్థావరంపైన డ్రోన్లను ప్రయోగించారు. నియంత్రణకు భారతదేశం అనేక చట్టాలను రూపొందించింది. ఇందులో ప్రధానంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం 1967 (యుఎపిఎ), ఉగ్రవాద నిరోధక చట్టం 2002 (పిఒటిఎ) ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ 2002 వీటితో అనేక తీవ్రవాద చట్టాలను ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా మోడీ ప్రభుత్వం దేశ భద్రతలు చర్యలుఅభినందనీయం. దేశ భద్రతవిషయంలో ప్రపంచ దేశాలతోపాటుగా మనదేశంలోని ప్రతి పౌరుడు దేశ సార్వభౌమాధికారాన్ని, లౌకికతత్వాన్ని, ప్రపంచ శాంతిని కాపాడుతూ

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి!

రామ కిష్టయ్య సంగనభట్ల

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసనసభల రూపకల్పనతోపాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్నమతాలు, రకరకాల కట్టుబొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగబద్ధం చేశారు. రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సార్వభౌమాధికార దేశంగా ప్రగతివైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మనదేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి. భారతతొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధరంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించుకున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం. ఈలక్ష్యం ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తిగల సమర్థవంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూపకల్పనే రాజ్యాంగం. చట్టం ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనం ద్వారా భారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతం చేయడం జరిగింది. రాజ్యాంగం అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృతపరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికి రక్షణ న్యాయవ్యవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయదినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజావ్యతిరేకంగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారం రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్టహోదా ఉంటుంది. అయితే కోర్టుల లో కేసుల నమోదు రేటు రానురాను పెరుగుతున్నది. న్యాయ మూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారం సత్వరం జరు గక, చాలా కాలవ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రం న్యాయవ్యవస్థకు పునాది. అందుకే న్యాయం అందడంలో జాప్యం కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయవాద వృత్తిలో ఉన్నవారంతా చట్టబద్ధంగా సమస్యలను పరిష్కారించుకోవాల్సిందిగా, ప్రజల్ని చైతన్యపర్చాల్సిన అవసరం ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసం పెంపొందించగలగాలి. బాధితుల హక్కులను కాపాడ టం, తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి,భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి.●

# పేద దేశాలపై కనికరం లేదా?

బి.లలితానంద ప్రసాద్

పాకిస్థాన్‌లో రోజుకు ఆరు గంటలు పైగా విద్యుత్ సరఫరా ఉండటం లేదు. ఘనా ప్రభుత్వం చెల్లింపులు నిలిపివేయడంతో అక్కడి కాంట్రాక్టర్లు రహదారి నిర్మాణాలు స్తంభింపచేశారు. దీంతో అక్కడి బడి పిల్లలు మధ్యాహ్న భోజన సరఫరాను సాగే అవాంతరాలతో ఆపేయాల్సివచ్చిందని హెచ్చరిస్తున్నారు. ఎల్ సాల్వడార్‌లోని వైద్యశాలలో వృద్ధుల సేవలకు వారికి సంబంధించిన ఇతర కార్యక్రమాలకు పరిమితులు విధిస్తున్నారు. ఇలాంటివి ఇంకెన్నో వెలుగు చూడనివి ప్రపంచవ్యాప్తంగా అనేక అల్పాదాయ కడు పేద దేశాలలోనూ మానవాళిని పట్టి పీడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలలో ప్రభుత్వాలు పలురూపాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోనడం నిత్యకృత్యమైంది. వారు ద్రవ్యకొరతతో అవసర వ్యయాలను, పెట్టుబడులను తగ్గిస్తున్నారు. కోతలు విధిస్తున్నారు. దీనికి కారణం వారిపై నానాటికీ పెరుగుతున్న రుణభారం, చెల్లింపుల ఒత్తిడి లాంటివి. పులిమీద పుట్రలా ఫెడరల్ రిజర్వుపెంచిన, పెంచుతున్న వడ్డీల భారం చెల్లింపులు బరువు ఎక్కువ అవుతుంది మరింతగా ఈ దేశీయ వ్యయంలో విపరీత కోతలతో ప్రపంచవ్యాప్తంగా అతి పేద దేశాల ప్రజలు నానా ఇక్కట్ల పాలవుతున్నారు. అందునా ఉక్రెయిన్‌పై రష్యాదాడి కారణంగా పలు విధాల ఏర్పడిన విపత్తులు ఒకపక్క,గతంలో మహమ్మారి కొవిడ్-19 పరిణామాలు అక్కడి ప్రభుత్వాన్ని పేదలని ఉమ్మడిగా పీడిస్తున్నాయి. గత దశాబ్దంలో అతి తక్కువ వడ్డీతో పశ్చిమదేశాలు, చైనా లాంటివి అనేక వర్ధమాన అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉదారంగా రుణాలిచ్చాయి. దానితో ఆయా దేశాల రుణభారం అనూహ్యంగా ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. అది 2022 చివరకు ప్రపంచ జిడిపిలో 64.5శాతం ఉన్నట్లు ఐఎంఎఫ్ అంచనా వేసింది. అదే 2008లో అదే దేశాలలో ప్రభుత్వం రుణం అప్పటిజిడిపిలో 33.3 శాతంగా ఉంది. ఇంచుమించుగా ఇటీవల ఇది దాదాపు రెట్టింపు అయినట్లు తెలుస్తోంది. చెల్లింపులప్పుడు ఈ రుణభారం మరింత వ్యయంతో కూడుకున్నది. ఇందుకు ముఖ్య కారణం స్వదేశీ కరెన్సీలన్ని డాలర్ మారకపు విలువతో బలహీనపడటం వలన. ఆయా దేశాలు వారి వారి అత్యవసర ఆహార, ఇంధన లాంటి వాటి దిగుమతులపై అదనంగా చెల్లించాల్సి వస్తోంది. వీటిలో కొన్ని ఆయా దేశాల్లోని పేదలకి సబ్సిడీలతో తగ్గింపు ధరకు సరఫరా చేస్తుంటారు. వాటిపై ఈ దుష్ప్రభావం అపారంగా పడుతుంది. దానితో వారి బతుకు భారం మరింత దుర్భరం అవుతుంది. దినదినం గడపటం గగనమవుతోంది. అధిక వడ్డీలకు గడువుతీరుతున్న బాండ్ల చెల్లింపులకు అనేక పేదదేశాలు కష్టాలు ఎదుర్కొనక తప్పడంలేదు. బాండ్ల వారికి అసలుతోపాటు వడ్డీచెల్లించాల్సి వస్తుంది. వీటి పర్యవసానాలుఆయా దేశాల ప్రజల్ని అన్నివిధాల పీల్చిపిప్పి చేస్తున్నాయి. జెపిమోర్గాన 69 దేశాల ఎమర్జింగ్ మార్కెట్ బాండ్ల సూచికలో మూడింట ఒక వంతు దేశాల బాండ్లవ్యాపారం పది శాతంపైగా ఆదాయం ఇస్తున్న ట్లు పేర్కొంది. ఈ రేట్ల ప్రకారం కొత్త బాండ్ల జారీకి సంసిద్ధం అవ్వలేక అనేక దేశాలు కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ పరిణామాల కొత్త బాండ్ల అమ్మకాలు అత్యల్పం. అల్ప,కింది మధ్యస్థ ఆదాయం కలిగిన ప్రభుత్వాలు 2022 మొదటి తొమ్మిది నెలల్లో గత సంవ త్సరం కన్నా 70శాతం తగ్గాయి. కిందిస్థాయి ఆదాయ దేశాలు రుణాల చెల్లింపుల్లో తీవ్ర వైఫల్యం చెందినట్లు మరిన్ని ఆ దిశగా పయనిస్తున్నట్లు ప్రకటించడం ప్రస్తుతం నెలకొన్న దారుణ పరిస్థితికి అద్దంపడుతుంది. ఈ విపత్కర దుర్భర పరిస్థితులకు వారితో పాటు సహా ప్రపంచబ్యాంకు పాత్ర ఉమ్మడిగా, విడివిడిగా ఎంత అన్నది వారెన్నడూ పట్టించుకోరు. ఆర్థికవేత్తలు అనేకులు విశ్వసించేది ప్రపంచ ఆర్థికవ్యవస్థలని వర్ధమాన దేశాల పరిణామాలు పరిమితంగానే ప్రభావితం చేస్తాయి. అతి తీవ్రంగా ప్రభావితమై ప్రజలు పడరాని పాట్లుపడేది పేదదేశాల చిన్న చిన్న ఆర్థిక వ్యవస్థలు మాత్రమే. ఇటీవల ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్ల పెంపుదలలో నిదాన సూచిక, అలాగే ఇటీవల డాలర్ విలువలు కొంత స్థిరత్వం ఈ ఒత్తిళ్లు కొంతమేరకైనా తగ్గించవచ్చునేమో అని కొందరు భావిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా ఈ రుణభారం అనేక వర్ధమాన దేశాలపై దీర్ఘకాల ప్రభావంచూపుతాయి. అదే సమయంలోఅత్యంత పేద దేశాలలో ప్రజలు ఏ దామాషాలకు అందని రీతిలో ఆర్థిక విపత్తులు పాలుకానున్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన యుఎన్డిపి ఇటీవల విశ్లేషణలో 54 వర్ధమాన దేశాల అధిక రుణభారం గత మూడుశాతం ప్రపంచ జిడిపి కన్నా ఎక్కువ కలిగినవిగా గుర్తించారు. కానీ అత్యంత పేదరికంలో మగ్గుతున్న 600 మిలియన్లలో సగం పైగా అక్కడ జీవిస్తున్నారు. ప్రపంచ బ్యాంకు అధికారికంగా చెప్పిన ప్రకారం వీటికారణంగా అంటే అధిక రుణభారం, అప్పులు అసలు వడ్డీలు చెల్లింపులు వలన అంతర్జాతీయ లక్ష్యమైన ఈ దశాబ్ది చివరకూ తప్ప దారిద్ర్యనిర్మూలన అసాధ్యంగా భావిస్తున్నారు. అనేక దేశాలలో అధికంగా రుణాలు, వాటిపై అధిక వడ్డీల చెల్లింపులకై జిడిపి మొత్తంలో తమ కోశాగారాలు ఉపయోగిస్తున్నాయి. పర్యవసానంగా ఆయా అల్పాదాయ పేదదేశాల్లో ప్రజానీకానికి అత్యవసరమైన విద్య,వైద్యం, ఆకలి మంటలు ఆర్పడం, దారిద్ర్య నిర్మూలన, నిరుద్యోగ సమస్య పరిష్కారం లాంటి అనేక అత్యవసర సేవలు బలవుతున్నాయి. అక్కడి ప్రజలంతా దిక్కుతోచక అనేక సంపన్న దేశాలలో పేదల లాగానే లేక అంతకుమించి అనుదినం తల్లడిల్లిపోతున్నారు. అక్కడ వీటికి ముగింపుఎప్పుడో అంతుబట్టడం లేదు. ఘనాలో రుణం చెల్లింపులు అక్కడి ఆదాయానికి 129శాతంగా ఉన్నాయి. 2020లో ఐ.ఎం.ఎఫ్ ప్రకారం ఆ దేశం రుణాలు సేకరించింది. ప్రస్తుతలోన్లు,బాండ్లపై వడ్డీలు చెల్లించడానికి అంగీకరించింది. ఈ సంవత్సరం వడ్డీ రేట్లపెంపుతో అక్కడి కరెన్సీ డాలర్ మారకం విలువ మార్పుతో 60 శాతంపైగా పడిపోయింది. ఈ విపత్కర పరిస్థితి నుండి బయట పడటానికి అక్కడ ఆర్థిక మంత్రి ఇటీవల ఈ పరిస్థితుల్లో మార్పుకై ప్రస్తుత బాండ్లనీ నూతన మెరుగైన షరతులతో పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఉన్నట్లు వెల్లడించారు. ఇంతకన్నా మరొక మార్గం లేదంటున్నారు. ఇలాంటి అనేక దేశాల్లో సేకరించిన రుణాల్లో అధిక భాగం తిరిగి రుణాలు చెల్లింపులకి అధిక వడ్డీల చెల్లింపులకే సరిపోతుంది. దీంతో అక్కడ నుండి ఆ దేశం,అక్కడ ప్రజలు ఈ అప్పుల ఊబి నుండి ఎన్నడూ బయటపడే పరిస్థితులు కనిపించడం లేదు. సంపన్న దేశాలకు, సంపన్నులకు సంబంధించిన విషయాలకు, క్రిప్టోకరెన్సీ లాంటి అవాంఛితాలకు, ట్రంప్, మస్క్ లాంటి వారికి, నానా రూపాల సంఘవిద్రోహులకు, అవినీతిపరులకు, అసమర్థులకు మీడియాలో లభించే అనన్య ప్రాధాన్యత ఇలాంటి మానవీయ అంశాలకు, దయనీయ విషయాలకు దక్కకపోవడం, లభించకపోవడం మానవాళి పయనం ఏ దిశలో ఉన్నది తెలియపరుస్తుంది. వీటికి సంబంధించిన వార్తలు, వ్యాఖ్యలు, వ్యాసాలు, సంపాదకీయాలు లాంటివి అత్యంత అరుదుగా వాల్‌స్ట్రీట్ జర్నల్, వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ లాంటి వాటిలో తప్ప వెలుగు చూడవు. అధికార లాలసతో తహతహలాడిపోయే దేశాల ప్రభుత్వాలన్ని తమ కర్తవ్యాన్ని బాధ్యతలనీ ఈ నిరంతర వెన్నంటు ఆర్థిక విపత్తుల నివృత్తికై ప్రజల కడగండ్లు రూపుమాప డానికి తప్పక కృషి చేయాలి. అప్పుడే వారి అధికా

# గుంటూరు వార్త



## తమిళనాడు స్టేట్ డెఫ్ క్రికెట్ టీమ్‌లో వినికిడి లోపం ఉద్యోగులు

**గుంటూరు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**
శారీరక వైకల్యాన్ని సాకుగా చూపకుండా, ఉన్నత సంకల్పం ఉన్న వ్యక్తులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు,తమకు తాము మెరుగైన జీవితాన్ని సృష్టించుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు.ఈ నేపథ్యంలోనే తమిళనాడు స్టేట్ డెఫ్ క్రికెట్ టీంలో వినికిడి లోపం ఉన్న ఉద్యోగులు పాల్గొననున్నారు.కోయంబత్తూరులోని అమెజాన్ ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రంలో వినియోగదారుల ఆర్డర్‌లను ప్యాక్‌చేసే తమిళనాడుకు చెందిన కుమార్ ఎస్,మహారాజా,బి అనే ఇద్దరు వినికిడి లోపం ఉన్న యువకులు దీనికి గొప్ప ఉదాహరణ,వారిద్దరూ ఇప్పుడు తమిళనాడు స్టేట్ డెఫ్ క్రికెట్ టీమ్‌లో ఆడుతున్నారు.

## యార్డుకు 23వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 23,839 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 23,444 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 10,917 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 24,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,000నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.11,000 నుంచి రూ.22,000 వరకు, 341 నంబర్ రకం రూ.12,000 నుంచి 24,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.22,000వరకు, బాడిగి రూ.13,000 నుంచి 27,000వరకు,తాలురకం రూ.4,500 నుంచి రూ.13,000 వరకు ధరపలికింది.









వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఓటరుగా నమోదుపై నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి. హాజరైన విద్యార్థులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## గుణాత్మకంగా 'స్పందన' అర్జీల పరిష్కారం

### - అధికారులకు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం

**గుంటూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పరిష్కరించిన ఆర్జీలు రీఓపెన్ అవకుండా అధికారులుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే



సోమవారం కలెక్టరేట్‌లో 'స్పందన' కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారులు

స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, సహాయ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిప్యూటీ కలెక్టర్ లలిత, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 117 అర్జీదారులు స్పందనలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులుఅందజేశారు.. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి అధికారులంతా ఉదయం 9 గంటలకు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. సమస్యల ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. అర్జీల పరిష్కారం గుణాత్మకంగా ఉండాలన్నారు. అర్జీదారునికి ఇచ్చే ఎండార్స్‌మెంట్ వారికి అందించి ,ఫొటో



సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో 'స్పందన' కార్యక్రమంలో అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

తీసి వాటిని తప్పక అప్‌లోడ్ చేయాలన్నారు. నూటికి నూరుశాతం అర్జీదారునికిఇచ్చిన ఎండార్స్మెంట్‌తో ఫొటో దిగి వాటిని అప్‌లోడ్ చేయాలన్నారు. ఇప్పటికే ఈ అంశంపై పలు పర్యాయాలు వివరించటం జరిగిందన్నారు. ఫొటో అప్‌లోడ్ చేయకుండా అర్జీ పరిష్కరించినట్లు నివేదిస్తే మాత్రం వారిపైచర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. డిసెంబర్5,6,7తేదీల్లో బిఎల్ఓలు వారి పోలిసంగ్ స్టేషన్ పరిధిలోని 18 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన వారందరిని ఓటర్లుగా నమోదుకుచర్యలు చేపట్టాలన్నారు. అలాగే చనిపోయిన ఓటర్ల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించేందుకు,డబుల్ ఎంట్రీ ఉన్న వారి పేర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పీడీ యుగంధర్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూదనరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్, డిఇఒ శైలజ, డిఎస్ఓ పద్మశ్రీ, డిపిఓ కేశవరెడ్డి, జిల్లా మైనారిటీ ఆఫీసర్ మహమ్మద్ గని,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లాం లోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీలో అగ్రిటెక్-2022










గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి

## 'ఆధార్' అప్‌డేట్‌పై విస్తృత అవగాహన: కలెక్టర్

**గుంటూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధార్‌కార్డు అప్‌డేట్‌పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లాస్థాయి ఆధార్ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.. సచివాలయ శాఖ, విద్యాశాఖ, వైద్య, ఆరోగ్యశాఖ, పోస్టల్ విభాగం, బ్యాంకుల్లో ఆధార్ కేంద్రాల్లో ఆధార్ కార్డు వివరాలు సవరించుకోవచ్చని ప్రజలకు సూచించారు. ఈసందర్భంగా 5సంవత్సరాల నుంచి 7



ఆధార్ కార్డు అప్‌డేట్‌పై జిల్లాస్థాయి ఆధార్ మోనిటరింగ్‌కమిటీ సమావేశంలో పోస్టర్లను విడుదలచేసిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

సంవత్సరాల వయసులోపువారు 15 నుంచి 17 సంవత్సరాల వయసుగల పిల్లల వివరాలను ఉచితంగా నమోదు చేసుకోవచ్చని అన్నారు.. ఆధార్ కేంద్రాల వద్ద అధిక రుసుం వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే జిల్లా పరిధిలో ఉన్న ఆధార్ కేంద్రాల్లో 2010 నుంచి 2016 వరకు ఆధార్‌పొందిన ప్రజలు వారి ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలిసందిగా కోరారు. జిల్లాలో ఆధార్‌లేని పౌరులు, చిన్నారులు ఉండకూడదని అన్నారు. ఆధార్‌కార్డు నమోదు, నవీకరణ సమాచారంకోసం 1947 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈవిషయాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆధార్ నమోదు వాల్‌పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి ఆధార్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్, కమిటీ కన్వీనర్, డిఎల్‌డిఒ జె.మోహనరావు, జిఎస్‌డబ్ల్యుఎస్‌డిసి జెఆర్ మోహన్‌రెడ్డి, యుఐడిఎఐ అసిస్టెంట్ మేనేజర్ బి.వరప్రసాద్, హైదరాబాద్, ఇ-గవర్నెన్ డిసి సిఎస్‌సి కె.చంద్రశేఖర్,గుంటూరు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కింద ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

**గుంటూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా రవాణాశాఖలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యుల్లో అర్హులైన ఒకరికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ నియామక పత్రాలను కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్‌కలెక్టర్



శివనారాయణ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, ఆర్టీసీ ఆర్ఎం విజయగీత పాల్గొన్నారు. కాగా 11 మందికి వార్డ్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేలా ప్రాసెసింగ్ సెక్రటరీలుగా ,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో , పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖలో 12 మందికి , సోషల్ వెల్ఫేర్‌శాఖలో ఇద్దరికి, వ్యవసాయశాఖలో ఒకరికి మొత్తం 26 మందికి ప్రభుత్వ శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులను అందించారు.. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిమాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించటం జరిగిందన్నారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు బాధ్యతగా విధులు నిర్వహించి ప్రొబిషన్ పూర్తిచేసుకోవాలన్నారు.. కొత్తగా నియామకాలు పొందిన అభ్యర్థులకు శాఖల అధికారులు శిక్షణ నిచ్చి విధులపై అవగాహన పెంపొదించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, ఆర్టీసీ పిఓ మాలతి, ఏటీఎం సత్యనారాయణ, కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమద్వ్రత వేడుకలు

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** పట్టణంలో శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారికి సోమవారం హనుమద్వ్రత వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేకువ జామునుంచే భక్తులకు దేవాలయానికి బారులు తీరారు. వేకువ జామున వివిధ రకాల అభిషేకాలు స్వామివారికి నిర్వహించారు. అతి పెద్ద ఏక శిలా విగ్రహం ఒక్క పొన్నూరులోనే ఉండడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు. అనంతరం ఉభయదాతలుగా పేర్లు నమోదు చేసుకొన్న 108మంది దంపతులచే



హనుమద్వ్రత కార్యక్రమం జరిగింది. 58మంది దంపతులతో 27హోమ కుండములతో సువర్చలా సమేత హనుమత్ యజ్ఞాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హోమ కార్యక్రమం లో పాల్గొన్నారు. పూర్ణాహుతి కార్యక్రమంలో అగ్ని దేవునికి హోమ ద్రవ్యాలను సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకొన్నారు. భక్తులు జై హనుమ...జైజై హనుమ.... కాపాడయ్యా హనుమయ్యా... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య-లక్ష్మీ సరస్వతి దంపతులు కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకొన్నా రు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్ దంపతులు, అంబటి వెంకటేశ్వరరావు దంపతులు హోమ కార్యక్ర మంలో పాల్గొని అగ్నిదేవునికి హోమ ద్రవ్యాల ను సమర్పించారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద వినియోగం జరిగింది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## ట్రాన్స్‌జెండర్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు

### -నాయుడుపేట అంబేద్కర్‌కాలనీని సందర్శించిన జెసి రాజకుమారి

**గుంటూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ట్రాన్ జెండర్స్ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవటానికి జిల్లా అధికారులతోసమావేశం నిర్వహించటం జరిగిందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం గుంటూరు రూరల్ మండలం నాయుడుపేటలో ట్రాన్స్ జెండర్స్ నివసిస్తున్న అంబేద్కర్ కాలనీని జెసి రాజకుమారి సందర్శించారు.. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు.. ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు,. ట్రాన్స్‌జెండర్స్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు.. అంబేద్కర్ కాలనీలో మంచినీరు, ఇళ్లు, ఆధార్‌కార్డులు, ఓటరుకార్డుల్లో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వీటిని పరిష్కరించటానికి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్‌కు ఐడి కార్డులు ఇవ్వటం





జరిగిందన్నారు.అంబేద్కర్ కాలనీలో అందరూ కలిసి ఉండటం చాలా సంతోషదాయకమని , ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాల్సిందిగా జెసి కోరారు.ట్రాన్ స జెండర్స్ నీరజ మాట్లాడుతూ, కాలనీలో 450 కుటుంబాలు నివసిస్తున్నాయని, అందరూ పేద వారేనని, రేషన్‌కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందటం లేదని, రేషన్‌కార్డులు ఇప్పించాలని కోరారు. హౌసింగ్ మ్యాపింగ్ చేసి ఇంటి పన్ను వేయాలని, వితంతు పెన్షన్లు అందించాలని , ఓటుహక్కు లేనివారికి ఓటు హక్కు కల్పించాలని కోరారు. ట్రాన్‌జెండర స ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, డాక్టర్లకు అవగాహన కల్పించాలన్నారు. బిఫారం ఉన్నవారికే కరెంట్ మీటర్లు పెడుతున్నారని, బిఫారం లేనివారికి పంచాయతీ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అడుగుతున్నారని, కానీ పంచాయతీవారు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వటం లేదని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల కార్డుల్లో తమ పేరు తొలగించి తమకు ప్రత్యేకంగా కార్డు ఇప్పించాలని కోరారు. కాలనీలో అంగన్‌వడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వీధి లైట్లు నిర్వహణను పంచాయతీవారు చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌జెండర్స్‌లో చదువుకున్న వారు ఉన్నారని, అర్హతను బట్టి వారికి మునిసిపాలిటీ, పంచాయతీల్లో గానీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలోపాల్గొన్న విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల, మరియు ట్రాన్స్‌జెండర్స్ శాఖ ఏడీ సువార్త మాట్లాడుతూ, 146 మంది ట్రాన్స్‌జెండర స కు పెన్షన్లు, 96 మందికి గుర్తింపు కార్డులు ఇవ్వటం జరిగిందన్నారు. పది మందికి జిజిహెచ్ ద్వారా డాక్టర్ సర్టిఫికెట్లు అందించటం జరిగిందన్నారు. సమావేశంలోసాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూదనరావు, డిఎస్ఓ పద్మశ్రీ, ఐసిడిఎస్ పీడీ మనోరంజని, హౌసింగ్ పీడీ సాయినాధకుమార్, రెవెన్యూ డివిజన్ అధికారి ప్రభాకరరెడ్డి , జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ సాంబశివరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువత ఓటరుగా నమోదు కావాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:**
దేశంలోని ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత భాగస్వాములు కావాలంటే ప్రాథమికంగా ఓటరుగా నమోదు కావాలని అర్హత ఉన్నవారు వెంటనే ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి కోరారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్పెషల్ సమ్మరీ రివిజన్-2023లో భాగంగా యువత ఓటరుగా నమోదుపై నిర్వహించిన ఎస్ వీ ఈ ఈ పీ(స్వీప్)కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని 1989లో రాజ్యాంగ సవరణ చేసి ఓటు హక్కు పొందటానికి 21సంవత్సరాలు ఉన్న వయస్సును 18సంవత్సరాలకు తగ్గించడం జరిగిందన్నారు. యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని భారత ఎన్నికల సంఘం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అర్హత ఉన్న ఓటరుగా నమోదు చేసుకోవడంలో యువత కొంత నిర్లక్ష్యం వహిస్తున్నారని, విద్యావంతులైన యువత ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాఇలంటే ఓటరు నమోదు యాప్ ద్వారా ఐదు నిమిషాల సమయం పడుతుందన్నారు. యువత ఓటు హక్కు



పొందడంతోపాటు ఎన్నికల సమయంలో ఖచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. విద్యావంతులైన యువత వల్లే భవిష్యత్తులో కలలు కన్న భారతదేశం సాధ్యం అవుతుందని మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం సైతం అనేక సదస్సుల్లో తెలియజేశారన్నారు. యువత నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నా మంచి పాలకులున్న ప్రభుత్వం ఉండాలన్నారు. సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకొనేందుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటరుగా నమోదుకు అవగాహన కల్పించిన వెంటనే విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇప్పటి వరకు 2,900మంది దరఖాస్తు చేసుకున్నందుకు, దీనికి సహకారం అందించిన యూనివర్సిటీ యాజమాన్యానికి, నాయకత్వం వహించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఎస్ఎస్ఆర్-2023లో భాగంగా ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకునేందుకు డిసెంబర్ 8వ తేదీ వరకు అవకాశం ఉన్నందున, 18సంవత్సరాలు వయస్సు నిండిన వారందరూ రెండు, మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఓటరుగా నమోదైన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందించి సన్మానించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రఘునాథ్, నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్, పొన్నూరు, చేబ్రోలు తహశీల్దార్‌లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, సుజాత, డిప్యూటీ తహశీల్దార్(ఎన్నికలు) సివిఎల్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాసరావు మృతి

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాసరావు(55) సోమవారం మృతి చెందారు. ఒక్కసారిగా గుండెపోటు రావడంతో వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. దాసరి శ్రీనివాసరావు కౌన్సిలర్‌గా పలు పర్యాయాలు గెలుపొంది ప్రజా సమస్యల పట్ల స్పందించి వార్డు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. కౌన్సిలర్‌గానే కాక బీసీ సంఘం నాయకుడిగా, కల్లుగీత సంఘం నాయకుడిగా పనిచేసి ఆయా సంఘాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. నిడుబ్రోలు సీతారామస్వామి దేవాయం ఛైర్మన్‌గా ఆధ్యాత్మిక ఉట్టిపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత కూడా ఆయనకు దక్కుతుందని పలువురు పేర్కొన్నారు. దాసరి మృతి ఈ ప్రాంత వాసులకు తీరని లోటని పలువురు చెప్పారు. దాసరి మృతి పట్ల మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్లు డాక్టర్ సజ్జా హేమలత, మాజీ కౌన్సిలర్ సిద్ధాబత్తుని శ్రీనివాసచక్రవర్తి, నామా దేవిడ్, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, గేరా సుబ్బయ్య, తోట రాంబాబు, దాసరి నారాయణరావు, అగస్టిన్, ఎద్దు సోంబాబు, మాజీ జడ్పీటీసీ కోటా శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు.

## పోలీస్ నియామకాలకు మూడేళ్ళ సడలింపు ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దాదాపు మూడేళ్ళ తర్వాత పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్ళ నియామకాలు చేపడుతున్న నేపథ్యంలో అత్యధిక శాతం నిరుద్యోగుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నియామకాలకు మూడేళ్ళ వయస్సును సడలింపు ఇవ్వాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు.



సడలింపు ఇవ్వడం ద్వారా మూడేళ్ళుగా నిరీక్షించిన వేలాది మంది నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పించినట్లవుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి సడలింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, గోపి, భాస్కర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుంది

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** రక్తదానం తర్వాత శరీరంలో ఉత్పత్తి అయ్యే కొత్తరక్తం వల్ల వ్యాధి నిరోధకశక్తి పెరిగి మెదడు చురుగ్గా పనిచేస్తుందని డాక్టర్ దాసరి మనోహర్ చెప్పారు.



సోమవారం చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, రైన్‌బో బ్లడ్ బ్యార్, సేవ్ యోర్గానైజేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. కొత్తరక్తం ఉత్పత్తి వల్ల గుండెపోటు వచ్చే అవకాశం తగ్గుతుందని మరో డాక్టర్ షణ్ముఖ తెలిపారు. రక్తదానం చేసిన 120మంది విద్యార్థులకు సేవ్ యో ఆర్గనైజేషన్ రూ.లక్షకు ఏక్సిడెంటల్ ఇన్సూరెన్స్, ఏడాదిపాటు ఉచితంగా మెడికల్ చెకప్ చేస్తారని కళాశాల ఉపాధ్యక్షులు గొట్టిపాటి మస్తాన్ చౌదరి, డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్‌లు చెప్పారు. సంబంధిత సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. శిబిరంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బివి సుబ్బయ్య, రైన్‌బో బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ తొట్టెంపూడి నవీన్, సేవ్‌యో ప్రతినిధి రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.18.50లక్షల సిఎం సహాయనిధి అందజేత

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** పేద ప్రజలకు వైద్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ లేనివారికి, రేషన్‌కార్డు లేనివారికి ఈ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పొన్నూరు మండల, పట్టణ పరిధిలో 23మంది లబ్దిదారులకు రూ.18,50,000/- చెక్కుల రూపేణ అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి నారాయణరావు, భవనం వంశీరెడ్డి, అంబటి వెంకటేశ్వరరావు, కొల్లేరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు రూ.1300 కోట్లు రూపాయలు సంక్షేమం

**కొల్లిపర,డిసెంబరు 5 ప్రభాతవార్త:** తెనాలి నియోజకవర్గంలో పేదప్రజలకు రూ.1300 కోట్లు రూపాయలు సంక్షేమాన్ని అందించామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని జెముడుబాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ జెముడుబాడులో 4 కోట్ల 42 లక్షల రూపాయలు అర్హులైన పేద ప్రజలకు వివిధ పథకాల ద్వారా అందించామని స్పష్టం చేసారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 95 శాతం మూడేళ్ళలోనే ముఖ్యమంత్రి అమలు చేసారన్నారు.గడప గడప కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలను 6 నెలల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ సిద్దెల బోస్,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్ధార్ నాంచారయ్య,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి

**కొల్లివర,డిసెంబరు 5 ప్రభాతవార్త:** మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్ధార్ నాంచారయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర సచివాలయంలో డి.దీపిక మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం ధరఖాస్తు చేసుకోవటంతో అధికారులు ఆమెకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ పెళ్ళి అయిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల లోపు పట్టణ ప్రాంతాల్లో 90 రోజులలోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యారేజ్ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఏడిఏ వెంకట్రావు,ఈఓపిఆర్‌డి సమతావాణి,పరిపాలనా అధికారి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిసి అభ్యర్థులకు ఫీజు రాయితీతో గ్రూప్ 2కు శిక్షణ

**గుంటూరు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ఏపిలోని బిసి సామాజిక వర్గానికి చెందిన ఏదైనా డిగ్రి చదివిన నిరద్యోగ యువతీయుకులకు వైఈపిఏ గుంటూరు వారి సహకారంతో త్వరలో ఏపిపిఎస్సీ విడుదల చేయబోయే గ్రూప్-2 పరీక్షలకు గుంటూరులోని టార్గెట్ ఐఎఎస్ అకాడమీ ద్వారా లైవ్ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ అసోసియేషన్ నాయకులు తెలిపారు.ప్రతి బిసి సామాజిక విద్యార్థికి ఫీజు రాయితీతో గ్రూప్-2 కోచింగ్ ఫీజు రూ.5వేలు మాత్రమేనని పేర్కొన్నారు.ఆసక్తిగల ఆంధ్రప్రదేశ్‌లోని బిసి నిరుద్యోగ యువతీయువకులు తమ విద్యార్హత వివరాలతో పాటు కులధృవీకరణ పత్రం రేషన్‌కార్డు ప్రతులతో డిసెంబర్ 5నుంచి 14వ తేది వరకు జరిగే ఇంటర్యూలకు హాజరు కావాలని తెలిపారు.ఇంటర్యూలో మెరిట్ సాధించిన వారికి డిసెంబర్ 22నుండి శిక్షణ కల్పించబడుతుందని,.మరిన్ని వివరాలకు 90305 62728, 98481 61316నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.




## బైబై బాబుకు గుడ్‌బై చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో బైబై బాబు అని బుద్ధి చెప్పిన ప్రజలు 2024లో గుడ్‌బై బాబూ అంటూ టిడిపి మళ్ళీ బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమాశంలో ఆయన మాట్లాడారు. కులం, మతం, పార్టీ, వర్గం చూడకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. రూ.లక్షా డెబ్బై ఐదువేల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇందులో 60-70శాతం బీసీలకు లబ్ది చేకూరిందన్నారు. ఏలూరు మహాసభలో బీసీలకు ఇచ్చిన వాగ్దానం మేరకు, బీసీలకు బ్యాక్ బోన్‌గా ఉంటానని చెప్పిన మాటను ఆచరణలో చూపించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు టిడిపి, జనసేనలు ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులు మీ హయాంలో ఎందుకు తేలకపోయారని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బైబై బాబు అని ప్రజలు బుద్ధి చెప్పినా టిడిపికి ఇంకా బుద్ధి రాకపోవడం శోచనీయమన్నారు. రానున్న 2024ఎన్నికల్లో గుడ్‌బై బాబూ అని చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. జగన్మోహనరెడ్డి ఇచ్చినన్ని ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు మీరు అమలు చేయకపోగా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తారా.? అని ప్రశ్నించారు. టిడిపి, జనసేన పార్టీలు ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా 2024లో మళ్ళీ అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఇప్పటికైనా టిడిపి, జనసేన పార్టీల నాయకులు వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు. సమావేశంలో భవనం వంశీరెడ్డి, కొల్లేరు శ్రీనివాసరావు, దాసరి నారాయణరావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము) తదితరులున్నారు ఉన్నారు.



## ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేయటం అభినందనీయం

**కొల్లిపర,డిసెంబరు 5 ప్రభాతవార్త:**

డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి,అన్నాబత్తుని సత్యన్నారాయణ,గుదిబండి వెంకటరెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి వృషభరాజముల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలు 2023 జనవరి 5 నుంచి 9 వ తేదీవరకు నిర్వహించటంతో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం ఏర్పాట్లకు భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎడ్లు బల ప్రదర్శన మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకలన్నారు.జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు.ఎడ్ల ప్రదర్శన నిర్వాహకుడు ఈమని హరికోటిరెడ్డి మాట్లాడుతూ దావులూరు,కొల్లిపర అడ్డకోడ్డు సమీపంలో బండలాగుడు బల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ రాధిక,సిద్దెల బోస్,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్ధార్ నాంచారయ్య,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,ఎంపీటీసీ కేశన శ్రీలత,తూమూటి భీమారాణి,జొన్నల శివారెడ్డి,చెంచల రామిరెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,కళ్ళం వెంకటప్పారెడ్డి,అడపా నారాయణరెడ్డి,బొమ్ము శ్రీనివాసరెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ పవర్‌లిఫ్టర్ సాదియా ఆల్మాస్‌కు అభినందన

**మ ంగళగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో న్యూజిల్యాండ్ లో జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్‌లో పాల్గొని నాలుగు బంగారు పతకాలు సాధించి ఓవరాల్ కామన్వెల్త్ చాంపియన్ షిప్ సాధించిన మంగళగిరి ఇంటరే ్నషనల్ పవర్ లిఫ్టర్ సాదియా అల్మాస్‌కు అభినందన సభ సోమవారం జరిగింది.బైపాస్‌రోడ్డు వద్ద,రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి,విజె కాలజీ ఆధ్వర్యంలో సాదియా ఆల్మాస్‌కు విద్యార్థులతో మానవహారం నిర్వహించి పూలవర్షంతో సాధియాను తోడుకొని వేదికవద్దకు తీసుకొచ్చారు.రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు త్రిపురమల్లు సతీష్‌బాబు సాదియా ఆల్మాస్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో విజె కాలేజీ కరస్పాండెంట్ ప్రగఢ రాజశేఖర్,రోటరీ క్లబ్ ట్రైనర్ యిసునూరు అనిల్ చక్రవర్తి,యాక్టివ్ సెక్రటరీ అందే మురళీమోహన్,కోశాధికారి గాజుల శ్రీనివాసరావు,డైరెక్టర్స్ .జొన్నాదుల భిక్షారావ్ మొదలగు వారు పాల్గొన్నారు.కార్యక్రమంలో సాదియి అల్మాస్ తండ్రి,కోచ్ షేక్ సంధాని మరియు పవర్ లిఫ్టింగ్ గుంటూరు జిల్లా సెక్రటరీ గుమ్మడి పుల్లేశ్వరరావు పాల్గొన్నారు.విజేత సాదియా ఆల్మాస్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి,రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లిహిల్ ్స,జిబిఆర్ మైనింగ్ సంయుక్తంగా రూ.3లక్షల ఆర్థిక సాయం చేయడం వల్లనే,న్యూజిలాండ్ వెళ్ళి కామన్‌వెల్త్ గేమ్స్‌లో పాల్గొన్నానని,ఇంతటి విజయం సాధించడానికి కారణం అని,ఇలాంటి ఆర్థిక సహాకారం మరింతగా అందిస్తే రాబోయే కాలంలో ఎన్నో పతకాలు సాధిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.




## టిడ్కో గృహాలను మౌలికవసతులు కల్పించి తక్షణమే లబ్దిదారులకు అందించాలి

--లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో లబ్దిదారులతో సామూహిక గృహప్రవేశాలు

**మంగళగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

టిడ్కో గృహాలను మౌలికవసతులు కల్పించి తక్షణమే లబ్దిదారులకు అందించాలని మంగళగిరి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య డిమాండ్ చేశారు.సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పిలుపుమేరకు అన్ని కార్పొరేషన్లు మున్సిపాలిటీల మండల తహసీల్ధార్ కార్యాలయాల్లో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన,వినతిపత్రాలు అందించడం జరిగింది.ఈ మేరకు మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి అనంతరం అడిషనల్ కమీషనర్ హేమామాలినిరెడ్డికి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ గత ప్రభుత ్వ హయాంలో 90శాతం నిర్మాణాలు పూర్తి చేసిన టిడ్కో గృహాలను ప్రస్తుత ప్రభుత్వం మూడున్నరేళ్ళు గడిచినా 10శాతం మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు అందించలేక పోయిందన్నారు.లబ్దిదారులకు గృహాలను అందించకుండా ఇదిగో పట్టాలిస్తాము అదిగో రిజిస్ట్రేషన్ చేస్తామని కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ఈనెల 21న టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందిస్తున్నామంటూ ప్రభుత ్వం చెబుతున్నప్పటికీ కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేదని చెప్పారు.సిపిఐ బృందం గత రెండురోజులుగా సిఆర్‌డిఏ పరిధిలోని నిడమర్రు,నవులూరు,కృష్ణాయపాలెం,తదితర ప్రాంతాల్లో పర్యటించి మౌలిక వసతులు ఏర్పాటుపై అధ్యాయనం చేయడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని ఏ విధంగా నిరీ ర్యం చేసు_ందో రాజధాని ప్రాంత టిడ్కో గృహాలను సైతం లబ్దిదారులకు అందకుండా చేస్తుందని విమర్శించారు.



## సీఎం కప్ విజేత మంగళగిరి విద్యార్థి జొన్నాదుల మోహనసాయి

**తాడేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ ఓపెన్ కరాటే పోటీల్లో అండర్-18 విభాగంలో మంగళగిరికి చెందిన జొన్నాదుల మోహనసాయి ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు.అంతర్జాతీయ స్థాయిలో ఆదివారం రాత్రి జరిగిన సీఎం కప్ గ్రాండ్‌స్లామ్ కరాటే పోటీల్లో కూడా పేరొందిన డాన్‌లను ఎదుర్కొని ఓవరాల్ చాంపియన్‌షిప్ కప్‌ను జొన్నాదుల మోహనసాయి సాధించాడు.మంగళగిరి కరాటే ప్రభాకర్ వద్ద శిక్షణ పొందుతున్న జొన్నాదుల మోహనసాయి 3నెలల వ్యవధిలో జాతీయస్థాయిలో 3గోల్డ్ మెడల్స్,అంతర్జాతీయ స్థాయిలో 1గోల్డ్ మెడల్ సాధించడం విశేషం.విజయవాడ శారద కాలేజీ నందు ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న జొన్నాదుల మోహనసాయి కరాటేతోపాటు స్కేటింగ్,స్విమ్మింగ్,సైక్లింగ్ మొదలగు క్రీడల్లో కూడా తన ప్రతిభ చాటుతున్నాడు విజేత మోహనసాయికి పలువురు అభినందనలు తెలిపారు.



## గోండుల సామాజిక అభివృద్ధిపై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కొండలరావు పెదకాకాని గోండుల కాలనీలో "గోండుల జీవన విధానం అభివృద్ధి అవగాహన కార్యక్రమం జరిగింది.ప్రొఫెసర్ రామచంద్రన్ (కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ) దాత సహాయంతో వారికి దుప్పట్లను ముఖ్యఅతిధులుగా వచ్చిన సర్పంచ్ గోళ్ళ స్వరూపారాణి, ఆడిటర్ పవన్‌కుమార్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ముఖ్యఅతిధి గోళ్ళ స్వరూపారాణి మాట్లాడుతూ మన జీవనవిధానం మారాలంటే మన పద్ధతులు మార్చుకోవాలి అంతేకాకుండా బిడ్డలను చదివించుకోవడం ద్వారా కుటుంబాల్లో ఎదుగుదల ఉంటుంది. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోండి, పొదపు సంఘాల్లో చేరి పొదుపు ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగటమే కాకుండా తమ జీవన విధానంలో మార్పువస్తుంది.మన కుటుంబాల్లో మార్పువస్తుంది.క్రమక్రమేణా అభివృద్ధి జరుగుతుందని దీనికి ప్రధాన కారణం మనసులు మారాలి మన పద్ధతిలో మార్పురావాలి బిడ్డలను చదివించుకోవాలని తెలిపారు.మరియు స్కోప్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఆడిటర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ మీరు చేసే పనికి మీ బిడ్డలను పంపించవద్దు పిల్లలను చదివించుకోండి, అభివృద్ధి మార్గంలో నడవండి వ ్యసనాల నుండి విముక్తి పొందండి వృత్తి నైపుణ్యాలు నేర్చకోవడం ద్వారా కుటుంబాలను అభివృద్ధి చేసుకోవచ్చు,ఇంటికొక ఉద్యోగం వచ్చేటట్లు బిడ్డలను చదివించుకోవడం ద్వారా మన జీవన విధానంలో మార్పు వస్తుంది.ఆర్థికంగా బలపడతాం కాబట్టి అభివృద్ధిని సాధించవచ్చు,సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి మార్గంలో నడవండి,డైరెక్టర్ డాక్టర్ కొండలరావు మాట్ా్లడుతూ ముఖ్యఅతిధులకు మరియు దాత ప్రొఫెసర్ రామచంద్రన్‌కు ధన్యవాదాలు చెప్పడం జరిగింది.



## ఓటర్ల జాబితాల్లోని తప్పల తడకలను ప్రక్షాళన చేయాలి

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ఇప్పటికీ పెద్దఎత్తున కొనసాగుతున్న ఓటర్ల జాబితాల్లోని తప్పుల తడకలను ప్రక్షాళన చేయాలని ఓటర్లు తమ ఓట్లను స్వచ్ఛందంగా పరిశీలించుకునే అవకాశం కల్పించాలని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం విజ్ఞప్తిచేసింది.సమావేశంలో సం స్థ సీనియర్ సభ్యులు చంద్రశేఖర్ ప్రసంగిస్తూ ఆదివారం జరిగిన ఢిల్లీ మున్సి పల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఉపయోగించబడ్డ ఓటర్ల జాబితాల్లో వేలసంఖ్యలో ఓటర్లు పేర్లు గల్లంతు అయ్యాయని ప్రముఖుల అనేకమంది ఓట్లుకూడా లేకుండా పోయాయనే విషయాన్ని అందరూ గమనించాలన్నారు.న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఓటర్లకు తమ సెల్ ఫోన్‌లో ఎలక్షన్ కమీషన్ యాప్ ద్వారా తమ ఓటు ఉందో లేదో తెలుసుకునే అవకాశం ఉంటే ఎంతో మంచిదన్నారు.ఓట్లు తొలగింపు పై సంబంధిత అధికారులను బాద్యుల్ని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వాణిజ్యవేత్త ఎల్.వెంకటరత్నం,పిఎస్ మూర్తి మురళీకృష్ణ,జనార్ధనరావులు పాల్గొని ప్రసంగించారు.




## గాయత్రీ మహిళా సంగీత సన్మండలి రజతోత్సవ సభలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా సోమవారం సాయంత్రం గాయత్రీ మహిళా సంగీత సన్మండలి రజతోత్స వ సభలు ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ఆధ్వర్యంలో పారుపల్లి రామకృష్ణయ్య పంతులు 139వ జయంతి సందర్భంగా రజతోత్స వ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా గాయత్రీ




మహిళా సంగీత సన్మండలి గౌరవాధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామి,విశిష్ట అతిధిగా తులసీ మల్టి స్పెషాలిటీ హాస ్పటల్ ఎం.డి.డాక్టర్ ఆళ్ళ ప్రశాంతి పాల్గొన్నారు.సంస్థ అధ్యక్షులు డాక్టర్ పి.విజయ సభాధ్యక్షతన కార్యక్రమాలను నిర్వహించారు.పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామి,అతిధుల ఆధ్వర్యంలో పండిట్ జస్రాజ్ మ్యూజిక్ అవార్డు గ్రహీల జొన్నలగడ్డ సత్యశ్రీరామ్,హైదరాబాద్‌కు శ్రీపారుపల్లి రామకృష్ణయ్య పంతులు మెమోరియల్ అవార్డు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర ్భంగా డాక్టర్ అన్నవరపు రామస్వామి మాట్లాడుతూ సంగీతంలో జొన్నలగడ్డ సత్యశ్రీరామ్ సాధించిన అనేక విజయాలను ప్రస్తావిస్తూ విజయ పరంపర కొనసాగించాలని ఆశీర్వదించారు.అనంతరం జొన్నలగడ్డ సత్యశ్రీరామ్ శాస్త్రీయ సంగీత కచేరి మధురంగా సాగింది.అనేక వాగ్గేయకార కీర్తనలను మృదుమధురంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు.వీరికి వయోలిన్‌పై విష్ణుభొట్ల పూర్ణ గాయత్రి శివాని,మృదంగంపై పారుపల్లి సుబ ్బరాయ ఫల్గుణ ప్రశస్తమైన వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత వెలమకన్ని కన్యాకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.ఉపాధ్యక్షులు మాధవపెద్ది విజయలక్ష్మి,సహాయ కార్యదర్శులు మంగాదేవి,లలిత తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ఉచిత వైద్యపరీక్షా శిబిరానికి అనూహ్య స్పందన

గుంటూరు మెడికల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ప్రపంచ దివ్యాంగుల దినోత్స వం సందర్భంగా పాజిటివ్ రీహ్యాబ్ సెంటర్‌నందు ఉచిత పరీక్షా శిబిరం నిర్వహించినట్లు సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సుజిత పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరంలో వినికిడి,ఫి జియోథెరపీ,మాటలకు స్పెషల్ ఎడ్యుకేషన్,ఆక్యుపెషనల్ థెరఫీ వంటి సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించామని తెలిపారు.వైద్య శిబిరానికి హాజరైన అనేకమందికి అవగాహన కల్పించామని స్పష్టంచేశారు.సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘునందన్ మాట్ా్లడుతూ దివ్యాంగులను సమాజంలో వివక్షత లేకుండా వారికి సమన్యాయాన్ని,గౌరవాన్ని కల్పించేలా ప్రతి ఒక్కరూ తోడ్పాటు నందించాలని సూచించారు.అలాగే వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ పోరాడాలని కోరారు.పరీక్షా శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తున్న నేపథ్యంలో ఉచిత పరీక్షా శిబిరాన్ని ఈనెల 27వరకు కొనసాగిస్తామని తెలిపారు.ప్రజలు ఈ శిబిరాన్ని సది ్వనియోగ పరచుకోవాలని కోరారు.అనంతరం అర్హత పొందినవారికి ఉచితంగా వినికిడి యంత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది రాజేష్,ప్రవీణ్,కరిష్మా,ప్రమీల,వెంకయ్య,అనంత్,గీతా,శరత్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## సమస్యలను పరిష్కరించాలి

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో అధికారులకు సమస్యలు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రొంపిచర్ల మండలంలోని ఎద్వర్డుపేట, చాకలికుంట గ్రామాలను కలిపే రోడ్డు మార్గం అధ్వాన్నంగా ఉందని తక్షణమే



రోడ్డుకు మరమ్మత్తులు చేయాలన్నారు. అదే విధంగా అన్నవరం గ్రామంలో ఓటర్‌లిస్ట్ సక్రమంగా లేదన్నారు. అన్ని అవకతవకలు ఉన్నాయని తెలిపారు. అక్కడి బిఎల్‌ఓను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని గ్రామాలలో పింఛన్లు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. పింఛన్లను తిరిగి పునరుద్ధరించాలన్నారు. సమస్యలపై అధికారులు స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చిన వారికి అన్నదానం జరిగింది. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సభ్యులు బత్తుల మురళి తెలియజేశారు. అన్నదాన కార్యక్రమానికి చంద్రా షాపింగ్



మాల్ నిర్వాహకులు ఆర్థిక సహాయం అందించారని బత్తుల మురళి తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి సోమవారం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా బత్తుల మురళి తెలియజేశారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజా కార్యక్రమాలు

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** వినుకొండ రోడ్డులోని శ్రీనివాసా గిరిజన కాలనీలో వేంచేసియున్న శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజా కార్యక్రమాలను మహా వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి పరుచూరి ఉదయ్‌కిషోర్ సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 17వతేదీ నుండి జనవరి 15వతేదీ వరకు ధనుర్మాస పూజలు జరుగుతాయన్నారు. పూజా కార్యక్రమాలకు గోత్ర నామాలతో పూజలు చేయించుకోదలచిన భక్తులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు :

## గురుకుల పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** గురుకుల పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీయస్ నాయకులు చింతిరాల మీరయ్య అన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో గత కొద్ది రోజులుగా దేవమ్మ, బెన్నీలపై వేధింపులు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బలహీన వర్గాల వారిపై ఇటువంటి వేధింపులు ఆగడం లేదన్నారు. గురుకుల పాఠశాలలోకి రాకుండా అడ్డుకోవడం శోచనీయమన్నారు. గురుకుల పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరిన వారిలో మీరయ్య, బాధితులు బెన్నీ, ఇజ్రాయేలు, ప్రశాంతి, రాజు తదితరులు ఉన్నారు.

## సామాజిక చైతన్య సాధనం శతకం

**--హిందూ కాలేజి తెలుగు శాఖాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు**

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** సామాజిక చైతన్య సాధనం 'శతకం' అని హిందూ కాలేజి తెలుగు శాఖాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు అన్నారు. తెలుగు సాహిత్యంలో వచ్చిన ప్రక్రియల్లో శతక రచన ప్రక్రియ ఎంతో విశిష్టమైందని కొనియాడారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బిఈడి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై సోమవారం సాయంత్రం 'శతక పద్య పఠనం'పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లాప్రగఢ మాట్లాడుతూ శతకం ఆవిర్భవించిన దగ్గర నుండి సమాజ చైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఈనాటికీ కాస్తంత దిశ నిర్ధేశం కావాలనుకున్న వారు వేమన, కృష్ణ, దాశరథి, కుమారి తదితర శతకాలను చదవాలని అనుకోవడం కనిపిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## బిసీల పేరెత్తే అర్హత సీఎం జగన్‌రెడ్డికి లేదు

**--తెదేపా సీనియర్ నేత డాక్టర్ నిమ్మల**

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** బిసీల సంక్షేమాన్ని విస్మరించి మరోమారు బిసీలను మోసం చేసేందుకే సీఎం జయహో బిసీ సభను ఏర్పాటుచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఆంధ్ర రాష్ట్ర బిసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య విమర్శించారు. సోమవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసీలంతా జగన్ పాలనలో మాకు "ఇదేం ఖర్మ" అని బోరుమంటుంటే... బిసీలను



ఉద్ధరించేశా అంటూ సభ పెట్టి... వారిని మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ బిసిల గొంతుకై నిలుస్తూ... నినదించిన 'జయహో బీసీ', 'బిసి గర్జన' వంటి టైటిల్స్ కూడా కాపీ కొట్టారని ఆరోపించారు. కానీ, బిసీల అభివృద్ధికి టిడిపి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేసి బిసీలను నిట్టనిలువునా ముంచారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జయహో బిసి అంటూ సభ పెడుతున్న జగన్‌రెడ్డి.. మూడున్నరేళ్ళ పాలనలో బిసీల కోసం ఏం చేశావని సభలో చెబుతావో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రానున్న కాలంలో జగన్ ప్రభుత్వం కూలడం ఖాయమని హెచ్చరించారు.

## జీవిత పరమార్ధం మోక్షం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

స్థానిక రవీంద్ర నగర్ హరిహర దత్తక్షేత్రం వేదికగా పాలకవర్గ అధ్యక్షులు గణపతి ఆధ్వర్యంలో ఆదిశంకర్ భగవత్ పూజ్యపాద విరచిత భజగోవిందం ప్రకరణ గ్రంధంపై శ్రీ సుందర చైతన్య స్వామి ప్రియశిష్యులు కె.వి.కోటేశ్వరరావు ప్రవచనం ఆదివారం ప్రారంభమైంది. ప్రతిరోజు సాయంత్రం 6.30నుంచి 8.30గంటల వరకు 12రోజులపాటు జరగనున్నట్లుగా ఆలయ పాలకవర్గం తెలిపారు. సోమవారం సాయంత్రం కె.వి.కోటేశ్వరరావు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ జీవిత పరమార్ధం మోక్షమని అది సాధించడానికి జ్ఞానం, చిత్తశుద్ధితో సత్కర్మలను ఈశ్వరార్పణ బుద్ధితో, నిజమైన భక్తితో ఆచరించినప్పుడు



జీవితం పరిపూర్ణమవుతుందన్నారు. అశాశ్వతమైన జీవితంలో మానవుడు నిత్యానందం ఎలా పొందాలో, అజ్ఞానాన్ని ఎలా తొలగించుకోవాలో అనే విషయాన్ని ఆది శంకరాచార్యులు భజగోవిందంలో తెలిపారు. ఏ కర్మకైనా పూర్ణఫలం అందాలంటే మానవ ప్రయత్నం, సరైన కాలం, దైవ అనుకూలత ఉండాలన్నారు. ఆధ్యాత్మిక జీవనంలో సాధననే మొక్కను శ్రావణమనే నీరు పోసి స్వాధ్యాయమనే ఎరువులతో భక్తి అనే పూవ్వు పూస్తుందన్నారు. ఆ పుష్పమే పిందెగా మారి దానిలోని అహంకార, మమకారాలు వగరు, చేదు అంటూ ఆ కాయలోని ఫలితం నాకే కావాలనే పులుపు క్రమేపి మాయమై జ్ఞానమనే పండు అందుతుందని అదే మోక్షఫలం అన్నారు. అన్ని కర్మలు, సాధనలు జ్ఞానంతో పరిపూర్ణమవుతాయన్నారు.

## విద్యుత్ సమస్యలకు తక్షణమే పరిష్కారం

**: ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో రూ.20 లక్షలతో నిర్వహించనున్న వివిధ పనులను సోమవారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారమే దిశగా ముందుకు సాగుతుందన్నారు. పట్టణంలోని 6వ వార్డులో విద్యుత్‌శాఖ ద్వారా మంజూరైన



రూ.20 లక్షలను పట్టణంలో అవసరమైన చోట వినియోగిస్తామన్నారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. మున్సిపాల్టి పరిధిలో వీధిదీపాలు, లైన్లతో పాటు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా పనులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు, వార్డు ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

## చదువు ఒక్కటే జీవితంలో విజయానికి మార్గం

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** చదువు ఒక్కటే జీవితంలో విజయానికి మార్గమని, కష్టపడి చదవటమే విద్యార్థులు నేర్చుకోవాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్ఇసి, ఎస్ఐటి కళాశాలల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి హాజరయ్యారు. అదే విధంగా డాక్టర్ కె.రామ్మోహనరావు, కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ మాట్లాడారు. చదువుతో పాటు



విద్యార్థులు నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు కీర్తి ప్రతిష్ఠలను సంపాదించాలన్నారు. రాష్ట్రంలో బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాలగా ఎన్ఇసి గుర్తింపు పొందిందన్నారు. కార్పోరేట్ లెవల్ టెక్నాలజీ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులకు రూ.20 లక్షల నుండి రూ.30 లక్షల వరకు ప్యాకేజీ లభించే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 850 మంది విద్యార్థులకు ఈ ఏడాది ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు లభించాయన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్, డాక్టర్ టి.హరికృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి గీతా మందిరం ప్రతిష్ఠ

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** వేణుగోపాలస్వామి గీతా మందిరం ప్రతిష్ఠకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం మాట్లాడారు. ఖమ్మం జిల్లా మదిరి పట్టణంలోని చెరుకుమల్లి వీధిలో గీతా మందిరం ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. జనవరి 27వతేదీన కార్యక్రమం జరుగుతుందన్నారు. మందిరం ఛైర్మన్ వాసు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసరావు, సెక్రటరీ సూర్యప్రకాశరావు, కోశాధికారి సునీల్‌కుమార్, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. వేలాది మంది భక్తులు ప్రతిష్ఠా కార్యక్రమానికి తరలిరావాలని బ్రహ్మానందం పిలుపునిచ్చారు.

## జయహో బిసి మహాసభను జయప్రదం చేయండి

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 7వతేదీన నిర్వహిస్తున్న జయహో బిసి మహాసభను జయప్రదం చేయాలని సోమవారం గోడపత్రికలను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో కార్పోరేషన్ ఛైర్మన్లు ఇ.ఎం.స్వామి, షేక్.ఖాజావలి, ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ - శ్రీనివాసరావు, అచ్చి శివకోటి, చల్లా హనుమంతరావు, రాంబాబు, మాడిశెట్టి మోహన్ తదితరులు



మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్, పూలే ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమన్నారు. బిసిలంటే వెనుకబడిన వర్గాలు కాదని సమాజానికి వెన్నెముక వర్గాలని మాటల్లో చెప్పడంతో పాటు చేతల్లో చేసి చూపుతున్నారని తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో బిసిలను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పని చేస్తున్నారని తెలిపారు. 54 కార్పోరేషన్లు బిసిలకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ86 వేల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా బిసిలకు ఇచ్చారని, సచివాలయ ఉద్యోగాల్లో 70 శాతం బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలకు సిఎం కేటాయించారని తెలిపారు. 7వతేదీన విజయవాడలో జరిగే బిసి మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** రుతువులు మారుతున్న క్రమంలో వస్తున్న సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రధానంగా తాగునీటి విషయంలో పరిసరాల పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మెట్టు ప్రియాంక మాట్లాడుతూ అన్నారు. సంస్థ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు, క్రిటికల్ కేర్, మధుమేహ వ్యాధులపై జరిగిన ఆరోగ్యసభకు కళ్యాణం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఆరోగ్య సభలో జనరల్ ఫిజీషియన్ ఎంజిఆర్ మల్టిస్పెషాలిటీ



హాస్పటల్ అధినేత డాక్టర్ మెట్టు స్వప్న ప్రియాంక మాట్లాడుతూ కరోనాని ధైరంగా ఎదుర్కొన్నవారికి ఇప్పుడొస్తున్నచిన్నా, పెద్ద ఆరోగ్య సమస్యలు లెక్కలోనివి కావని విల్‌పవర్‌తో వాటిని ఎదుర్కొగలరన్నారు. క్రిటికల్ కేర్ గురించి తెలియజేస్తూ ప్రాథమిక వైద్యం, అత్యవసర వైద్యం, గోల్డెన్ అవర్స్ గురించి తెలుసుకొని ఉంటే తమకు తమ కుటుంబసభ్యులకు ఎమర్జెన్సీ వైద్యం చేయవచ్చన్నారు. హాజరైన వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం డాక్టర్ ప్రియాంకను సత్కరించారు. కార్యక్రమం డాక్టర్ రామచంద్రరావు, చందం హనుమాయమ్మ, సాయి తదితరులు ప్రసంగించారు.

## ప్రజలు జగనన్న ప్రభుత్వానికి అండగా ఉండాలి

**బొల్లాపల్లి, డిసెంబర్5, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని సరికొండపాలెం, సరికొండపాలెం తండా గ్రామాల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామాల్లోని ప్రతి



ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలియజేసి ఇప్పటి వరకు పొందిన లబ్ధి వివరాలు వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఓట్ల కోసం ప్రజలను తెదేపా మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. జీ.వీపై పలు విమర్శలు చేశారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో అభివృద్ధి అధోగతి

**పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ విమర్శ**

**నూజెండ్ల, డిసెంబర్5, ప్రభాతవార్త:** జగన్ పాలనలో అభివృద్ధి అధోగతిపాలైందని, నమ్మి ఓట్లేసిన ప్రజలపై ఇష్టమెచ్చినట్లు పన్నులు వేసి చుక్కలు చూపిస్తున్నారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లు ఆవిష్కరణ మండలంలోని ఐనవోలు గ్రామంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా



జీ.వీ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. రైతులకు గిట్టుబాట లేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్యే బొల్లా అండతోనే ఇష్టారాజ్యంగా ఇసుక, రేషన్, మద్యం మాఫియాతో వైకాపా నాయకులు పేట్రేగిపోతున్నారని విమర్శలు చేశారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను వైకాపా గాలికొదిలేసిందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాలు జీ.వీ సమక్షంలో తెదేపాలో చేరారు. జీ.వీ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మురళీకృష్ణయాదవ్, సీనియర్ నాయకులు ముంద్రు సుబ్బారావు, వంకాయలపాటి పేరయ్య, మాజీ జెడ్పిటిసి మురుగుల ఆదెమ్మ, సోమేపల్లి బ్రహ్మయ్య, బత్తుల గోవిందురాజులు, రోడ్డా వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి

**వినుకొండ, డిసెంబర్5, ప్రభాతవార్త:** స్థానిక శ్రీనివాస్‌నగర్ నందు గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గీతా జయంతి సందర్భంగా శ్రీ కృష్ణ భగవానుని ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులతో గీతాపారాయణం నిర్వహించారు. భగవద్గీత గొప్పతనం గురించి పలువురు వక్తలు



వివరించారు. కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ రెడ్డి బంగారయ్య, అచ్యుత కృష్ణ, సి.వి కృష్ణయ్య, కాళ్ళ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 7న శ్రీ దత్తాత్రేయ జయంతోత్సవాలు

**వినుకొండ, డిసెంబర్5, ప్రభాతవార్త:** శ్రీ దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు ఈ నెల 7న మండలంలోని విఠంరాజుపల్లి వద్ద గల శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు ఆశీస్సులతో ఘనంగా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. దత్తాత్రేయ హోమం, రుద్రహోమం, మహా పూర్ణహుతి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## టిడ్కో గృహాలు పంపిణీ చేయాలని ధర్నా

**వినుకొండ, డిసెంబర్5, ప్రభాతవార్త:** టిడ్కో గృహాలకు అన్ని మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలని, జగనన్న కాలనీల్లో నిర్మాణాలకు రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. లబ్ధిదారులతో కలిసి శివయ్య స్థూపం సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ వద్ద ధర్నా చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన



వహించగా ముఖ్య అతిథిగా ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతీ వర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల పట్టాలు పంపిణీ చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప పేదలకు పక్కా గృహాలు నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టకపోతే పట్టాలు తొలగిస్తామని అధికారులు లబ్ధిదారులను బెదిరించడం దారుణమన్నారు. టిడ్కో గృహాలకు లబ్ధిదారులు డబ్బులు చెల్లించినా ఇప్పటి వరకు పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వమే ఉచితంగా పేదలకు ఇళ్లు నిర్మించాలని లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాము, పఠాన్‌లాల్‌ఖాన్, పవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, బూదాల సాగర్ పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు చేసిన ప్రభుత్వ అడ్వకేట్

**పెదకాకాని. డిసెబంర్5. ప్రభాతవార్త:** పెదకాకాని శివాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్ దంపతులు సోమవారం సాయంత్రం దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ మర్యాదలతో అడ్వకేట్ జనరల్ దంపతులకు స్వాగతం పలికినారు. ఆలయ ప్రదక్షిణం అనంతరం శ్రీ భ్రమరాంబ సమేతశ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొని. ప్రత్యేకపూజలు జరిపించుకున్నరు. దేవాలయ వేదపండితులూ అర్చకస్వాములు వేద ఆశీర్వచనం చేసి శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి శ్రీస్వామివారి తీర్థప్రసాదము, చిత్రపటము. అందజేసినారు.



## శ్రీమారుతీ దేవాలయంలో హనుమద్ వ్రతాలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ ప్రాంగణంలో సోమవారం త్రయోదశి సందర్భంగా మార్గశిర మాసంలో విశేషంగా నిర్వహించే హనుమద్ వ్రతాల కార్యక్రమం భక్తిశక్తిలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని వ్రతం నిర్వహించుకున్నారు. కార్యక్రమాలను దేవాలయ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 200 మందికి అన్నదానం



**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో సత్తెనపల్లి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నిర్వహించిన స్పందన కార్యక్రమానికి హాజరైన అర్జీదారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, ట్రెజరర్ కె.రత్నం, సాంబశివరావు, ఆంజనేయులు నిర్వహించారు.

# ఇదేం కర్మ ఆంధ్ర రాష్ట్ర బిసిలకు : మద్దిరాల గంగాధర్

**పెదకూరపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన వంద సంక్షేమ పథకాలను రద్దు చేసి, రూ.34 వేల కోట్ల బిసి నిధులను దారి మళ్ళించిన జగన్‌రెడ్డి బిసి ద్రోహి అని టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మండిపడ్డారు. బిసిలను మరోసారి మోసం చేసేందుకు జగన్‌రెడ్డి, వైకాపా బిసి మంత్రులు, నేతల సమావేశం జరిపి వారితో అబద్దపు ప్రకటనలు చేయించారని గంగాధర్ మండిపడ్డారు. అన్ని వర్గాలకు అమలు చేసిన పథకాలే బిసిలకు అంఇస్తూ వాటినే ప్రత్యేక పథకాలుగా ప్రచారం చేస్తున్నా రన్నారు. మూడున్నరేళ్ళలో రూ.34 వేల కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి బిసి సాధికారితను మంటగలిపారన్నారు. అలాగే ఆదరణ పథకాన్ని రద్దు చేశారన్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి సుమారు రూ.16,800 రాజ్యాంగ బద్ద పదవులను బిసిలకు దూరం చేశారన్నారు. బిసిల అసైన్డ్ భూములు 8 వేల ఎకరాలు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. బిసిలకు విదేశీ విద్య, పెళ్ళి కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేశారని, బిసి భవనాలను నిలిపివేయడంతో పాటు 26 మంది బిసి నేతల్ని హత్య చేశారని, 650 మది బిసి నేతలపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. 56 కార్పోరేషన్లు పెట్టి నిధులు ఇవ్వలేదన్నారు. సామాజిక న్యాయాన్ని ఇలా గొంతుకోస్తుంటే బిసి మంత్రులు నిలదీయలేని దుస్థితిలో ఉన్నారని గంగాధర్ అన్నారు. దారి మళ్ళించిన రూ.34 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే రద్దు చేసిన బిసి రిజర్వేషన్లు, ఆదరణ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ డిమాండ్ చేశారు.



# మండలం పాటు అయ్యప్పలకు భోజన వసతి కల్పించిన సురేంద్ర



**పెదకూరపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి శివాలయంలో మండలం సేకరించిన అయ్యప్ప భక్తులకు, భవానీలకు, శివ స్వాములకు 41 రోజులు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు కొండవీటి సురేంద్ర. స్వచ్ఛందంగా వంట చేసిన ఏటుకూరు శ్రీనివాసరావులను చివరి రోజుగా శివాలయంలో అయ్యప్పస్వాములు దుశ్శాలువాతో సన్మానించి స్వామివారి దీవెనలు అందించారు.

# యువత మత్తు పదార్ధాలకు బానిస కాకుండా కఠినచర్యలు తీసుకోవాలి



**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** యువత మత్తు పదార్ధాలకు బానిస కాకుండా కఠినచర్యలు తీసుకోవాలని జై భీమ్ భారత పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జొన్నలగడ్డ విజయ్‌కుమార్ సోమవారం కోరారు. సత్తెనపల్లిలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఇటీవల సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండలం, తొండపి, నాదెండ్ల, నరసరావుపేట, చిలకలూరిపేట ప్రాంతాల్లో అధికారులు గంజాయి పట్టుకొని కేసులు నమోదు చేశారన్నారు. చాగంటివారిపాలెంలో అనుమతులు లేకుండా మత్తు బిళ్ళలను విక్రయిస్తున్నట్లు తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టాలని జై భీమ్ పార్టీ తరపున విజయ్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వీరయ్య, సుధాకర్, అశోక్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేసిన మాగులూరి ఫౌండేషన్



**అమరావతి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అత్తలూరు గ్రామంలో పేద విద్యార్ధులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, అడ్వకేట్ మాగులూరి హరిబాబు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని వ్యవస్థాపక అధ్యక్షులు మాగులూరి భానుప్రకాష్ తన కష్టా జీతంలో కొంత భాగం సమాజసేవకు ఉపయోగించాలనే దృఢ సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి వలస కూలీలకు భోజన సదుపాయం, వారి గమ్యాన్ని చేర్చేందుకు వాహనాలు సమకూర్చి కరోనా సమయంలో అన్ని రకాల శాఖలకు, పేద విద్యార్ధులకు, ప్రజలకు నిత్యావసర వస్తువులు, శానిటైజర్, మాస్కులు, పుస్తకాలు, ల్యాప్‌ట్యాప్‌లు, స్కాలర్‌షిప్‌లు ఎన్టీఆర్ శత దినోత్సవం సందర్భంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, కిరణ్, కొండవీటి ప్రసాద్, గంగినేని లీలావతి, మోదుగుల చంద్రశేఖర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉదారతను కొనసాగిస్తున్న కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్



**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ తన గౌరవ వేతనాన్ని ప్రతి నెల ఓ కుటుంబానికి ఆర్ధిక సహాయంగా అందిస్తున్నారు. ఈ నెల కూడా తన గౌరవ వేతనాన్ని తన వార్డులోని ఓ పేద కుటుంబానికి అందించారు. భవిరిశెట్టి కోటేశ్వరరావు కుటుంబానికి ఈ నెల వేతనం అందించినట్లు అచ్యుత శివప్రసాద్ తెలియజేశారు. 24వ వార్డులో తన వెంట ఉన్న ప్రజల కోసం ప్రతి నెల ఇటువంటి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, సాయి, నరసింహారావు, పుల్లారావు, విజయ్‌కుమార్, ప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# సేవాలాల్ భాయ్ నూతన కమిటీ ఎన్నిక

**రాజుపాలెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పులిచింతల పునరావాస కేంద్రమైనటువంటి కాలనీలో సేవాలాల్ భాయ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగిందని కమిటీ గౌరవ అధ్యక్షులు నున్సావత్ బాలాజీ నాయక్ తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా రామావత్ లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా నున్సావత్ బాలాజీ నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా మురళి నాయక్, ట్రెజరర్‌గా మలావత్ శ్రీనివాస్‌నాయక్, జాయింట్ సెక్రటరీగా భూక్య ఆంజనేయులు నాయక్, గౌరవ సలహాదారులుగా గూగుల్ లోతు వెంకటేశ్వర నాయక్, బాణావత్ శివ లాల్ నాయక్, రామావత్ హేమ నాయక్, నున్సావాత్ అంజి నాయక్, అజ్మీర భాస్కర్ నాయక్, భూక్య రాములు నాయక్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి సహకారం అందిస్తా : కలెక్టర్



**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తన సహకారం ఉంటుందని కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. సోమవారం హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు రామకృష్ణ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటికి సంబంధించిన వారికి ఆపరేషన్లు నిర్వహించేందుకు ధియేటర్ కావాలన్నారు. వంద పడకల ఆసుపత్రిలో 50 మందికి సరిపడ సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలియజేశారు. కలెక్టర్ శివశంకర్ స్పందించి ఆరోగ్యశాఖ కమిషనర్ వినోద్‌కుమార్‌తో అప్పటికప్పుడే మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. అధికారులకు ఆదేశాలను కలెక్టర్ జారీ చేశారు. కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌ఎ శోభారాణి, రంగారావు, అభివృద్ధి కమిటీ సభ్యులు రాజా తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జనసేన సమితి పెదకూరపాడు నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా గోపి నియామకం



**పెదకూరపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** తెలుగు జనసేన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే యాదవ్ చేతుల మీదుగా పెదకూరపాడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా యం.గోపి రాజు నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని ఇక్కడి నాయకులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించే దిశగా మా బాధ్యతను తీసుకుంటామని, ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి మా వంతు అండగా నిలబడతామని, పేదవారి ఆర్థికాభివృద్ధికి వారి వెన్నుముకలా పని చేస్తామని తెలియజేశారు.

# సంపూర్ణమ్మ మృతి పార్టీకి తీరని లోటు

**బెల్లంకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రామనబోయిన సంపూర్ణమ్మ మృతి చెందటం వైకాపా పార్టీకి తీరని లోటని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాచాయపాలెం గ్రామంలో సోమవారం జరిగిన సంపూర్ణమ్మ దశదిన కార్యక్రమానికి ఆయన హాజరై సంపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ గతంలో పార్టీ కోసం ఆమె, ఇప్పుడు ఆమె కుమారుడు, మనవడు పార్టీ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామంలో రూ.5 లక్షలతో వేస్తున్న సి.సి.రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను పిలిపించి డ్రైనేజీ వ్యవస్థను సరైన దిశలో నిర్మించాలని, పనులు చేస్తున్న విధానాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు చిన్నపరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరెడ్డి, కొండబోయిన శ్రీనివాసరావు, చింతరెడ్డి భూపాల్‌రెడ్డితో పాటు మండలంలోని వివిధస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శివాలయంలో ముగిసిన సద్ది కార్యక్రమం

**అచ్చంపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :**

అచ్చంపేటలోని అమ్మ మణికంఠ అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో గత 41 రోజులుగా నిర్వహించిన సద్ది కార్యక్రమం ముగిసిందని కమిటీ అధ్యక్షులు ఎస్.సదాశివరావు తెలియజేశారు. అచ్చంపేటలోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అక్టోబర్ 26వ తేదీ నుండి మాలధారణ స్వాములకు డిసెంబర్ 5వతేదీ వరకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించామన్నారు. మాలధరించిన స్వాములకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, వైద్యులు డాక్టర్ ఎం.మధుసూదనరావులు బియ్యం, పెరుగు వంటివి అందించి సహకరించారని కమిటీ సభ్యులు సూదా సదాశివరావు తెలియజేశారు.

# ప్రభాకర్ మృతి బాధాకరం

**మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుడు ప్రభాకర్ మృతి ఎంతో బాధాకరమని, అతని లోటు తీర్చలేనిదని తాపీ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు గాజుల చెన్నయ్య అన్నారు. ప్రభాకర్ గుండెనొప్పితో మరణించడంతో సోమవారం అతని కుటుంబానికి రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. చెన్నయ్య మాట్లాడుతూ యూనియన్ కార్యక్రమాల్లో ప్రభాకర్ చురుకుగా పాల్గొనేవాడని గుర్తు చేశారు. ప్రభాకర్ కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, షేక్ మౌలాలి, పెద శ్రీను, బత్తుల కోటేశ్వరరావు, పగడాల సుధాకర్, బత్తిన వెంకటేశ్వర్లు, చిన దుర్గారావు, నాగరాజు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి



**కారంపూడి, డిసెంబరు 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు నోచుకోలేకపోయిందని సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. సోమవారం సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. స్థలాల్లో చెట్లు పెరిగి అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 1.80 లక్షలు కేటాయించిందని, దీనికి బదులుగా రూ. 5 లక్షలతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల వెంకటశివయ్య, సూరె హనుమంతురావు, ఇందూరి శ్రీనివాసరావు, నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పీఆర్కేకు సన్మానం



**కారంపూడి, డిసెంబరు 5 ప్రభాతవార్త:** మండలంలోని గాదెవారిపల్లెకు చెందిన కునిరెడ్డి లక్ష్మారెడ్డి లివర్ సమస్యతో బాధపడుతూ శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించాడు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే చొరవతో రూ. 15 లక్షలు మంజూరు కావడంతో శస్త్ర చికిత్స చేయించుకొని ఆరోగ్యంగా డిశ్చార్జ అయ్యారు. ఈ మేరకు సోమవారం మాచర్ల పట్టణానికి చేరుకొని ఎమ్మెల్యే పీఆర్కేను కలుసుకున్నారు. తనకు చేసిన సాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కేను దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, ఓబుల్‌రెడ్డి, సైదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల సన్నద్ధత పై విద్యార్థులకు ఉచిత అవగాహన శిబిరం

**గుంటూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** పోలీసుశాఖలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో అభ్యర్థులు ఎలా సన్నద్ధమవ్వాలనే అంశంపై ఉచిత అవగాహన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జాషువా ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ జాషువా తెలిపారు.ఆదివారం స్థానిక బ్రాడీపేట లాడ్జిసెంటర్‌లోని ఆంధ్ర లూథరన్ బిఈడి కళాశాలలో బుధవారం ఉదయం 10గంటలకు ప్రముఖ మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు హాజరై అభ్యర్థులకు ఉద్యోగార్జనలో పలు కీలక సూచనలను అందించనున్నారని ఆయన వివరించారు.అలాగే గత పరీక్షలు మరియు నోటిఫికేషన్ల ఆధారంగా రూపొందించిన సిలబస్ కాపీ మరియు అర్థమెటిక్ వర్క్‌బుక్‌ను ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో దొప్పలపూడి కిరణ్,పి.టి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల పథకంలో భారీ కుంభకోణం

## జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఒప్పిచర్ల రైతులు

**కారంపూడి, డిసెంబరు 5 ప్రభాతవార్త:** కౌలు రైతు పథకంలో తవ్వే కొద్దీ అవినీతి బట్టబయలవుతోంది. లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైంది. నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన రైతులు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతు పథకం విషయంపై గ్రామానికి చెందిన వంద మంది రైతులు జిల్లా



కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి గ్రామంలో జరిగిన అవినీతిపై జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన ముగ్గురు వ్యక్తులు, సచివాలయంలోని రైతులకు సంబంధించిన ఉద్యోగి, ముగ్గురు వాలంటీర్లు కౌలు రైతు పథకంలో అవినీతికి పాల్పడి సంవత్సరానికి రూ. 30 లక్షల రూపాయల చొప్పున ప్రజాధనం దుర్వినియోగం చేశారని తెలిపారు. మూడేళ్ల కాలంలో రైతులకు రైతు భరోసా కింద ఖాతాల్లో జమ కావాల్సిన కోటి రూపాయలు 250 మంది రైతుల వద్ద నుంచి స్వాహా చేశారని రైతులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. రైతుల భూములకు కౌలు రైతు కార్డులు సృష్టించి రెవెన్యూ, వ్యవసాయ శాఖ, వాలంటీర్లు అవినీతికి పాల్పడ్డారన్నారు. రైతులకు తెలియకుండానే నకిలీ కార్డులు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతు కార్డులు సృష్టించిన వారు భూములను కూడా తాకట్టు పెట్టి అమ్ముకునే పరిస్థితి ఉందని, రైతులకు న్యాయం చేయాలని వాపోయారు. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో కౌలు రైతు కార్డుల విషయంలో జరిగిన అక్రమాలు, అవినీతిపై తక్షణమే విచారణ చేస్తామని జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ రైతులకు హామీనిచ్చారు. ఇద్దరు అదికారులను నియమించి గ్రామంలో పూర్తి స్థాయిలో విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దోపిడి ప్రభుత్వాన్ని పారదోలుదాం



**విజయపురిసౌత్, డిసెంబరు 5 ప్రభాతవార్త:** పన్నుల రూపేణా రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్న ఈ దోపిడి ప్రభుత్వాన్ని పారదోలుదాం అని టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు. సోమవారం మాచర్ల మండలం సుబ్బారెడ్డిపాలెంలో జరిగిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యావసర సరుకులు ధరలు ఆకాశన్నంటడంతో సామాన్యుడు బతకడమే కష్టంగా మారిందన్నారు. అలాంటి సమయంలో కరెంట్, ఆర్టీసీ చార్జీలు పెంచడంతో పనికిమాలిన పన్నులు విధిస్తూ ఈ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. నవరత్నాల పేరుతో ప్రజలను దగా చేస్తుందన్నారు. ఒకరిద్దరకి మాత్రమే సంక్షేమ పథకాలిచ్చి నిబంధనల పేరిట చేతులు దులుపుకుంటుందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి సుపరిపాలన అందుతుందన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అవినీతి పాలన వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, గుండాల శ్రీను, బ్రహ్మయ్య, దాసు, వెంకయ్య, రాజకుమార్, సైదారావు, గోవిందయ్య, చిన శ్రీను, వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో అసోసియేషన్ గురజాల డివిజన్ అధ్యక్షునిగా ఖాజావలి

**గురజాల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో సోమవారం వీఆర్వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేదాంతరావు, సహాధ్యక్షుడు హుసేన్ ఆధ్వర్యాన అసోసియేషన్ డివిజన్ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఖాజావలి, సహాధ్యక్షునిగా ముక్కంటి, ఉపాధ్యక్షులుగా మొగిలి కృష్ణ ప్రసాద్, ప్రశాంతి, తండా మహ్మద్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా వెంకట సుబ్బారావు, సంయుక్త కార్యదర్శులుగా షేక్ మహ్మద్ జాని, సీతాకల్యాన్, రవికుమార్, కోశాధికారిగా దేవదాసు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి చిన గురవయ్య నూతన కమిటిని అభినందించారు.

# బీసీలపై దాడులు తగదు



**మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** బీసీలు లేకుంటే ప్రభుత్వాలు లేవని, ప్రభుత్వాల ఏర్పాటులో బీసీలే కీలకపాత్ర పోషిస్తున్నారని, అటువంటి బీసీలపై దాడులు తగవని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ సైదులు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 65 శాతం ఉన్న బీసీలపై దాష్టికాలు తగవన్నారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందుతున్న సమయంలో ఇలాంటి సంఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తాయన్నారు. ప్రభుత్వానికి వెన్నుముకగా నిలిచే బీసీలను చిన్నచూపు చూడవద్దన్నారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులను అడ్డుకోవద్దని, లేకుంటే బీసీలంతా ఏకమై ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సి వస్తుందని సైదులు అన్నారు.

# వైసీపీ జయహో బీసీ మహాసభను విజయవంతం చేయండి

## వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి



**మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ మహాసభను విజయవంతం చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. ఈ మహాసభకు బీసీలు అధికంగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తురకా కిషోర్, కామనబోయిన కోటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధికి కృషి చేద్దాం

## ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్

**మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** గ్రామాలాభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీజీ శిక్షణా తరగతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ఢిల్లీ మున్సిపాలిటీలో ఇక ఆమ్ ఆద్మీపాలన!

## 155నుంచి 175 వరకూ వస్తాయని ఎగ్జిట్‌పోల్‌సర్వేలు

**న్యూఢిల్లీ, డిసెంబరు5:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ మెజార్టీస్థానాలు కైవసం చేసుకుంటుందని ముందస్తు పోల్‌సర్వేలు స్పష్టంచేస్తున్నాయి. మొత్తం 250 వార్డులు మున్సిపల్‌కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిడి)లో ఉంటే పోల్‌సర్వేల ప్రకారం ఆప్ 155 స్థానాలు దక్కించుకుంటుందని అంచనా. ఆప్ 149నుంచి 171 వార్డులరకూ గెలుచుకుంటుందని వివిధ సంస్థలు ప్రకటించాయి. ఆజ్‌తక్, టైమ్స్‌నౌ సర్వేలు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ పార్టీ 146 నుంచి 156 స్థానాలవరకూ గెలుస్తుందని అంచనావేసింది. ఆజ్‌తక్ సగటున బిజెపి 69 నుంచి 91 వార్డులు గెలుస్తుందని, టైమ్స్‌నౌ సర్వేలో బిజెపి 84 నుంచి94స్థానాలు గెలుస్తుందని తేల్చింది. న్యూస్‌ఎక్స్ పోల్‌సర్వే ప్రకారం ఆప్ 159నుంచి 175 స్థానాలు గెలుచుకోగలదని తెలిపింది. బిజెపికి 70నుంచి ,92 స్థానాలవరకూ వస్తాయి. మొత్తం మూడుఛానళ్ల ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్‌కు పది లేదా అంతకంటే తక్కువ వార్డులే లభిస్తాయని తేల్చాయి.




గడచిన 15 ఏళ్లగా బిజెపి అధీనంలో ఉన్న ఎంసిడి ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ చేతుల్లోకి వస్తోంది. కేజ్రీవాల్‌ప్రచారం ఆయన ఇచ్చిన హామీలు వంటివి మంచి ఫలితాలిచ్చాయి. అంతేకాకుండా అవినీతిని సమూలంగా నిర్మూలిస్తామన్న హామీలు కూడా జనంలోకి బలంగా చొచ్చుకుపోయాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు నిజం అయితే ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ ఎన్నికల్లో శక్తివంతమైన పార్టీగా నిలుస్తుంది. కేంద్రంలోని బిజెపి మంత్రులు, ఇతర ప్రముఖులందరినీ ప్రచారానికి పంపినా ఆప్‌కే ప్రజలు ఓటేసారని రుజువు అవుతుంది. ఢిల్లీ స్థానిక ఎన్నికలను జాతీయ అంశాలతోముడిపెట్టింది. ప్రధానిమోడీ అందరికీ అభివృద్ధిసందేశం ఢిల్లీ ప్రజల ముంగిట్లోకి వెళ్లలేదు. అంతేకాకుండా ఆప్ ఆదరణను కూడా అడ్డుకోలేకపోయింది.

ఆప్ ఇపుడు ఢిల్లీ రాష్ట్రప్రభుత్వం, మున్సిపాలిటీని కూడా నియంత్రించేందుకు సిద్ధం అవుతోంది. ప్రాథమిక మౌలికవనరులప్రాజెక్టులను మరింతగాచేపట్టేందుకు ఆప్ ముందుకువస్తోంది.

ఎంసిడిని గతంలో మూడు జోన్లుగా విభజించారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు జోన్లుగా విభజించారు. ఎన్నికలకు ముందే ఒకే సంస్థగా మొత్తంమూడు జోన్లను విలీనంచేసారు.




# ఎన్నికలపై బిజెపి 'ముందస్తు' వ్యూహం

## జాతీయ సమావేశాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** బిజెపి జాతీయ పదాధికారుల సమావేశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలో ప్రారంభించారు. ఈ నెల 5,6 తేదీల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో జరుగుతున్న ఈ సమావేశాలకు అన్ని రాష్ట్రాల అధ్యక్షులు, పదాధికారులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, రాష్ట్రాల ఇంచార్జ్‌లు హాజరయ్యారు. ప్రజా సంగ్రామ యాత్రలో ఉండటంతో బండి సంజయ్ ఈ సమావేశాలకు హాజరు కాలేకపోయారు. కాగా, తెలుగు రాష్ట్రాల నుంచి పురంధేశ్వరి, డికె అరుణ, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, సత్యకుమార్, మురళీధరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, సోమూ వీర్రాజు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. గుజరాత్ ఎన్నికలు ముగియడంతో..వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే తెలంగాణ, కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కమలనాథులు ఫోకస్ చేయనున్నారు. ఎన్నికల కోసం అను సరించాల్సిన వ్యూహం, ఎత్తుగడలపై చర్చించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని ప్రత్యేక పరిస్థితులపై స్థానిక నేతలు సమర్పించే నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణలాంటి ప్రాంతీయ సెంటిమెంట్లు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేగాక 2024 లోక్‌సభ ఎన్నికల వరకెల్లా పార్టీని మరింత పటిష్టంగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు అనుసరించాల్సిన జాతీయ వ్యూహంపైనా ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తగినంత ప్రభావం చూపని రాష్ట్రాల్లో సంస్థాగతంగా ఎలా చొచ్చుకు వెళ్లాలిలాంటి అంశాలపైనా చర్చించ నున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయా రాష్ట్రాల పార్టీ ఇంచార్జ్‌లతోపాటు కేంద్ర మంత్రులు, ఎంపీల నుంచి ఇందుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్‌ను బిజెపి అధిష్ఠానం ఎప్పటికపుడు తీసుకుంటూనే ఉందన్నది గమనార్హం. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంత శత్రుత్వ భావం ఇక్కడి అధికార టిఆర్‌ఎస్‌కూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి మధ్య నెలకొన్న దృష్ట్యా ఈ సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొన్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితకు సిబిఐ ఇటీవలే నోటీసు జారీ చేసింది. మరోవైపు టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు లాక్కునేందుకు ఎర వేశారంటూ బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు తెలంగాణ పోలీసుల ఆధ్వర్యంలోని సిట్ నోటీస్ జారీ చేసింది. దాంతో, ఈ రెండు పార్టీల మధ్య వైరం ముదురుతోందన్న భావన కలుగుతోంది. ఇంత జరుగుతున్నా ఇదంతా టిఆర్‌ఎస్, బిజెపిలు కలిసి ఆడుతున్న డ్రామా అంటూ కాంగ్రెస్ విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో వేళ్లూనుకోవడం తేలికేమీ కాదని టిఆర్‌ఎస్‌పై గట్టిగా పోరాడటంతో పాటు తెలంగాణ సెంటిమెంట్‌కు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పార్టీనే ఇక్కడి ప్రజలు ఆదరిస్తారని స్థానిక నేతలు తమ పార్టీ అధిష్ఠానానికి ఇప్పటికే ఫీడ్‌బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## కత్తితో బెదరించి తల్లీ కూతుళ్లపై లైంగిక దాడి

**చెన్నై, డిసెంబరు 5:** తల్లీకుమార్తె ఇరువురినీ బెదిరించి ఇద్దరిపైనా లైంగిక దాడికి పాల్పడిన ఒక గంజాయి వ్యాపారిని పోలీసులు అరెస్టు చేసారు. రాణిపేట జిల్లా ఆర్కాట్ మాసపేటకు చెందిన భాస్కర్ గంజాయి వ్యాపారి, భార్య దుర్గ అదే ప్రాంతంలో వివాహిత ఒకరు భర్తతో విడిపోయి తన 17 ఏళ్లకుమార్తెతో కలిసి ఉంటోంది. ఈమె ఆర్కాట్‌లోని ఓ షూకంపెనీలో పనిచేస్తుండగా కుమార్తె ప్లస్‌టు చదువుతోంది. భాస్కర్‌భార్య దుర్గగకు ఆమహిళతో అప్పుడప్పుడూ ఘర్షణలు జరిగేవి. కొద్దినెలల క్రితం భాస్కర్ గంజాయి కేసులో అరెస్టు అయి వేలూరుజైలులో ఉన్నాడు. గత వారంజైలునుంచి విడుదలయ్యాడు. భాస్కర్ భార్యతో కలిసి మహిళ ఇంటికి వెళ్లాడు. దుర్గ బయటినుంచి తలుపు తాళంవేసి నిలుచుంది. భాస్కర్ మహిళను భాత్‌రూమ్‌లోకి తోసి బయట తలుపువేసి ఆమె కుమార్తెను కత్తితో బెదిరించి అత్యాచారంచేసాడు. నగ్నంగా నిలబెట్టి సెల్‌ఫోన్‌లో ఫోటోలు విడియోలు తీసాడు. ఆ తర్వాత బాత్‌రూమ్‌లో ఉన్న వివాహితను కూడా కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయం చెబితే ఇద్దరినీ చంపేస్తానని బెదిరించాడు. తరచూ విడియో చూపించి మహిళను బెదిరించి లైంగిక దాడికి పాల్పడేవాడు. మనస్తాపానికి గురైన మహిళ శనివారం రాణిపేట మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. పోలీసులు పోక్సో చట్టం కింద భాస్కర్‌తోపాటు ఆతని భార్యపైనా కేసునమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.



# సెనెగల్ పార్లమెంట్‌లో కుర్చీలు విసురుకున్న ఎంపిలు

**డకార్, డిసెంబర్ 5:** సెనెగల్ పార్లమెంట్‌లో ఎంపీల ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. ఒకరిపైకి ఒకరు కుర్చీలు విసురుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయింది. సెనెగల్ ప్రతిపక్షపార్టీ నేత మస్సాట సాంబ్.. అధికార పక్షం పార్లమెంట్ సభ్యురాలు అమీ నదియేను తొలుత చెంపదెబ్బ కొట్టారు. దాంతో, పార్లమెంట్‌లో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొన్నది. అమీ అక్కడే ఉన్న కుర్చీ తీసుకొని సాంబ్‌వైపు విసిరారు. దాంతో, మరికొందరు సభ్యులు వీరిద్దరినీ దూరంగా జరిపేందుకు యత్నించారు. ఈ ఘటనపై ఇరుపక్షాలు దూషించుకున్నాయి. ఆ తర్వాత సభ వాయిదా పడింది. ప్రస్తుత దేశాధ్యక్షుడు మ్యాకీ సాల్‌కు మూడోసారి పదవి కట్టబెట్టేందుకు ఓ ఆధ్యాత్మిక గురువు వ్యతిరేకంగా ఉన్నారు. ఎంపి అమీ దీనిని తప్పు పట్టారు. ఆమె వైఖరిపై ప్రతిపక్ష నేత మస్సాట అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన అమీ ముసిముసిగా నవ్వుతూ ఆయణ్ని వెక్కిరించారు. దాంతో, మస్సాట ఆగ్రహంతో ఆమె చెంపపై కొట్టారు. ఆ దేశంలో ఈ ఏడాది జులై నుంచే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఆ నెలలో జరిగిన ఓ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోవడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని పరిశీలకులు చెబుతున్నారు. ఆ దేశ అధ్యక్షుడి ఎన్నిక 2024లో జరగనున్నది.

## లూడో లో తనను తానే పణంగా పెట్టుకుని ఓడిపోయిన మహిళ!

**లక్నో, డిసెంబరు 5:** ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడిన కొందరు ఎంతదూరమైనా వెళ్తున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో జూదం ఆడేవాళ్లు తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఓ మహిళ జూదానికి అలవాటుపడింది. డబ్బులు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తనను తానే పణంగా పెట్టుకుని తన యజమాని వద్ద మరోసారి పందెం కట్టింది. అందులో ఓడిపోయి భర్తకు వదిలేసి అతనికి దగ్గరకు వెళ్లిపోవాల్సి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో పనిచేస్తున్న తన భర్త పంపిన డబ్బుతో రేణు అనే మహిళ జూదం ఆడేది. లూడో గేమ్‌కు బానిసైన ఆమె తన ఇంటి యజమానితో రోజూ ఆట ఆడేది. ఓ రోజు ఇద్దరూ ఆటలు ఆడుతూ బెట్టింగ్‌లు కడుతున్నప్పుడు ఆ మహిళ తన వద్ద ఉన్న డబ్బు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తననే పణంగా పెట్టుకుంది. అందులో కూడా ఓడిపోయింది. ఈ విషయాన్ని రేణు తన భర్తకు ఫోన్ చేసి జరిగిన మొత్తం చెప్పింది. ఆమె భర్త ప్రతాప్‌గఢ్‌కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనను వివరిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. తాను దేవ్‌కలిలో అద్దె ఇంట్లో ఉండేవాడినని రేణు భర్త పేర్కొన్నాడు. ఆరు నెలల క్రితం, అతను జైపూర్‌కు పని కోసం వెళ్లి తన భార్యకు డబ్బు పంపిస్తూనే ఉన్నాడు. ఆ మొత్తాన్ని రేణు జూదం కోసం ఉపయోగించింది. డబ్బు అయిపోయిన తర్వాత ఆమె లూడోలో పందెం కాసి తనను తాను కోల్పోయింది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మహిళ ఇప్పుడు ఇంటి యజమానితో కలిసి జీవిస్తోంది.



## విరామం లేకుండా పనిచేస్తున్నా విశ్రాంతి తీసుకోవాలని కోరిన సోదరుడు

### ప్రధానిమోడీతో సోదరుడు సోమాభాయ్‌మోడీ

**గాంధీనగర్, డిసెంబరు5:** గుజరాత్‌లో నేడు, రెండో, చివరి దశ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్రమోడీ అహ్మదాబాద్ లోని రాణిప్ ప్రాంతంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రధాని సోదరుడు సోమాభాయ్ మోడీ సైతం అదే పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. అనంతరం ఆయన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఆదివారం ప్రధాని మోడీ తమతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుని భావోద్వేగులయ్యారు. దేశం విరామం లేకుండా పనిచేస్తున్న నేపథ్యంలో కాస్త విశ్రాంతి కూడా తీసుకోవాలని సోదరుడిని కోరాను అని సోమాభాయ్ ఈ సందర్భంగా వెల్లడించారు. 2014 నుంచి జాతీయస్థాయిలో జరుగుతోన్న అభివృద్ధిని దేశ ప్రజలు విస్మరించలేరని, దాని ఆధారంగానే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులు ఓటేస్తారని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే ప్రజలంతా బాధ్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా గుజరాత్ తుది విడత పోలింగ్ వేళ ప్రధాని నరేంద్రమోడీ తన కుటుంబ సభ్యులను కలుసుకున్న విషయం తెలిసిందే. గాంధీనగర్‌లోని రైసన్ ప్రాంతంలో ఉంటున్న తన తల్లి హీరాబెన్ మోడీ నివాసానికి వెళ్లి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడారు.

## భారత్ జోడో యాత్రలో అనూహ్య పరిణామం

### రాహుల్‌తో కలిసి నృత్యం చేసిన గెహ్లాట్, సచిన్ పైలట్!

**ఝులావర్,డిసెంబర్ 5 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం సాయంత్రం మధ్యప్రదేశ్ నుంచి రాజస్థాన్ చేరుకుంది. ఈ యాత్ర సందర్భంగా రాజస్థాన్‌లో అనూహ్య పరిణామం జరిగింది. ఒకరికొకరు ఉప్పు, నిప్పుగా ఉండే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ ఝులావర్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో ఒకే వేదికపై కనిపించారు. వేదికపై గిరిజన నృత్య కళాకారులతో కలిసి రాహుల్ నృత్యం చేస్తుండగా, ఆయనతో వీరిద్దరూ కాలు కదిపారు. ఆ సమయంలో రాజస్థాన్‌కు చెందిన మరో కీలక నేత కమల్‌నాథ్ కూడా వేదికపై ఉన్నారు. రాహుల్ రాజస్థాన్ చేరుకోకముందు అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మద్దతుదారుల మధ్య ఆ రాష్ట్రంలో పోస్టర్ యుద్ధం జరిగింది.



ఇరువురు నేతల మద్దతుదారులు పోటాపోటీగా పోస్టర్లు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల ఎఐసిసి అధ్యక్ష స్థానానికి ఎన్నిక నిర్వహిస్తున్న సమయంలో ఇరు వర్గాల మధ్య విభేదాలు మరోసారి రచ్చకెక్కిన విషయం తెలిసిందే. గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్షుడైతే పైలట్‌ను ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలని ఆ పార్టీ అధిష్ఠానం యోచించినట్లుగా వార్తలొచ్చాయి. దాంతో, గెహ్లాట్ వర్గం అందుకు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. గెహ్లాట్‌ను ముఖ్యమంత్రిగా కొనసాగించాల్సిందేనని వారు పట్టుపట్టారు. ఒక వ్యక్తికి ఒకటే పదవి అన్న నిబంధనను ఆ సందర్భంగా రాహుల్ గుర్తు చేయడంతో గెహ్లాట్ వర్గం కంగారు పడింది. పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయకుండా ఒత్తిడి చేసింది. పైలట్‌ను సిఎంను చేస్తానంటే తాము రాజీనామా చేస్తామని 90మందికిపూగా ఎమ్మెల్యేలు బెదిరించారు. అందుకు సంబంధించిన వాదోపవాదాలు జరుగుతుండగానే గెహ్లాట్ ఎఐసిసి అధ్యక్ష ఎన్నికకు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దాంతో, గెహ్లాట్, పైలట్ వర్గీయుల మధ్య విభేదాలు తాత్కాలికంగా సద్దుమణిగాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 224

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,618

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 224 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,618 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,554 మంది కోలుకోగా 4434 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,630కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,977కి చేరగా, 79,87,277 మంది వరకు కోలు కున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,658కి చేరింది. అందులో 67,53,573 మంది కోలుకున్నారు.

# రెండోవిడత గుజరాత్‌లో 58.7%పోలింగ్

## మోడీ,అమిత్‌షా సహా ఓట్లువేసిన ప్రముఖులు

**అహ్మదాబాద్, డిసెంబరు 5:** గుజరాత్ అసెంబ్లీకి రెండో విడతగాసోమవారం జరిగిన పోలింగ్‌లో 58.7శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 93 సీట్లకుగాను రెండోవిడత సోమవారంపోలింగ్‌జరిగింది. రాష్ట్రంలోని అహ్మదాబాద్; వదోదర, ఉత్తర, మధ్య ప్రాంతంలోని 14జిల్లాలపరిధిలోని నియోజకవర్గాల్లో ఈ పోలింగ్‌జరిగింది. 2.5 కోట్లమంది ఓటర్లు ఈ పోలింగ్‌లోపాల్గొన్నారు. మొత్తం 833 మంది అభ్యర్థులు ఈ పోటీలో ఉన్నారు. వీరిలో అనేక మంది ప్రముఖులు కూడా ఉన్నారు. మొదటి దశలో 63.3శాతం ఓటింగ్‌ఝరిగిన గుజరాత్‌లో దక్షిణగుజరాత్; సౌరాష్ట్రల్లో పోలింగ్ ఆశాజనకంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటలవరకూ అందిన సమాచారం మేరకు 58.7శాతం నమోదయింది. పోలింగ్ గడువుముగిసాక క్యూలో నిలుచున్న ఓటర్లతోకలుపుకుంటే పోలింగ్‌శాతం మరికొంత పెరుగుతుందని అంచనా. ప్రముఖుల్లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఘట్‌లోడియా స్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఒబిసి నేత అల్పేష్‌ఠాకూర్, పటీదార్‌కోటా ఉద్యమనేత హార్ధిక్‌పటేల్, దళిత హక్కులనేత జిగ్నేష్ మేవాని వంటిప్రముఖులు ఈ పోటీలో ఉన్నారు. ప్రధాని నరేంద్రమోడీ రెండోదశ పోలింగ్‌లో క్యూలో నిలుచుని ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం రెండుదశలకుగాను రాష్ట్రంలో 51,782 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేసారు.



మోడీ ఓటుహక్కుసందర్భంగా నిర్వహించిన నడకను రోడ్‌షోగానే కాంగ్రెస్ విమర్శించింది. ఎన్నికల సంఘంవద్ద తాము ఫిర్యాదుచేస్తామని, మోడీ, అమిత్‌షాలు ఓటర్లకు అభివాదం తెలుపుతూ వచ్చారని, ఇదికూడా ఎన్నికల నియమావళిని ఉల్లంగించి నట్లేనని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ సిఎం అభ్యర్థి ఇసుదాన్ గాద్వి తన ఓటును అహ్మదాబాద్‌లో వినియోగించుకున్నారు. తమ పార్టీ వందసీట్లకు పైగా గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ప్రధానిమోడీ తల్లి హీరాబెన్‌మోడీ కూడా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాయసన్ ప్రైమరీ స్కూలులో తన ఓటువేసారు. అంతకుముందు మోడీ ఆయన తల్లిని నివాసంలోకలిసారు. ఇక కేంద్ర మంత్రి అమిత్‌షా తన ఓటును అహ్మదాబాద్‌లో వేసారు. మొదటిసారి ఓటర్లు ఎక్కువమంది పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అమిత్‌షా తన కుటుంబసభ్యులతోకలిసి వచ్చారు. వారిలో బిసిసిఐ కార్యదర్శి జైషాకూడా ఉన్నారు. ఎఎంసి సబ్‌జోనల్ కార్యాలయంలోని పోలింగ్ బూత్‌లో వారు ఓట్లువేసారు. సిఎం అభ్యర్థి భూపేంద్రపటేల్, గవర్నర్ ఆనందిబెన్‌లు కూడా పోలింగ్‌లోపాల్గొన్నారు. సిఎం షిలాజ్ అనుపమ్‌స్కూలులో ఓటువేస్తే గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌కూడా ఇదే ప్రాంతంలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి హార్ధిక్‌పటేల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపి 150కుపైగా సీట్లు గెలుస్తుందని ప్రకటించారు.

## లాలూ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సక్సెస్



**పాట్నా,డిసెంబర్ 5:** ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్‌కు కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగినట్లు ఆయన కుటుంబసభ్యులు వెల్లడించారు. లాలూకు సోమవారం సింగపూర్‌లో ఈ శస్త్ర చికిత్స జరిగింది. లాలూకు ఆయన పెద్ద కూతురు రోహిణి ఆచార్య కిడ్నీ దానం చేశారు. వీరిద్దరూ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ ట్విటర్ ద్వారా తెలిపారు. తమ నాన్నగారిని ఆపరేషన్ థియేటర్ నుంచి ఐసియుకు షిఫ్ట్ చేశారని తేజస్వీ తెలిపారు. ఆస్పత్రిలో లాలూ ఉన్న వీడియోను కూడా తేజస్వీ ట్వీట్ చేశారు. కొన్నిరోజులుగా లాలూతోనే తేజస్వీ సింగపూర్‌లో ఉంటున్నారు. లాలూ క్షేమం కోసం ప్రార్థనలు చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని తేజస్వీ ట్విటర్‌లో పేర్కొన్నారు. పాట్నాసహా బీహార్‌లోని పలు ఆలయాల్లో లాలూ క్షేమం కోరుతూ ఆయన అభిమానులు సామూహిక ప్రార్థనలు చేశారు. సింగపూర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను వివాహమాడి అక్కడే స్థిరపడిన లాలూ కుమార్తె రోహిణి తన కిడ్నీని తండ్రికి దానం చేయడానికి ముందుకు వచ్చి అందరి ప్రశంసలూ అందుకున్నారు. తన తండ్రి ఎందరికో ఆదర్శమని, ఆయన కోసం తాను ఏది చేయడానికైనా సిద్ధమని ఆమె ప్రకటించారు. కిడ్నీ మార్పిడికి ముందు రెడీ టు రాక్ అండ్ రోల్..విష్ మీ గుడ్ లక్ అంటూ రోహిణి ట్వీట్ చేశారు. ఆస్పత్రిలో తన తండ్రితో దిగిన ఫోటోను షేర్ చేశారు.



## జర్మనీలో భారతీయులకు విద్యా, ఉద్యోగాలు మరింత సులువు

### ఆ దేశ విదేశాంగ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్

**బెర్లిన్, డిసెంబరు5:** భవిష్యత్తులో జర్మనీలో విద్యా, పరిశోధనలు, ఉద్యోగాలు చేయడం భారతీయులకు మరింత సులువకానుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్ పేర్కొన్నారు. ఆమె రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్ చేరుకొన్నారు. ఈ సందర్భంగా బేర్‌బాక్ మాట్లాడుతూ భారత్‌తో ద్వైపాక్షిక మొబిలిటీ అగ్రిమెంట్‌పై సంతకం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందంతో ఇరు దేశాల ప్రజల రాకపోకలు మరింత సులువు అవుతాయని వెల్లడించారు. భారత్ సందర్శన అంటే ప్రపంచంలో ఆరోవంతును చూసినట్లే అని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోగా భారత్ జనాభా చైనాను దాటేస్తుందన్నారు. ఇండో, పసిఫిక్ ప్రాంతంలో 21వ శతాబ్దంలో అంతర్జాతీయ విధానాలపై భారత్ స్పష్టమైన ముద్ర వేస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ 40 కోట్ల మంది ప్రజలను గత 15 ఏళ్లలో పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిందని, ఈ సంఖ్య ఐరోపా సమాఖ్య జనాభాతో సమానమన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యతలపై అన్నాలేనా స్పందిస్తూ ప్రపంచవ్యాప్తంగా కీలక పాత్ర పోషించడానికి భారత్ సిద్ధమైంది. ఈ విషయాన్ని బాలీలో జరిగిన జి20 సదస్సులో భారత్ చూపించింది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధాన్ని జి20 వ్యతిరేకించడంలో అద్భుత పాత్ర పోషించింది.

## 65 కోట్లు దాటేసిన ప్రపంచకరోనా కేసులు

# 66.46 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, డిసెంబరు 5: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు 65 కోట్లు దాటేసాయి. సోమవారం నాటికి 65 కోట్ల లక్షా 26వేల 734 మందికి కరోనాసోకి 66.46,993 మంది చనిపోయినట్లు తేలింది. మరో 37,068 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.63 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.93కోట్లమందికికరోనాసోకి వారిలో 19.64 లక్షలమందిచనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.17 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.94కోట్లమందికిపైగ ఆకరోనా బాధితులుంటే వారిలో 15.65 లక్షలమంది చనిపోయారు. మరో 8717 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20 కోట్లమందికి కరోనాసోకి 15 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.09 కోట్లవరకూ ఉన్నాయి. మరో 77.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.54 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,13 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,122 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 4,35,326 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.31కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 22,399 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,21,337 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.

## భవన నిర్మాణాలు, కూల్చివేతలపై ఢిల్లీలో మరోసారి నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకున్నది. రాజధాని పరిధిలో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాత్కాలిక నిషేధం విధించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధం అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, అత్యవసర ప్రాజెక్టుల నిర్మాణాలకు మినహాయింపు ఇచ్చారు. గత నెలలో రాజధాని ప్రాంతంలో గాలి స్వచ్ఛత రికార్డుస్థాయిలో క్షీణించింది. దాంతో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం విధించాలని కేంద్ర ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ ఢిల్లీలోని అధికారులకు సూచించింది.

దానిని అమలు చేయడంతో రోజుల వ్యవధిలోనే గాలి నాణ్యత మెరుగుపడటం గమనార్హం. అయితే, ఆ తర్వాత ఆ నిబంధనలను తొలగించారు. దాంతో, తిరిగి గాలి నాణ్యత క్షీణించింది. ఈ నేపథ్యంలోనే భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాజాగా నిషేధం విధించారు.

### బిసి మహాసభ సందర్భంగా

# బెజవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

## రేపు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు

**విజయవాడ క్రైం,డిసెంబరు 5,ప్రభాతవార్త** ఈ నెల 7న ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే బిసి మహాసభ కార్యక్రమం సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చే వాహనాలను మళ్ళించనున్నామని విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.

హైదరాబాద్ నుండి విశాఖపట్నం,విశాఖ నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళే భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్లింపులు:

+వాహనాలను ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు,మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించ బడతాయని స్పష్టం చేశారు.



విశాఖ నుండి చెన్నై,చెన్నై నుండి విశాఖ వైపుకు భారీ, మధ్యతరహా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+వాహనాలను హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ, పామర్రు, అవనిగడ్డ, రేపల్లె,బాపట్ల, చీరాల, త్రోవగుంట, ఒంటోలు జిల్లాల మీదుగా ఇరువైపులా మళ్ళించనున్నామన్నారు. గుంటూరు నుండి విశాఖ,విశాఖ నుండి గుంటూరు వైపుకు భారీ,మధ్య తరగతి వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను బుడంపాడు వద్ద,తెనాలి,వేమూరు,కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖకు ఇరువైపులా మళ్ళిస్తామన్నారు.

చెన్నై నుండి హైదరాబాద్,హైదరాబాద్ నుండి చెన్నై వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకలు:

చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు వెళే వాహనాలు మేదరమెట్ల,అద్దంకి,పిడుగురాళ్ళ,నడకుడి,మిర్యాలగూడ,నల్గొండ,నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళాలని పేర్కొన్నారు.

బెజవాడలో వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగు,మహానాడు జంక్షన్,నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లై ఓవర్ మీదుగా,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్ నుండి పియన్‌బిఎస్‌కు వెళ్ళాలని తెలిపారు.

+మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు తాడిగడప నుండి 100 అడుగుల రోడ్డు,ఎనికేపాడు,ప్రసాదంపాడు,రామవరప్పాడు రింగు,మహానాడు జంక్షన్,నోవోటెల్ హోటల్ వద్ద బెంజి సర్కిలు పాత ఫ్లై ఓవర్ మీదుగా స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్ నుండి పియన్‌బియస్‌కు వెళ్ళాలని తెలిపారు.

+పియన్‌బియస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు,పిసిఆర్ జంక్షన్,ప్రకాశం విగ్రహం జంక్షన్,కుడివైపుకు తిరిగి,పాత గవర్నమెంట్ ఆస్పత్రి రోడ్డు,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డులో సీతన్నపేట సిగ్నల్ జంక్షన్ వద్ద నుండి బిఆర్టీస్ రోడ్డులో శారద కళాశాల జంక్షన్,ఫుడ్ జంక్షన్,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలని తెలిపారు.

+పియన్‌బిఎస్ నుండి మచిలీపట్నం,గుడివాడ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్ ఆర్టీసి వై జంక్షన్,చల్లపల్లి బంగ్లా,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,రామవరప్పాడు రింగ్ వద్ద నుండి ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు.

+బెంజి సర్కిల్ నుండి బందరు రోడ్డు మీదాఉగా పిసిఆర్ వైపుకు వెళ్ళే ఆర్టీసి సిటీ బస్సులు బెంజి సర్కిల్ నుండి ఫకీరుగూడెం జంక్షన్,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్,పియన్‌బియస్‌కు చేరుకోవాలన్నారు.

+పియన్‌బిస్ సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహీంపట్నం వెళ్ళే సిటీ బస్సులు పియన్‌బియస్ మధ్య గేటు నెం.5 నుండి రాజీవ్ గాంధీ పార్కు,కనకదుర్గా ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహీంపట్నం వైపుకు వెళ్ళాలని తెలిపారు.

+బెంజి సర్కిల నుండి బందరు రోడ్డుపై పోలీస్ కంట్రోల్ రూం వరకు,పోలీస్ కంట్రోల్ రూం నునండి బెంజి సర్కిల్ వరకు బిసి గర్జనకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన ఇతర వాహనాలను అనుమతించమని, రూట్ నెం.5లో బిసి మహాసభకు వచ్చే వాహనాలను మాత్రమే అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.

+విజయవాడ ఏలూరు రోడ్డు సీతారామపురం సిగ్నల్ జంక్షన్(దీప్తి జంక్షన్) నుండి ఆర్‌టిఏ జంక్షన్ వరకు (ఈట్ స్ట్రీట్ వైపుకు) బిసి మహాసభకు వచ్చే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు.

+విజయవాడ శిఖామణి సెంటర్ నుండి చుట్టుగుంట సెంటరు,వాటర్ ట్యాంక్ రోడ్డు లోనికి బందరు రోడ్డు వైపుకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని పేర్కొన్నారు.

పార్కింగ్ వివరాలు:

+మంత్రులు,యంపిలు,యంఎల్‌ఏలు,యంయల్‌సిలు,బిసి కార్పొరేషన్ చైర్మన్ల కార్లు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలని,ఎన్టీఆర్ జిల్లా,కృష్ణాజిల్లా నుండి వచ్చే బస్సులు పిడబ్ల్యుడి గ్రౌండ్‌లోను,గుంటూరు,పల్నాడు,బాపట్ల,ప్రకాశం,పొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి,చిత్తూరు,అన్నమయ్య,వైఎస్ఆర్,నంద్యాల జిల్లాల నుండి వచ్చే బస్సులు సిద్ధార్థ పబ్లిక్ స్కూలు గ్రౌండ్ లోను,కర్నూలు,అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల నుండి వచ్చే బస్సులు సిద్ధార్థ మేనేజ్‌మెంట్ గ్రౌండ్ లోను,పార్వతీపురం,మన్యం,అల్లూరి సీతారామరాజు,విశాఖ,అనకాపల్లి,కాకినాడ,తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ,పశ్చిమ గోదావరి,ఏలూరు జిల్లాల నుండి వచ్చే బస్సులు బిఆర్‌టిఎస్ రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

+మంత్రులు,యంపిలు,యంయల్‌ఏలు,యంయల్‌సిలు,బిసి కార్పొరేషన్ చైర్మన్ల కార్లు ఇందిరా గాంధి స్టేటడియం ఎదురుగా ఉన్న పోలీస్ గ్రౌండ్‌లో పార్కింగ్ సదుపాయాన్ని కల్పించామని, పోలీస్ కమీషనర్ కార్యాలయం సమీపంలోని సిఎస్ఐ చర్చిలో కూడ పార్కింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు.

+హైదరాబాదు నుండి వచ్చే కార్యకర్తలు బస్సులు,ఆటోలు కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా వచ్చి పియన్‌బియస్,కృష్ణలంక పోలీస్‌స్టేషన్,బందరు కాలువ వంతెన దాటిన తర్వాత బందర్ లాకుల సెంటర్,రాఘవయ్య పార్కు జంక్షన్,డిసిపి బంగ్లా,స్టేట్ గెస్ట్ హౌస్ మధ్యలో దిగి,వారి వాహనాలను స్వరాజ్య మైదానంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

+మచిలీపట్నం,గుడివాడ వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు బెంజి సర్కిలు,బందరు రోడ్,డివి మేనార్ జంక్షన్,వెటర్నరీ జంక్షన్,దండమూరి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం వద్ద కార్యకర్తలను దింపి, బస్సులను స్వరాజ్య మైదానంలో పార్కు చేసుకోవాలని తెలిపారు.

+గుంటూరు వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు కనకదుర్గా వారధి,నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిలు నుండి ఎడమ వైపుకు బందర్ రోడ్ లోకి ప్రవేశించి వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి వారి వాహనాలను నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిలు,నిర్మలా జంక్షన్,పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్,సిద్ధార్థ పబ్లిక్ స్కూలు గ్రౌండ్ నందు పార్కు చేసుకోవాలన్నారు.

+గుంటూరు వైపు నుండి వచ్చే కార్యకర్తల బస్సులు కనకదుర్గా వారధి,నేతాజీ బ్రిడ్జి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజిసర్కిల్ నుండి ఎడమ వైపుకు తిరిగి బందరు రోడ్ లోకి ప్రవేశించి వెటర్నరీ జంక్షన్ వరకు వచ్చి అక్కడ దిగి కుడి వైపుకు తిరిగి బందర్ రోడ్‌లో పివిపి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి ఆర్ఆర్ దర్బార్ వద్ద కుడి వైపుకు తిరిగి సిద్ధార్థ పబ్లిక్ స్కూలులో పార్కు చేసుకోవాలన్నారు.

+విశాఖ వైపు నుండి వచ్చే బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా పడవల రేవు,చుట్టుగుంట,దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి,పుష్పహోటల్,రెడ్ సర్కిల్,శిఖామణి సెంటర్ మధ్యలో స్టేడియం గేటు నెం.5 వద్ద వాహనాలను దిగి,వారి వాహనాలను శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి మెట్రో జంక్షన్,చుట్టుగుంట పడవల రేవు,గుణదల,ఇయస్ఐ రోడ్డు కటింగ్ వద్ద యు టర్న్ తీసుకొని ఇయస్ఐ బస్టాప్ వద్ద ఎడమకు తిరిగి డెంటల్ కాలేజి రోడ్డు,లయోలా కళాశాల మెయిన్ గేటు నుండి కళాశాల మైదానంలో పార్కు చేసుకోవాలన్నారు.

+తూర్పు,పశ్చిమ గోదావరి వైపు నుండి వచ్చే బస్సులు రామవరప్పాడు రింగ్ వద్ద కుడి వైపుకు తిరిగి గుణదల మీదుగా పడవల రేవు,చుట్టుగుంట దీప్తి జంక్షన్ వద్ద ఎడమ వైపుకు తిరిగి పుష్పహోటల్,రెడ్ సర్కిల్,శిఖామణి సెంటరు మధ్యలో స్టేడియం గేట్-5 వద్ద వాహనాలు దిగి,వారి వాహనాలను శిఖామణి సెంటరు వద్ద ఎడమకు తిరిగి మెట్రో జంక్షన్,చుట్టుగుంట,అల్లూరి సీతారామరాజు వంతెన,గులాబీతోట టర్నింగ్,మధురానగర్ జంక్షన్ వద్ద బిఆర్టీయస్ రోడ్డులో పార్కు చేసుకోవాలన్నారు.

+108 అంబులెన్స్,ఇతర అత్యవసర వాహనాలు నగరంలో ఏ మార్గంలోనైనా వెళ్ళవచ్చిన వాటిని అనుమతించాలని సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు.

బిసి మహాసభకు వచ్చిన ఏ వాహనాలను నగరంలోని రోడ్లపై నిలపకుండ,ప్రజల రాకపోకలకు అసౌకర్యం కల్గకుండా చూడాలని ఆయన సూచించారు.

# ప్రజలకు 40 కోట్ల 'సంకల్ప్ సిద్ధి' టోపీ కూపీలాగుతున్న పోలీసులు

**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** అత్యాశకు పోయి.. ఆశ దోశ అప్పడం.. వడ అన్న చందంగా సంకల్ప సిద్ధి మోసం తయారైంది. మా వద్ద పెట్టుబడి పెట్టండి.. తిసిన వారితో పెట్టుబడి పెట్టించండి. మీకు రెట్టింపు డబ్బులు బంగారం.. స్థలాలు.. ఎర్రచందనం వృక్షాలు.. కమిషన.. బహుమతులు.. నిత్యావసరాలు.. ఇలా ఎన్నెన్నో ప్రయోజనాలు.. అని వల విసిరారు. అయ్యవార్ల దగ్గరి నుంచి ఆటో డ్రైవర్ల వరకూ అందరూ ఆ మాటలను నమ్మారు. సంకల్ప్ సిద్ధి ఉచ్చులో పడి ఒక్క కళ్యాణదుర్గం ప్రాంతంలోనే ఏకంగా రూ.40 కోట్లు పోగొట్టుకున్నారు. ఆ సంస్థ బోర్డు తిప్పేయడంతో వందల మంది బాధితులు లబోదిబో మంటున్నారు. కళ్యాణదుర్గంలో 3వేలకుపైగా బాధజతులు నిలువునా మునిగి.. మా వద్ద పెట్టుబడి పెట్టండి.. తెలిసిన వారితో పెట్టుబడి పెట్టించండి.. మీకు రెట్టింపు డబ్బులు.. బంగారం.. స్థలాలు.. ఎర్రచందనం వృక్షాలు.. కమిషన్.. బహుమతులు.. నిత్యావసరాలు.. ఇలా ఎన్నెన్నో ప్రయోజనాలు.. అని వల విసిరారు. అయ్యవార్ల దగ్గరి నుంచి ఆటో డ్రైవర్ల వరకూ అందరూ ఆ మాటలను నమ్మారు. సంకల్ప్ సిద్ధి ఉచ్చులోపడి ఒక్క కళ్యాణదుర్గం ప్రాంతంలోనే ఏకంగా రూ.40 కోట్లు పోగొట్టుకున్నారని బాధితులు వాపోతున్నారు. ఆ సంస్థ బోర్డు తిప్పేయడంతో వందల మంది బాధజతులు లబోదిబోమంటున్నారు. కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరికొందరు అవమానాన్ని దిగమింగుకుని.. గుంభనంగా ఉన్నారు. సంకల్ప సిద్ది ఈ మార్ట్ దెబ్బకు పేద, మధ్య తరగతి వారు ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన సొమ్మును రోజుల వ్యవధిలో కోల్పోయారు. ఇప్పుడు ఎక్కడ చూసినా.. ఆ చైన లింక్ మోసం గురించే చర్చ జరుగుతోంది. బాధితులను కదిలిస్తే కన్నీరు కనిపిస్తోంది. సంకల్ప్ సిద్ది ఈ-మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్.. కళ్యాణదుర్గంలో ఓ ఉపాధ్యాయుడి ద్వారా తొలి అడుగు వేసింది. ఆయన దీన్ని తెరమీదకు తెచ్చాడు. మొదట మరో ఉపాధ్యాయుడికి వషయం చెప్పాడు. ఆయన పట్టణంలో పలువురికి అవగాహన కల్పించే పని పెట్టుకున్నాడు. మరో ఉపాధ్యాయుడు వీరికి తోడయ్యాడు. చివరికి ముగ్గురూ ఏకమయ్యారు. మీరు డబ్బులు కట్టండి.. మాదీ గ్యారెంటీ. కావాలంటే ప్రామిసరీ నోట్ రాసిస్తాం .. అని నమ్మించారు. అంతే.. ఒక్కొక్కరు పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. ఆ తర్వాత అనంతపురం నుంచి ఆ సంస్థ ప్రతినిధులు ముగ్గురు కళ్యాణదుర్గానికి వచ్చారు. ఆ ఉపాధ్యాయుల ఇళ్లల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులే నమ్మిపెట్టుబడులు పెట్టడంతో మిగిలిన వర్గాల వారు ఎగబడ్డారు. వేలాది మంది రూ.కోట్లు కట్టారు. ఆ సంస్థ యాప్‌లో సొమ్ము చూసుకుని ఊహల్లో తేలిపోయారు. నవంబరు 23న యాప్ స్తంభించి. ఆ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో ఒక్క సారిగా కలకలం మొదలైంది. తమకు భరోసా ఇచ్చిన ఆ ఉపాధ్యాయుల ఇళ్ల వద్దకు బాధజతులు క్యూ కట్టారు. డబ్బులు కట్టిందేది మీకే కదా..? మా డబ్బులు మాకు ఇవ్వండి.. అని నిలదీశారు. దీంతో భయపడిన ఆ ఉపాధ్యాయులు.. బాధజతులందరినీ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేయించారు. ఈ నెల ఒకటో తేదీ రాత్రి ఏకంగా 127 మంది సంతకాలు



చేసి, తాము ఎంతెంత చెల్లించింది రాసి.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 3వేల మందికి పైగా బాధితులు ఉన్నారని సమాచారం. వీరి నుంచి రూ.40 కోట్లకుపైగా వసూలు చేశారని తెలిసింది. ఇలా ఎరవేశారు.. స్కీమ్-1 : సంకల్ప్ సిద్ది మార్ట్‌లో రూ.1000 డిపాజిట్ చేస్తే..

ఈ రోజు రూ.10 కమిషన, నెలలోపు రూ.300 విలువ చేసే కిరణం సరుకులు ఆన్‌లైన ద్వారా పొందవచ్చు. స్కీమ్-2 : రూ.లక్ష డిపాజిట్ చేస్తే రోజుకు రూ.1000 ప్రకారం 300 రోజుల్లో రూ.3 లక్షలు ఇస్తామన్నారు.

తన ఖాతా ద్వారా సభ్యులకు చేర్పిస్తే.. అదనంగా కమిషన్ జమా అవుతుంది. స్కీమ్-3 : రూ.లక్ష చెల్లిస్తే రూ.లక్ష విలువైన బంగారం ఇస్తామన్నారు. దీంతోపాటు రోజుకు రూ.100 చొప్పున 300 రోజులు రూ.30వేలు ఇస్తామని మొబైల్‌కు మేజ్‌లు పంపించారు.

స్కీమ్-4 : రూ.2.5 లక్షలు చెల్లిస్తే 25 ఎర్రచందనం మొక్కలతో కూడిన స్థలం ఇస్తామన్నారు.

దీంతో 15 ఏళ్లలో రూ.175 కోట్ల వస్తాయని నమ్మబలికారు. స్కీమ్-5 : రూ.5లోలు చెల్లిస్తే సెంటు స్థలం, 300 రోజుల తరువాత రూ.2.5 లక్షలు చెల్లిస్తామని చెప్పారు.

# కర్నూలులో నిర్వహించిన గర్జన సభ అట్టర్‌ఫ్లాప్

### పరిశ్రమలు ఏం తీసుకొచ్చావు జగన్మోహన్‌రెడ్డి- అనంతలో లా కాలేజ్ రద్దు చేస్తున్నారు

### - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు





**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో:** కర్నూలులో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన రాయలసీమ గర్జన సభ అట్టర్‌ప్లాప్ అయింది. సభకు విద్యార్థులు, ప్రజలు వచ్చిన సభ ప్రారంభంకాకనే వెళ్లిపోయారని సభ చాలా చప్పగా సాగింది. రాయలసీమకు మూడున్నర సంవత్సరాల్లో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని రాయలసీమ ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు , మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం అనంతపూర్‌నగరంలోని టిడిపి జిల్లాకార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి విధి విధానాలు సక్రమంగా లేవని గత ప్రభుత్వంలో చేసిన పథకాలకు నీరుగార్చి కొత్తపథకాలు అమలు చేస్తున్నానని చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. టీడీపీలో అమలు చేసిన పథకాలకు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తూట్లు పొడిచారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఒక నియంతలా, డిక్టేటర్‌లా వ్యవహరిస్తున్నారని హిట్లర్, ముసోలినిలా వ్యవహరించి చరిత్ర హీనుడుగా నిలిపోవాలన్నది జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం న్నారు. ప్రజలకు మంచి చేసి, ప్రజలను మెప్పించి మంచి పరిపాలన దక్షులుగా పేరు తెచ్చుకోవాలి కానీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉండకూడదన్నారు. రాయలసీమ ప్రాంత వాసులైన తండ్రి కొడుకులు రాయలసీమకు ఏమి చేశారో చెప్పాలన్నారు. రాయలసీమ ప్రాంతానికి నందమూరి తారక రామారావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రామారావు మానస పుత్రిక అయిన హంద్రీనీవా తెలుగు గంగ ప్రాజెక్టులను తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు హంద్రీనీవా పనులను పూర్తి చేసి రాయలసీమకు పుష్కలంగానీరు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో మద్రాస్ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ రాజధాని ఉన్నప్పుడు కర్నూలును రెండవ రాజధానిగా చేయాలని ఎందుకు రాజశేఖర్‌రెడ్డి అడగలేకపోయారని ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని ఎవరు కాదన్నారని హైకోర్టు బెంచ్ కాకుండా హైకోర్టే పెట్టండని ఇందుకు తాము వ్యతిరేకులం కాదనాను. అవసరమైతే సుప్రీంకోర్టు బెంచ్ కర్నూలుకు తీసుకువచ్చిన తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. జిల్లాలో గతంలో చంద్రబాబునాయుడు సారథ్యంలో కియా పరిశ్రమను అనంతకు తీసుకొస్తే ఆ పరిశ్రమలో దాదాపు 15వేలమంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారన్నారు. అమర్‌రాజాకంపెనీ తెలగాణాకు తరలి వెళ్తే ఆంధ్రకు చెందిన ముఖ్యమంత్రికానీ, మంత్రులు కానీ ఏ మి మాట్లాడకపోవడం దారుణమన్నారు. 9,500 కోట్లతో ఈ పరిశ్రమ ఏర్పాటు అయ్యేది. దీంతో 5వేల మంది నిరుద్యోగులుపాధి పొందేవారన్నారు. 160 కోట్లతో అనంతపూర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రినిర్మిస్తే అందులో దీర్ఘకాలిక వ్యాధులకు ట్రీట్‌మెంట్ అందకుండా, ఎటువంటి పరికరాలు లేకుండా సాధారణ ఆసుపత్రిలో వినియోగిస్తున్నారన్నారు. కర్నూలు సభకు ప్రజలను బస్సుల్లో బలవంతంగాతరలించాలని అయితే అక్కడికెళ్లిన ప్రజలు ఆ సమావేశంలో వారి ప్రసంగాలు వినకుండా విసుగు చెంది మధ్యలోనే వెళ్లిపోయారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని సభలు పెట్టినా ఎన్నిరోడ్‌షోలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠంచెబుతారని హెచ్చరించారు.





# జగన్మోహనరెడ్డి పాలనతో కొరవడిన ప్రశాంతత

### - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజావ్యతిరేక విధానాలు, జగన్మోహనరెడ్డి నిరంకుశ నియంతృత్వపాలనలో ప్రజలు ఏఒక్కరూ ప్రశాంతంగా లేరని, ఇబ్బందులు పడుతూ ఇదేం ఖర్మ అంటూ వేదన చెందుతున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను కలుసుకుంటూ వారి అభిప్రాయాలు సేకరిస్తూ, తెలుగుదేశం పార్టీ రూపొందించిన ఖర్మ పరిపాలన కరపత్రాలను పంచిపెట్టారు. ఈసందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగన్‌ను దించి చంద్రబాబును సిఎంగా చేయటం ద్వారానే వ్యవస్థలు పునర్జీవం చెందుతాయని, అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. బాబు రాకకోసం ప్రజలు నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్తవరపు వెంకటేష్ పావని, వైస్‌ప్రెసిడెంట్ పఠాన్ లాల్బి, కృష్ణాజిల్లా విజయడైరీ డైరెక్టర్ దుగ్గిరాల మహేష్‌బాబు, సాధినీడి శేగిరిరావు, మైనేని గోవర్ధన్, బుజ్జిబాబు, రమేష్, శ్రీనివాస్, షేక్ జానా భాషా, జి శ్రీనివాసరావు, కె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఇదేం ఖర్మ బిసిలకు నినాదంతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట తహసీల్ధార్ కార్యాలయం ఎదుట సోమవారం తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు నిరసన వ్యక్తంచేశారు. తొలుత రెవిన్యూ కార్యాలయంలో అధికారులకు ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బిసి నేతలు కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైబడిన జనాభా కలిగివున్న బిసిలకు గత మూడున్నరేండ్లుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. చేతివృత్తులు, కులవృత్తులు చేసుకునే వారి అభివృద్ధి మృగ్యమైపోయిందని వాపోయారు. కార్యక్రమంలో బిసి నాయకులు కర్రి చిన్నా, పేరం సైదేశ్వరరావు, సయ్యద్ అన్వర్, పల్లెపు శివరామ్, సంగెపు బుజ్జిబాబు, దుడకా కోటేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, గొట్టె నాగరాజు, కొరకూటి సైదులు, బేతు ప్రభాకర్, షేక్ అక్బర్, బశోజు, శశి, దెందుకూరి సురేష్, ఆళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నక్యాంటీన్ సోమవారం నాటికి 132 రోజులుగా నిత్యం పేదలు, కార్మికులు, వలస ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులకు ఆకలి తీరుస్తోంది. మద్దుల ధనుష్, స్నేహమౌలిక, నాగప్రవీణ్, అన్నపూర్ణల వితరణతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బిసిలకు చంద్రబాబు చేసిందేమీ లేదు

### జయహో బిసి నినాదం చంద్రబాబు అబ్బసొత్తు కాదు

### వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి



**విజయవాడ,డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్ళ కాలంలో బీసీలకు అన్నివిధాలుగా మేలు జరిగిందని పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 7 న నిర్వహించనున్న జయహో బిసి మహాసభ ఏర్పాట్లును బిసి సభ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు,ఎంపి విజయసాయిరెడ్డి,రాష్ట్ర మంత్రులు బొత్సా సత్యన్నారాయణ,కారుమూరి నాగేశ్వరరావు సభ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో మంత్రులు చందుబోయిన వేణుగోపాల్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం తదితరులు పరిశీలించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు బీసీలకు చేసింది సున్నా..నిజానికి చంద్రబాబు తన 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో బీసీలకు చేసింది ఏమిలేదని చెప్పారు.మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు అన్ని విధాల మేలు జరిగిందన్నారు.గతంలో వైఎస్సార్ సీపీ తరపున ఏలూరు బిసి బహిరంగ సభలో బిసి డిక్లరేషన్‌లో ఏమైతే చెప్పామో అందులో ఉన్నటువంటి అంశాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి దక్కుతుందన్నారు.రాబోయే కాలంలో కూడా బీసీలే వెన్నుముకగా మా ప్రతి అడుగు ఉంటుందని తెలిపారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక 56 బీసీ కులాలకు సామాజిక వర్గాల పరంగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సిఎం జగన్ బీసీ ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కష్ట పడుతుంటే చంద్రబాబు ఇప్పుడొచ్చి మేం కూడా గతంలో చేసామని కొందరు చెప్పుకోవటం హాస్యస్పదంగా ఉందన్నారు.కార్యక్రమంలో డిప్యూటి సిఎం బూడి ముత్యాలనాయుడు,మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు,బిసి బిభాగం రాష్ట్ర అద్యక్షుడు ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తి,లేళ్ళ అప్పిరెడ్డి,పోతుల సునీత,విద్యాశాఖ సలహాదారుడు అల్లూరు సాంబశివరావు,గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర సహకారం తోడైతే మరిన్ని అద్భుతాలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని

**సచివాలయం. డిసెంబర్ 5. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మిస్తున్న 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు ఆర్థిక సాయం అందజేయాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయను న్యూఢిల్లీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన పలు అంశాలుపై చర్చించటంతో పాటు పలు అంశాలపై కేంద్ర మంత్రికి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి రజని మాట్లాడుతూ గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ ఇప్పుడు 26 జిల్లాలుగా రూపాంతరం చెందిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అద్భుత పరిపాలనతో దూసుకుపోతున్నారన్నారు. ఏపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలో తమ సీఎం జగన్ ఎన్నో విప్లవాత్మ మార్పులు తీసుకొచ్చారన్నారు. సీఎం జగన్ చేస్తున్న గొప్ప పరిపాలనకు కేంద్రం చొరవ కూడా తోడైతే తాము మరింత అద్భుతాలు చేసి చూపిస్తామన్నారు. పాడేరు, మచిలీపట్నం, పిడుగురాళ్లలో మెడికల్ కళాశాలలు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని, ఇప్పుడు ఈ మూడు చోట్ల కళాశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగు తున్నాయని తెలిపారు. ప్రతి జిల్లాల్లోనూ కనీసం ఒక ప్రభుత్వ మెడికల్ కాళాశాల ఉండేలా సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. ఒక్క వైద్య రంగంలోనే ఏకంగా 46 వేల నియామకాలను చేపట్టినట్లు వెల్లడించారు. 16 వేల కోట్ల రూపాయిలతో రాష్ట్రంలోని ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

## రైల్వే పరిసరాల్లో చిరుతసంచారం

### - అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ప్రధాన కేంద్రంలోని విద్యుత్ లోకో షెడ్ పరిసర ప్రాంతంలో సంచరిస్తున్న చిరుతపులిని సోమవారం రాత్రి గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్‌లో నపిచేస్తున్న కార్మికుడు గుర్తించిపై అధికారులకు సమాచారం అందించాడు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో కొత్తగా నిర్మించిన విద్యుత్ లోకో షెడ్ ప్రాంతంలోను, నంచెర్ల, నెమ్‌కల్లు, మొలగవల్లి, ఆస్పరీ, బంటనహాళ్ళ, బేవినహాళ్, మల్లప్ప గేట్, మద్దికెర, తుగ్గలి, కొనగొండ్ల, వజ్రకరూరు తదితర ప్రాంతాల్లో జింకలు ఉన్న విషయం తెలిసిందే. చిరుతలకు ఆహారం లభించని పక్షంలో చిరుతలు ఆహార సేకరణ నిమిత్తం జంకలను వేటాడేందుకై ఈప్రాంతంలో అడపాదడపా సంచరించడం జరుగుతుంది. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్‌లో పనిచేస్తున్న ఓ కార్మికుడు చిరుతను గుర్తించిపై అధికారులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులు తన అధికార యంత్రాంగంతో డీజిల్ షెడ్‌లోనే ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ సిబ్బందికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా రైల్వే వర్గాలతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ అటవీశాఖ అధికారులకు సైతం సమాచారం అందించి అప్రమత్తం చేశారు.

# జగన్ అసమర్దపాలనతో రాష్ట్ర ప్రజలు సమస్యలతో అల్లాడిపోతున్నారు

**నాదెండ్ల, డిసెంబర్5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్ అసమర్దపాలనతో రాష్ట్ర ప్రజలు సమస్యలతో అల్లాడిపోతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రిప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. మండలంలోని ఇర్లపాడు గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఇదేమి ఖర్మ క్యాలెండర్, కరపత్రాలను ప్రజలకు అందచేశారు. వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సియం జగన్‌కు కేసులపై ఉన్న శ్రద్ద రాష్ట్ర అభివృద్దిపై లేదని, రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ విమర్శించారు. జగన్ అదికారంలోకి వచ్చినది మొదలు ఈ రాష్ట్రంలో జరుగుచున్న అరాచకాలు, అక్రమాలు, అవినీతి, అక్రమకేసులు, ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు, వీటన్నిటిపైనా ప్రజలనోటినుండి వస్తున్న ఒకటేమాట ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి వస్తుందన్నారు. పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో హమీలు ఇచ్చాడని, వాటినిఅమలు చేస్తానని అభూత కల్పన కలిపించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేయటంతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత నెలకొనిఉన్నదన్నారు. రాజధానిగా ఉన్న అమరావతిని సర్వనాశనం చేసాడని విమర్శించారు. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తానని ప్రగల్భాలుపలికి దాని మాటే మర్చిపోయాడన్నాడు. అదికారంలోకి వస్తే మద్యపాన నిషేదం చేస్తానని హమీ ఇచ్చి మహిళలనునమ్మించి వంచన చేసాడన్నాడు. ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటేఅందరికీ అమ్మఒడి ఇస్తానని హమీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఇంటికి ఒకరికి మాత్రమే అమ్మఒడిని అమలుచేసారన్నారు. విద్యుత్ ధరలు తగ్గించకపోగా వాటినిపెంచాడన్నారు. ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించటమే కాకుండా వారి పధకాలన్ని రద్దు చేశాడని ప్రత్తిపాటి అన్నారు. దళితులకు ఉచిత కరెంటు ఇస్తానని,ఇవ్వకపోగా ఇప్పుడు కరెంటుబిల్లులతో వాళ్లను బాదుతూ మాటతప్పి మడం తిప్పాడని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. జగన్ ఒక్కఛాన్స్ అడిగింది రాష్ట్రాన్ని దోచుకోవటానికేనని ప్రత్తిపాటి విమర్శించారు. ప్రక్క రాష్ట్రల ప్రజలు కూడా జగన్‌పాలన చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. ఇంట్లో మద్యం తాగేవారు ఉంటే ప్రతిరోజు జగన్‌రెడ్డికిజె ట్యాక్స్‌తోపాటు స్దానికంగా విఆర్ ట్యాక్స్ కూడా కట్టాలిసి వస్తుందన్నారు. స్దానికంగా వైసిపి నాయకులు ఆరాచకాలతో, అక్రమాలతో ఎవరైనా ఇబ్బంది పడిఉంటే వారివద్దకు టిడిపి నాయకులు వస్తారని వారికి మీ భాదలు చెప్పుకుంటే వాటిని తెలుసుకొని వాటిపై టిడిపి పోరాటం చేసి అండగా నిలబడుతుందని ఈ సందర్బంగా వివరించారు. స్దానిక మంత్రి జగనన్న నివేశన స్దలాల పేరుతో కోట్ల రూపాయిలు దోచుకున్నారన్నారు. దానిపై హైకోర్టునుంచి నోటీసు కూడా అందుకున్నారని ఈ సందర్బంగా గుర్తుచేశారు.ఇళ్ల స్దలాలకు పొలాలు ఇచ్చిన రైతులకు మామూళ్లు ఇస్తేనే చెక్కులు ఇస్తామని వారిని డిమాండ్ చేయటంతో వారు హైకోర్టును ఆశ్రయించారన్నారు. అప్పుడు వీళ్ల అవినీతి భాగోతం బయటపడిందని ప్రత్తిపాటి అన్నారు. ఇర్లపాడు గ్రామంలో టిడిపి హయంలో నేను వేయించిన రోడ్డుపై నడుస్తూనన్నే విమర్శిస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ఇవ్వటం జరిగిందన్నారు. కేంద్రీయ విద్యాలయం కూడా తాను మంత్రిగా ఉన్నప్పుడే తీసుకురావటం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిరుపేదల గురించి ఆలోచించేది ఒక్క చంద్రబాబునాయుడు మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొనిఇసుకపైనా, మైనింగ్‌పైనా, మద్యంపైనా ఇంకా అనేక మార్గాలద్వారా అవినీతి డబ్బులు ఎంత వస్తున్నాయో రోజువారి లెఖ్ఖలు వేసుకుంటూ పాలన చేస్తున్నాడని విమరి్శంచారు. చివరికి రాష్ట్రంలో ఫ్యాన్‌కు ఓటు వేసిన వారుకూడా ఇదేంఖర్మ ఈ రాష్టనికి అనుకుంటున్నారని ప్రత్తిపాటి అన్నారు. స్వంతబాబాయి హత్యకేసునుప్రక్క రాష్ట్రానికి బదిలీ చేశారంటే రాష్ట్రముఖ్యమంత్రి సిగ్గుతో తలదించుకోవాలని



ఇర్లపాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి

అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని వధంగా ఒక రాష్ట్రంలో జరిగిన హత్యకేసును ప్రక్క రాష్ట్రానికి బదిలీ చేయటం జరగలేదు అని అన్నారు. ఈ రోజు ఢిల్లీలో జరుగుచున్న సమావేశాలలో అన్ని రాష్ట్రల ముఖ్యమంత్రుల ముందు తలదించుకోవాలసిన పరిస్దితి ఈ ముఖ్యమంత్రికి దాపురించిందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, టిడిపి రాష్టనాయకులు, జిల్లా నాయకులు, ముఖ్యనాయకులు, వివిధహోదాలలో ఉన్న నాయకులు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆరోగ్యరంగంలో తీసుకువస్తున్న సంస్కరణలకు సహకారం అందించండి

**: కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిని మాండవీయను కోరిన మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట, డిసెంబర్5, పల్నాడు జిల్లా, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్యరంగంలో తీసుకువస్తున్న పలు సంస్కరణలకు సహకారం అందించాలనికేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్సూక్ మాండవీయను సోమవారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర వైద్య


కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్సూక్ మాండవీయతో చర్చిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని కోరారు. రాష్ట్రం పై ప్రత్యేక చొరవ చూపించాలని, వైద్య కళాశాలల మంజూరు విషయంలో ఉదారంగా వ్యవహరించాలని కేంద్రమంత్రిని మంత్రి విడదల రజిని కోరారు. ఢిల్లీలోని నిర్మాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కేంద్రమంత్రితో జరిగిన సమీక్షా సమవేశంలో మంత్రి విడదల రజిని చేసిన విజ్ఞప్తులకు కేంద్రమంత్రి మాండవీయ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి విడదల రజినితోపాటు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి యంటి కృష్ణబాబు పాల్గొన్నారు.

## కోటిలింగాచారి చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్5, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో టిడిపి నాయకుడు సిద్దు కోటిలింగాచారి ఇటీవల మృతి చెందారు. కాగా సోమవారంజరిగిన కోటిలింగాచారి దశదిన కర్మలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని



తెలియచేశారు. అదే గ్రామంలో అనారోగ్యంతో భాదపడుతున్న టిడిపి కార్యకర్త రెడ్డిగూడెం వలిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, నియోజకవర్గ టిడిపి రైతు అధ్యక్షుడు అంబటిసోంబాబు, పార్టీ నాయకులు నాగేశ్వరరావు, పఠాన్ జమాల్‌ఖాన్, శ్రీకాంత్, గ్రామ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు దరియా హుస్సేన్‌ను పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్5, ప్రభాతవార్త:** పురుషోత్తమపట్నానికి చెందిన టిడిపి నాయకుడు షేక్ దరియా హుస్సేన్ ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు. కాగావారి నివాసానికి సోమవారం మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి దరియా హుస్సేన్‌ను పరామర్శించారు. ఆరోగ్యవిషయం తెలుసుకొనిధైర్యం చెప్పారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ



నాయకులు జవ్వాజి మదన్‌మోహన్, తోట సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కాలేష, పచామియా, జున్నుబుడే, చంద్రా,ఏలూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా విడదల గోపి జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట, డిసెంబర్5, ప్రభాతవార్త:** పట్టణంలో సోమవారం ఘనంగా వైసిపి నాయుడు విడదల గోపి పుట్టినరోజు వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలుఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకలు, అభిమానులు ఎర్పాటుచేసిన భారీ కేక్‌ను విడదల గోపి కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం నరసరావుపేట సెంటర్‌వద్ద. కళామందిర్ సెంటర్ వద్ద, మున్సిపల్ వైసిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఎర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్నివిడదల గోపి ప్రారంభించారు. చీరాలరోడ్‌లో ఉన్న బాపూజి వృద్దాశ్రమంలో వైసిపి నాయకులు తోట రామచంద్రప్రసాద్, తోట బ్రహ్మాస్వాములు, ఇర్రి రాఘవలు



ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైస్ ఛైర్మన్‌లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, మాజీ ఛైర్మన్ బొల్లెద్దు చిన్నా, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్‌షేక్ దరియావలి, ముస్లిం మైనారిటి అధ్యక్షుడు, వైసిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వైసిపి నాయకులు విడదల కమలేంద్ర, మూడు మండలాలకు చెందిన పార్టీనాయకులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు, వైసిపి కౌన్సిలర్లు పాల్గొని గోపిని ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.

## టిడ్కో గృహలను వెంటనే లబ్దిదారులకు అందించాలి

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్5, ప్రభాతవార్త:** టిడ్కో గృహలను వెంటనే లబ్దిదారులకు అప్పగించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట టిడ్కోగృహల లబ్దిదారులతో కలసి సిపిఐ నాయకులు ధర్నాచేశారు. ఈ సందర్బంగా సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ టిడ్కో గృహలకుమౌలిక సదుపాయాలు మెరుగుపరిచి వెంటనే వారికి అందచేయాలని అమె డిమాండ చేశారు. జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్క లబ్దిదారునకు రూ 5 లక్షలుఅందచేయాలని ఆమె కోరారు. పేద ప్రజలు అద్దెలు కట్టలేక సతమతమవుతునా్నరని, మూడున్నర సంవత్సరాల క్రితమే పూరి్త అయిన టిడ్కో గృహలకు మౌలికవసతులు



కల్పించకుండా లబ్దిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గృహ ప్రవేశాలు జరగకుండానే బ్యాంకులనుండి డబ్బులుచెల్లించాలని నోటీసులు వస్తున్నాయని వివరించారు. లబ్దిదారులకు సత్వరమే న్యాయం చేయాలని డిమండ్‌చేస్తూ సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. టిడ్కో గృహలను లబ్దిదారులకు ఇచ్చేవరకు సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. జగనన్న కాలనీలో లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకోకపోతే స్దలాలను స్వాధినపరుచుకుంటామని ప్రభుత్వ అధికారులు బెదిరించటాన్ని ఆమె ఖండించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావుకు వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పేలూరి రామారావు, తాళ్లూరి బాబూరావు,చెరుకుపల్లి నిర్మల,చౌటపల్లి నాగేశ్వరరావు,డి లలిత, జి సుబ్బాయమ్మ,గాత్రం నాగయ్య, గాత్రం స్టాలిన్, బొంతా భగత్‌సింగ్, బొంతా శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం

**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** బ్రతికున్నా తాను చనిపోయినట్లు రికార్డుల్లో చూపిన విఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని నరసమ్మ, వెంకటేశ్వర్లు సోమవారం కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు ఫిర్యాదు చేశారు. 2021లో ఉన్న రేషన్‌కార్డులు విఆర్‌ఓ తాను చనిపోయినట్లు నిర్ధారించి కార్డు తొలగించారని తెలిపారు. వాలంటీర్ తప్పిదం అంటూ విఆర్‌ఓ సాకులు చెప్తున్నారని పేర్కొన్నారు. విలేజ్ రెవిన్యూ అధికారి వలనే తమకు రేషన్‌కార్డు లేకుండా పోయిందని వారు తెలియజేశారు. కలెక్టర్ శివశంకర్ సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.

## పట్టణంలోని 6వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**చిలకలూరిపేట, డిసెంబర్5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆదేశం ప్రకారం, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడుప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు పట్టణంలోని 6వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటికి తిరుగుతూ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్,



6వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఆరె మల్లిఖార్జునరావులు ఇదేమి ఖర్మ క్యాలెండర్,కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారిని అడిని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర ధరలు, లభించని ఇసుక, పెరిగిన సిమెంట్, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు, కరెంటు బిల్లులు, ఇంటిపన్నులుబస్ చార్జిలు, వైసిపి దుర్మార్గపు పాలనకు అద్దం పడుతుందన్నారు. ఈ రాష్ట్రానికి ఈ ఖర్మ ఎప్పుడు వదిలిపోతుందా అని ప్రజలంతా అంటున్నారని, ఎన్నికలుఎప్పుడు వచ్చినా జగన్ ప్రభుత్వానికి బుద్ది చెప్పటానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, ముఖ్యనాయకలు, వివిధహోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడి చదువుకున్న వారు ఏ రంగములోనైనా రాణిస్తారు

**యడ్లపాడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** కష్టపడి చదువుకున్న వారు ఏ రంగములోనైనా రాణిస్తారని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. మండల పరిధిలోని సొలస గ్రామములో జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధ్వర్యంలో వృద్దులకు, దివ్యాంగులకు, విద్యార్దులకు అర్దిక సహాయం చేసే కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు. జ్ఞానేశ్వర ఫౌండేషన్ స్థాపించి పేదవారికి సహాయము చేస్తూ ప్రతి ఒక్కరికి మార్గదర్శకముగా ఉన్నారని నాదెండ్ల మాజీ ఎంపీపీ



వైఎస్సార్సీపీ నాయకులు కంజుల వీరా రెడ్డి పేర్కొన్నారు. అనంతరం 32మంది వృద్దులకు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు, నలుగురు దివ్యాంగులకు అయిదు వేల రూపాయలు, పదవ తరగతిలో అయిదు వందల మార్కులు పైన వచ్చిన నలుగురు విద్యార్దులకు అయిదు వేల రూపాయల అర్దిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకురాత్రిపాడు గ్రామ మాజీ సర్పంచ్ వీరాస్వామి, చిట్టిబాబు, బివి రెడ్డి, మురళికృష్ణా రెడ్డి, మారుకొండ శేషిరెడ్డి, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, కరిముల్లా, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన హనుమత్ వ్రతం

**యడ్లపాడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మండలంలోని బోయపాలెం ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో 18వ హనుమత్ వ్రతం వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా అలయ ప్రధాన అర్చకులు పరాంకుశం హనుమాచార్యులు వివరిస్తూ ఈ నెల 4వ తేదీ అదివారం ఉదయం 6 గంటల నుండి రామనామ సంకీర్తనతో ప్రారంభమైన కార్యక్రమాలు సోమవారం ఉదయం 8 గంటలకు సుదర్శన హోమం, 11 గంటల నుండి 12.30 గంటల వరకు హనుమత్ వ్రతం వ్రత యాజ్ఞికులు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పూజా



కార్యక్రమాలలో దంపతులు పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. అనంతరం దేవాయల ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

**అమరావతి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** పురుగు మందుల వాడకం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్టెవా అగ్రి సైన్స్ వారు సోమవారం అమరావతి మండల పరిధిలోని ధరణికోట సూర్య రెస్టారెంట్‌లో




రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కార్టెవా కంపెనీ గుంటూరు జిల్లా మార్కెటింగ్ మేనేజర్ జి.రాఘవేంద్ర మాట్లాడుతూ కంపెనీ గురించి కార్టెవా కంపెనీ ఉత్పత్తుల గురించి రైతులకు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిన కార్టెవా అగ్రి సైన్స్ సందర్భంగా రైతు సోదరులు తమ పంటలలో పరుగుల నుండి, తెగుళ్ళ నుండి పంటలను కాపాడుకునేందుకు అనేక రకాల క్రిమిసంహారక రసాయనాలను వాడుతుంటారు. వాటిని సరైన మోతాదులో ఉపయోగించడం పంటలకు ప్రకృతి భూమికి హాని కలిగించని మందులను వాడటం గురించి కార్టెవా కంపెనీ ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ జి.సతీష్ వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుల చేత మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సత్తెనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్

**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత బస్టాండ్ 14వ వార్డు, 21వ వార్డు పరిధిలో గల దేవాదాయశాఖ భూములలో గత 30 సంవత్సరాలకు పైగా నివాసాలు ఏర్పాటు చేసుకొని ఎంతో మంది ఉంటున్నారని, వారందరికీ ఇళ్ళ పట్టాలు అవకాశం కల్పించాలని సోమవారం నాడు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్‌ను మున్సిపల్



ఛైర్మన్ చల్లంచర్ల లక్ష్మి తులసి సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం దేవాదాయశాఖ భూములు కావున అవసరమైతే దానికి సంబంధించిన కాంప్రన్ సేషన్ కట్టాల్సి వస్తే తప్పక కట్టాలని ఛైర్‌పర్సన్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, వైస్ ఛైర్మన్‌లు నాగూర్‌మీరాన్, కోటేశ్వరరావు నాయక్, దేవాదాయశాఖ ఈఓ వెంకటేశ్వరరెడ్డి, తహశీల్దార్ నగేష్, 21వ వార్డు కౌన్సిలర్ కాకుమాను రవి, 14వ వార్డు కౌన్సిలర్ గడ్డం శ్రీలత, వెంకటేశ్వర్లు, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, 28వ వార్డు కౌన్సిలర్ ఘని, రేషన్ డీలర్ సంకుల తిరుమల, వైకాపా నాయకులు వల్లెం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సాహసోపేతమైన కార్యక్రమం గడపగడప

**- గడపగడపకు కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సాహసోపేతమైన నిర్ణయమని, ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల వద్దకు వెళ్ళి మీకు ఈ సంక్షేమం అందించామని ధైర్యంగా చెప్పగలుగుతున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం 7,8 వార్డులలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన గర్భిణీలు,



వృద్ధులు, వికలాంగులతో ప్రభుత్వ సంక్షేమ లబ్ది, పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలపై ఆరా తీశారు. స్థానికుల నుంచి వచ్చిన సమస్యలను విని సత్వరం వాటి పరిష్కార మార్గాలను చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.20 లక్షల నిధులతో సి.సి.రోడ్లు, మురుగు కాలువ నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, పల్లెల్లో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. మండల స్థాయి నాయకులు, అధికారుల బృందంతో ఇంటింటికి తిరిగి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల్లో 95 శాతం పైగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని, మీ అందరి ఆశీర్వాదంతో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. వార్డుల అభివృద్ధికి నిధులు సమీకరించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. 242 కుటుంబాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రాష్ట్ర ఉమెన్స్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ డాక్టర్ గీతాహసంతి, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, కమిషనర్ కె.షమ్మీ, రేపూడి రవితేజ, విజయకుమారి, జొన్నలగడ్డ ఆనంద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చాలి : బిజెపి

**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మంత్రి అంబటి రాంబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి నాయకులు కోరారు. సోమవారం నాయకులు దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక సమస్యలపై తాము వినతిపత్రం అందజేయడం జరుగు తుందన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఇచ్చిన సలహాలను కమిషనర్ అమలు చేయడం లేదన్నారు.



వీధుల్లో కుక్కలు, ఆవులు ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. తక్షణమే ఇటువంటి సమస్యలపై స్పందించాలన్నారు. వీధుల్లో ఆవులు తిరగకుండా చూడాలని బిజెపి నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, శంకరరావు, మల్లికార్జునరావు, శ్రీను, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## ఆవులవారిపాలెంలో ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం

**పెదకూరపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆవులవారిపాలెం గ్రామంలో సోమవారం ఇదేమి కర్మ ఈ రాష్ట్రంలో కార్యక్రమంలో పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుత వైకాపా పాలనతో ప్రజలు ఎంతో విసుగుచెందారన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందాలంటే



చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నలజాల సదాశివరావు, మండల పార్టీ అధ్యక్షులు బాషా, యువ నాయకులు సలాం, ముస్తఫా, కొమ్మినేని సతీష్, అనంతవరం సర్పంచ్ రామయ్య, పార్లమెంట్ రైతు అధ్యక్షుడు తోక వెంకట్రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ యేపూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మెస్సీ కొడుకు మహాతుంటరి!

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న అంతర్జాతీయ ఫుట్‌బాల్‌టోర్నీలో అర్జంటీనాస్టార్ లియోనల్ మెస్సీ కొడుకు అల్లరికింగ్ అయ్యాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్‌కు మెస్సీ భార్య ఆంటోనలిలా రొక్కుజో తన కుమారుడితో హాజరయింది. మ్యాచ్‌లో 35వ నిమిషంలో మెస్సీ గోల్‌చేసినపుడు కొడుకుతో సంతోషం పంచుకున్న ఆంటోనిలా మెస్సీకి ఫ్లైయింగ్‌కిస్



ఇచ్చింది. అయితే ఆ తర్వాత కాసేపటికే మెస్సీ కొడుకు తనలోని తుంటరితనాన్ని బైటికి తీసాడు. నోటిలో ఉన్న చూయింగ్ గమ్‌ను బయటకు తీసి ఎదురుగా ఉన్న ఫ్యాన్స్‌పైకి విసిరేసాడు. ఈ చర్యతో షాక్ తిన్నవాళ్లు వెనక్కితిరిగిచూడడదా చేసింది మెస్సీ కొడుకు అని తెలుసుకుని ఏమీ అనలేకపోయారు. అయితే తల్లి ఆంటోనిలా రొక్కుజోమాత్రం కొడుక్కి చీవాట్లుపెట్టింది. ఇందుకు సంబంధించినవిడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఫ్యాన్స్ ఫన్నీకామెంట్స్ వెల్లువెత్తించారు. మెస్సీ వారసుడు అంటున్నారు. ఆతడి లక్షణాలు ఒక్కటికూడా రాలేదు. పిల్లాడి వల్ల చాలా ముప్పు వెంటనే స్కూలుకు పంపిం చేయండి వాళ్ల నాన్నకనిపించేసరికి ఆతనిపై వేద్దామనుకున్నాడు.

కానీ మిస్ అయిపోయింది అంటూపే ర్కొన్నారు. ఇకప్రీక్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాను 2:1తేడాతోఓడించిన మెస్సీ జట్టు ఈనెల 10న జరగనున్న క్వార్టర్‌ఫైనల్‌లో నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. ఇకాస్ట్రేలియాతో మ్యాచ్ మెస్సీ కెరీర్‌లో వెయ్యోమ్యాచ్. ఈమ్యాచ్‌లో గోల్‌చేసిన మెస్సీ దిగ్గజం మరడోనారికార్డు బద్దలుకొట్టాడు.

# పీలే రికార్డుబ్రేక్‌చేసిన ఎంబాపే



**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ నాకౌట్‌మ్యాచ్‌లు రికార్డులతో హోరెత్తిపోతున్నాయి. ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో ఫ్రాన్స్ స్టార్‌ప్లేయర్ కిలియన్ ఎంబాపే డబుల్ గోల్స్‌తో చెలరేగాడు. ఈ టోర్నీలో ఆతడు ఇప్పటికే ఐదు గోల్స్ కొట్టాడు. గత టోర్నీలో నాలుగుసాధించాడు. ఫిఫా వరల్డ్‌కప్స్‌లో అత్యధిక గోల్స్‌చేసిన ఆటగాళ్ల జాబితాలో అర్జంటీనా దిగ్గజం డీగో మరడోనా, పోర్చుగల్ కెప్టెన్ క్రిస్టియానో రొనాల్డోలను అధిగమించాడు. ప్రస్తుతం అర్జంటీనా స్టార్ లియోనల్ మెస్సీతో కలిసి జాయింట్‌గా 9 గోల్స్‌తో ఉన్నాడు. ఈ రికార్డుతో పాటు బ్రెజిల్ దిగ్గజం పీలేపేరిట 60ఏళ్లుచెక్కుచెదరకుండా ఉన్న మరో రికార్డునుకూడా ఎంబాపే బ్రేక్‌చేసాడు. అదేమిటంటే 24 ఏళ్లలోపే ప్రపంచకప్ టోర్నీల్లో ఎక్కువ గోల్స్‌చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డుసాధించాడు. పీలే 24 ఏళ్లలోపు మూడు గోల్స్‌సాధించాడు. ఈ రికార్డు 60 ఏళ్లుగా చెక్కుచెదరలేదు. ఇపుడు ఎంబాపే 23 ఏళ్లకే తొమ్మిది గోల్స్‌తో కొత్తచరిత్ర రాసాడు. ఆతనితోపాటు ఒలివర్ గిరౌడ్‌కూడా ఓగోల్‌సాధించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్‌లోఫ్రాన్స్ 3:1తో పోలెండ్‌జట్టును ఓడించింది. ఒలివర్ గిరౌడ్ 44వ నిమిషంలో గోల్‌సాధించగా ఎంబాపే 74, 91వ నిమిషంలో రెండు గోల్స్ రాబట్టాడు. పోలెండ్ తరపున రాబర్ట్ లావెండోస్కీ అదనపు సమయం తొమ్మిదోనిమిషంలో ఏకైక గోల్ అందించాడు.




# తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ అద్భుత విజయం

## 74 పరుగుల తేడాతో పాక్ ఓటమి

**రావల్పిండి:** పాకిస్థాన్‌లోజరిగిన తొలిటెస్టులో ఇంగ్లండ్‌జట్టు అద్భుత విజయం సాధించింది. చివరిరోజు విజయం ఇరుజట్లమధ్య ఊగిసలాడింది. చివరికి ఇంగ్లండ్ పుంజుకుని పాక్ ఫ్యాన్స్‌కు నిరాశమిగిల్చింది. 74 పరుగులతో ఇంగ్లండ్ విజయం సాధించింది. భారీ స్కోర్లు నమోదయిన ఈ మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 657 పరుగులుచేసింది. తొలిరోజే నలుగురు బ్యాటర్లు సెంచరీలతో 506 పరుగులుచేసి ప్రపంచరికార్డు సాధించింది. పాక్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగానే బదులిచ్చింది. 579 పరుగులుచేసి ఆలౌట్ అయింది. ఆజట్టులో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలుచేసారు. 78 పరుగులు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లీస్‌జట్టు 35.5 ఓవర్లలోనే 264 పరుగులుచేసి నాలుగోరోజు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఇదొక సాహసమనే చెప్పాలి. టి20 ప్రపంచకప్ విశ్వవిజేతగా పాజిటివ్ మైండ్‌తో పాక్ గడ్డపై అడుగుపెట్టిన ఇంగ్లండ్ జట్టు ఈ టెస్టులో విజయంపై అలా తన ఆత్మవిశ్వాసం ప్రకటించింది. 364 పరుగుల లక్ష్యంతో చివరి ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ నాలుగోరోజు ఆటముగిసేసమయానికి 80 పరుగులుచేసి రెండు కీలక వికెట్లు కోల్పోయింది. చివరిరోజు పాకిస్థాన్ విజయానికి 263 పరుగులు అవసరం కాగా ఇంగ్లండ్ గెలవాలంటే 8 వికెట్లు పడేయాల్సిన పరిస్థితి. చివరిరోజు ఆట ఆరంభంలోనే ఇమామ్ ఉల్‌హక్ వికెట్‌తీసిన ఇంగ్లండ్ బౌలర్లు పాక్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. అయితే ఆ తర్వాత రిజ్వాన్ 46, షకీల్ 76 జోడీ నాలుగో వికెట్‌కు 87 పరుగులు జోడించి సవాల్‌విసిరింది. తర్వాత రిజ్వాన్, షకీల్ ఇద్దరూ 22 పరుగుల వ్యవధిలో ఔట్ కావడంతో 198 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయి పాక్ ఒత్తిడిలోపడింది. తర్వాత అజహర్ ఆలీ, ఆఘా సల్మాన్‌లు జాగ్రత్తగా ఆడినట్లే కనిపించినా తర్వాత తడబడ్డారు. చివరిరోజుచివరి సెషన్‌లో ఇంగ్లండ్‌పేసర్లు అద్భుతంగా బౌలింగ్‌చేసారు. బ్యాటింగ్ పిచ్‌పై బంతిని ఇరువైపులా స్వింగ్ రాబట్టి ఫలితం సాధించారు. ఇంగ్లండ్ జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. ఆ జట్టు ప్రధానపేసర్లు ఆండర్సన్, రాబిన్సన్ తలో నాలుగు వికెట్లు తీసి పాక్‌జట్టు పతనం శాసించారు. పాక్ గడ్డపై ఇంగ్లండ్‌కు ఇది కేవలం మూడో టెస్టుమ్యాచ్ కావడం విశేషం. అత్యంత నిస్సారమైన పిచ్‌పై ఇంగ్లండ్ సాహసంచేసి విజయం సాధించింది. పది వికెట్లకు తగినంతసమయం కావాలనేప్రయత్నంలో గెలుపును పణంగా పెట్టేందుకు సిద్ధం అయ్యారు. అనుకున్న సమయంలో చివరి వికెట్‌ను నేలకూల్చి గెలుపుసంబరాల్లో మునిగిపోయారు. నరాలుతెగే ఉత్కంఠమధ్య పాకిస్థానీ ప్రేక్షకులు ఓటమి భారంతో తల్లడిల్లారు.

# అండర్19 జట్టుకెప్టెన్‌గా షెఫాలీవర్మ



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల అండర్19 ప్రపంచ కప్ అరంగేట్రసీజన్‌లో పాల్గొనే భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుకు టీమిండియా యువ బ్యాటర్ షెఫాలీవర్మను అండర్19 మహిళల జట్టు కెప్టెన్‌గా ఎంపికచేసింది. ఇప్పటికే షెఫాలివర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేంట్రం చేసి టి20 ప్రపంచకప్‌కూడా ఆడేసింది. అయితే ఆమె వయసు ఇంకా 19 ఏళ్లుపూర్తికాకపోవడంతో బిసిసిఐ అండర్19 జట్టుకు ఎంపికచేసింది. షెఫాలీ మాదిరే సీనియర్ వికెట్‌కీపర్ రిచాగోష్ సైతం జట్టులోస్థానం దక్కించుకుంది. వైస్ కెప్టెన్‌గా శ్వేతా సెహ్రావత్ ఎంపిక కాగా తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిషకు అవకాశం దక్కింది. ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భాగంగా తొలి ఎడిషన్‌లో 16 జట్లు పాల్గొంటాయి. దక్షిణాఫ్రికా వేదికగా 2023 జనవరి 14నుంచి 29వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. గ్రూప్‌డిలో టీమిండియాతోపాటు దక్షిణాఫ్రికా, యుఎఇ, స్కాట్లాండ్‌లున్నాయి. ఒక్కోగ్రూపునుంచి టాప్3లో నిలిచిన జట్లు సూపర్‌సిక్స్ రౌండ్‌లో ఎంట్రీకి ఇస్తాయి. ప్రతిగ్రూపుండి మొదటి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు జనవరి 27న జరగనున్న సెమీఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఈ మెగా టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా వేదికగా ఆ జట్టు అండర్19 జట్టుతో షెఫాలీసేన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టునుకూడా బిసిసిఐ ప్రకటించింది. దక్షిణాఫ్రికాతో టి20కి ఎంపికైన జట్టు షెఫాలివర్మ, శ్వేతా సెమ్రావత్, రిచాగోష్, గొంగడి త్రిష, సౌమ్యతివారి, సోనియా మెహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనం యాదవ్, మన్నత్ కశ్యప్, అర్జనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్ సధు, పలక్‌నాజ్,షబ్నమ్ ఎండి, షికా, నజ్లా, యశశ్రీలున్నారు. ఇక అండర్19 ప్రపంచ కప్‌జట్టులో షెఫాలీ, శ్వేతా సెహ్రావత్; రిచాఘోష్, గొంగడి త్రిష, సైమ్యతివారి, సోనియా మోహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనమ్ యాదవ్;మన్నత్ కశ్యప్, అర్చనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్‌సధు, ఫలక్‌నాజ్, షబ్నమ్ ఎండిలున్నారు.




# వన్డేసిరీస్‌నుంచి పంత్‌ను రిలీజ్‌చేసిన బిసిసిఐ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో తొలివన్డేలో భారత జట్టు వికెట్‌కీపర్‌గా కెఎల్‌రాహుల్ వ్యవహరించాడు. అప్పటివరకూ రిషబ్‌పంత్ ఈమ్యాచ్‌లో ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ టాస్ సమయంలో పంత్ ఆడటంలేదని తేలింది. పంత్‌గురించి తనకు కూడా ముందుగా ఎలాంటి సమాచారం లేదని ఈసందర్భంగా రాహుల్ వెల్లడించాడు. నాక్కూడా ఈ విషయం డ్రెస్సింగ్ ఋూమ్‌లోనే తెలిసింది. సడెన్‌గా పంత్ ఆడటంలేదని చెప్పారు. తనను రిలీజ్‌చేస్తున్నామని చెప్పారు. ఎందుకు ఏమిటి అనే కారణాలు నాకు తెలీదు. ఈ ప్రశ్నలకు మెడికల్‌టీమ్ అయితే సరైన సమాధానం ఇస్తుందన్నాడు. అదేసమయంలో ఏడాదిగా తాముఎక్కువ వన్డేలు ఆడలేదని, ఆడినవాటిలో తాను నాలుగైస్థానాల్లో బ్యాటింగ్‌చేసానన్నాడు. అలాగే వికెట్‌కీపింగ్‌చేసే విషయంలో తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, జట్టు ఎప్పుడు ఆబాధ్యతలు తీసుకోమన్నా తీసుకుంటానన్నాడు. మ్యాచ్‌కుముందు డ్రెస్సింగ్‌రూమ్‌లోనే పంత్ ఆడటంలేదని అందరికీ తెలిసిందన్న రాహుల్ నాకు డ్రెస్సింగ్‌రూమ్‌లో కూడా పంత్‌కనిపించలేదు. ఏమైందని అందరూ అడిగామని, అప్పుడే ఆతడిని రిలీజ్‌చేసినట్లు తెలిసిందని, మేం మ్యాచ్‌పై ఫోకస్‌పెట్టాల్సి ఉన్నందున ఎక్కువగా చర్చించలేదన్నాడు. టాస్‌ముగిసిన తార్వతనే బిసిసిఐ పంత్ ఆడటంలేదన్న ప్రకటన విడుదలచేసింది. మెడికల్‌సమస్య కారణంగా పంత్ ఈ వన్డేసిరీస్ ఆడటంలేదని, టెస్టుసిరీస్‌నాటికి జట్టుతోకలుస్తాడని బిసిసిఐ వెల్లడించింది. ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్ ఉన్నప్పటికీ రాహుల్‌కు కీపింగ్ ఛాన్స్ ఇచ్చారు.

# మూడు నెలల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు నెమ్మదిస్తున్న తరుణంలో ఈ యేడాది నవంబరు నెలకు సంబంధించి భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నవంబర్‌లో సేవల రంగ పిఎంఐ సూచి మూడు నెలల గరిష్టస్థాయికి చేరుకుందని ఓ సర్వే తెలిపింది. నవంబర్‌లో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మాన్యుఫారింగ్ ఇండెక్స్ (పిఎంఐ) వ్యాపార కార్యకలాపాల సూచి 56.4 పాయింట్లకు మెరుగు పడింది. అంతకుముందు అక్టోబర్‌లో పిఎంఐ సూచి 55.1 పాయింట్లుగా నమోదైంది. గత మూడు నెలల్లో కొత్త ఆర్డర్లు వరుసగా 16వ నెలలోనూ గణనీయంగా, వేగవంతంగా పెరగడం, సానుకూల గిరాకీ, అమ్మకాలు ఊపందుకోవడంతో పిఎంఐ సూచి బలమైన వృద్ధిని సూచిస్తోందని సర్వే పేర్కొంది. ప్రస్తుత త్రైమాసికంలో డిమాండ్ పెరగడంతో ఈ రంగంలో



ఉపాధి పెరిగిందని గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పాలియానా డి లిమా అన్నారు. సాధారణంగా పిఎంఐ సూచి 50కిపైగా ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారనే విషయం విదితమే. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని సర్వే పేర్కొంది. గతనెల ఈయేడాది జులై తర్వాత అత్యధికంగా నిర్వహణ ఖర్చులు పెరిగాయని నివేదిక తెలిపింది. రాణా ఖర్చులతో పాటుఇంధన, ఆహార,ప్యాకేజింగ్,ప్లాస్టిక్, విద్యుత్ ఉత్పత్తులకు ఎక్కువ వ్యయం నమోద యినట్లు కంపెనీ వెల్లడించింది.

# ఇక ఔషధాలపై క్యూఆర్ కోడ్: కేంద్రం ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రస్తుతం ఎందులోనైనా నకిలీల బెడద పెరిగిపోతోంది. ఈ నకిలీల బెడద మందుల్లో కూడా ఉంది. ఈ మధ్య చాలా మెడిసన్స్ నకిలీవి వస్తున్నాయి. నకిలీపై



ఉక్కుపాదం మోపడానికి కేంద్రం ఓ నిర్ణయం తీసుకుంది. అదే ఔష ధాలపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఫార్మా కంపెనీలకు ఆదేశాలు జారీచేసింది. మందులపై క్యూఆర్ కోడ్ ముద్రించడం 2023 ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానుంది. ఔషధాలను తయారుచేసే అన్ని ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం ఈ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో మార్కెట్‌లో విక్రయిస్తున్న నకిలీ మందులను నియంత్రించవచ్చని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం కేవలం 300 పెద్ద ఫార్మా కంపెనీలను మాత్రమే తమ మందులపై బార్‌కోడ్‌లు పెట్టాలని కేంద్రం ఆదేశించింది. ఇందులో అల్లెగ్రా, డోలో, ఆగ్మెంటిన్, సారిడాన్, కాల్పోల్, థైరోనార్మ్ వంటి బ్రాండ్ పేర్లు ఉన్నాయి. ఈ తర్వాత క్రమంగా అన్ని కంపెనీలకు విస్తరించాలని నిర్ణయించింది. జూన్ 2022 నెలలో, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంపై వారి అభిప్రాయాన్ని కోరుతూ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అనంతరం ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్ అండ్ కాస్మెటిక్స్ చట్టంలోని రూల్ 96లోని హెచ్2 ప్రకారం, ఇప్పుడు 300 ఔషధ కంపెనీలు తమ ప్రాథమిక, ద్వితీయ శ్రేణిలో బార్‌కోడ్ లేదా క్యూఆర్ కోడ్‌ను ఉంచాల్సిందే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచంలోని మధ్యతరగతి, తక్కువ-ఆదాయ దేశాలలో నకిలీ మందుల వ్యాపారం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇది ప్రజల ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావం చూపుతుంది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మందులపై వచ్చే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం వల్ల ఔషధం పేరు, సాధారణ పేరు తెలుస్తుంది. బ్రాండ్‌పేరు, ఫార్మా కంపెనీ పేరు, చిరునామా, డ్రగ్ బ్యాచ్ నంబర్, ఔషధం ఏ రోజు తయారు చేశారు, ఔషధం చివరి గడువు తేదీ, ఫార్మాస్యూటికల్ కంపెనీ లైసెన్స్ నంబర్ తెలుస్తుంది.

# అమెజాన్ టార్గెట్ 20వేల మంది ఉద్యోగులు!

**వాషింగ్టన్, డిసెంబరు 5:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరో బాంబు పేల్చింది. టాప్ మేనేజర్లు సహా 20వేల మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. గత నెలలో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభించిన అమెజాన్, కార్పొరేట్, టెక్నాలజీ పని చేస్తున్న సుమారు 10వేల మంది ఉద్యోగులను తగ్గించాలని యోచిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి రెట్టింపు సంఖ్యలో పింక్ స్లిప్ ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు. తాజా నివేదికల ప్రకారం రిటైల్, క్లౌడ్ కంప్యూటింగ్ బిజినెస్ దెబ్బతో రానున్న రోజుల్లో అమెజాన్ ఉద్యోగులపై వేటు వేసేందుకు సన్నద్ధమవుతోంది. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వర్కర్లు, టెక్నాలజీ సిబ్బంది, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా రాబోయే నెలల్లో కంపెనీ అంతటా 20వేల మంది ఉద్యోగులను తొలగించాలని అమెజాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మాంద్యం, ఆదాయల క్షీణత నేపథ్యంలో వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నాట్లు సమాచారం. తొలగించే ఉద్యోగులకు 24 గంటల ముందు నోటీసు జారీచేయడంతో పరిహార ప్యాకేజ్‌ను సెటిల్ చేయనున్నారు. మెటా, ట్విట్టర్ వంటి టెక్ దిగ్గజాలు లేఆఫ్ స్ప్రీకి వెళ్లిన తర్వాత అమెజాన్ కూడా ఉద్యోగులను తొలగిస్తుందని న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. అమెజాన్ 20వేల మంది ఉద్యోగులను తగ్గించినట్లయితే కార్పొరేట్ సిబ్బందిలో 6శాతం తొలగించినట్లు అవుతుంది. తొలగించాల్సిన ఉద్యోగుల సంఖ్యపై ఎటువంటి వివరాలను వెల్లడించకుండా తొలగింపులు జరుగుతున్నాయని నవంబరు 17న సిఇఒ అయిన ఆండీ జాస్సీ ధృవీకరించారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం రోజంతా ఒడుదుడుకుల్లో కొనసాగి చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ స్వల్ప నష్టాల్లో ముగియగా, నిఫ్టీ మాత్రం స్వల్ప లాభాల్లో ముగిసింది. ఉదయం 62,865 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 350 పాయింట్లు నష్టపోయి 62,507 పాయింట్లకు చేరింది. చివరికి 33.90 పాయింట్లు నష్టపోయి 62,834.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా కేవలం 4.90 పాయింట్లు పెరిగి 18,701 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, డాక్టర్



రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 58పైసలు క్షీణించి రూ.81.79 వద్ద స్థిరపడింది. మరోవైపు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడు రోజుల మానిటరీ పాలసీ కమిటీ సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టారు.

# ఐపిఒకు ఆర్‌ఆర్ కేబుల్!

**ముంబై, డిసెంబరు 5:** స్టాక్ మార్కెట్లకు క్రమంగా ఐపిఒల తాకిడి పెరుగుతోంది. తాజాగా ఆర్‌ఆర్ కేబుల్ త్వరలో ఇన్వెస్టర్ల కోసం ఐపిఒను తీసుకురానుంది. ఆర్‌ఆర్ కేబుల్ అనేది ఆర్‌ఆర్ గ్లోబల్ గ్రూప్ కంపెనీ. ఇటీవల ఈ కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి పత్రాలను సమర్పించింది. ఇప్పుడు ఈ ఐపిఒ ద్వారా సెబి కోట్ల విలువైన ఐపిఒని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఐపిఒ 2023 సంవత్సరంలో వస్తుందని ఆర్‌ఆర్ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీగోపాల్ కాబ్రా తెలిపారు. ఈ ఐపిఒ 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసకం నాటికి వస్తుందని భావిస్తున్నారు. ఐపిఒ ద్వారా మార్కెట్ నుంచి రూ.11వేల కోట్లు




సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అ ఐపిఒ వచ్చే యేడాది అక్టోబరు-నవంబరు 2023లో వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం కంపెనీ వచ్చే యేడాది మే నాటికి అన్ని పత్రాలను మార్కెట్ రెగ్యులేటర్‌లకు సమర్పించనుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయాలు రూ.4,800 కోట్లు కావడం విశేషం. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం 25శాతం పెరగవచ్చు. అనేక రాష్ట్రాల్లో ఆర్‌ఆర్ కేబుల్ వ్యాపారం కొనసాగుతోంది. గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానాలో ఈ కంపెనీకి ఎక్కువగా ప్రెసెన్స్ ఉంది. ఈ కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో తన వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటోంది.

# వాణిజ్యం

## చమురు ధరలు పై పైకి

**ముంబై, డిసెంబరు 5:** రష్యా విక్రయించే చమురు ధరలపై జీ-7 దేశాలు విధించిన ఆంక్షలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో చమురు ధరల్లో ఒక శాతం మేరకు పెరుగుదల కనిపించింది. ఆసియా ట్రేడింగ్‌లో సోమవారం బ్రెంట్ క్రూడ్ పీపా ధర 86డాలర్లకుపైగానే ట్రేడయింది. ఒకదశలో ఇది 2.4 శాతం వరకు పెరిగి, ఆ తర్వాత తగ్గింది. ఇక వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ చమురు ఫ్యూచర్ 1.1శాతం ధర పెరిగింది. మరోవైపు ఒపెక్ దేశాలు మాత్రం చమురు ఉత్పత్తి పెంచేందుకు సానుకూలంగా లేవు. గతంలో నిర్ణయించిన ప్రకారమే ఉత్పత్తి తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి. దీంతో రోజుకు 20 లక్షల పీపాల చమురు



ఉత్పత్తి కోత పడడం ఖాయమైంది. ఇది ప్రపంచ డిమాండ్‌లో రెండుశాతానికి సమానం. ఒపెక్ చమురు తగ్గింపు నిర్ణయంపై అక్టోబర్‌లోనే అమెరికాలోని శ్వేతసౌధం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒపెక్‌ప్లస్ దేశాలు రష్యాతో కలిశాయని ఆరోపించింది. మరోవైపు చైనాలో ఆందోళనల కారణంగా జీరో కోవిడ్ పాలసీలో మార్పులకు అక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండడం చమురు మార్కెట్‌లో డిమాండ్‌కు కారణమైంది. రెండు రోజుల క్రితమే జీ-7 దేశాలు సమావేశమై రష్యా చమురుకు గరిష్టంగా 60 డాలర్లు చెల్లించాలని నిర్ణయించాయి. కానీ ఒపెక్ నిర్ణయం, చైనాలో మారుతున్న పరిస్థితులు జీ-7 దేశాల నిర్ణయం అమలుకు పెనుసవాలుగా మారనున్నాయి. ఉత్పత్తి తగ్గి, డిమాండ్ పెరిగి రష్యా నుంచి చమురు ఎగుమతి నిలిచిపోతే ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14